

ఆంధ్రసచిత్రవారపత్రిక
21-6-74



అధిక దిగుబడికి
అధిక
పోషణనిచ్చే
ఎరువులు ముఖ్యం
గ్రోమోర్
14-35-14
GROMOR
N-P-K
14-35-14
GROMOR
28-28-0
గ్రోమోర్
28-28-0
coromandel
gromor
వేనుకు వేప, రైతుకు రొక్కం-గ్రోమోర్
AIYARS. CF-479 TL
కోరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్


రక్తం పంచుకొన్న బిడ్డలన్యాయమయిపోతే అనురాగం అలసిపోతుంది.
ఆత్మీయత మూగగా కన్నీరు కారుస్తుంది!...
అన్నపూర్ణావారి
బంగారుకలలు
ఈస్ట్మన్ కలర్
నిర్మాత: D. మధుసూదనరావు B.A.,
దర్శకుడు: ఆదుర్తి సుబ్బారావు
నవయుగ
NVKR

— లోకం పోకడ ———— ఈమెన్ —



ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 – 1972)

శుక్రవారం : 21–6–'74

శ్రీ ఆనందనామ సం. ఆషాడమాస శు. పాడ్యమి.

సంపుటము : *67* సంచిక *43*

స్థాపితం : 1908

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-3.

సంవత్సర చందా – రు. 31–20 పై.
ఆరుమాసాల చందా – రు. 15–60 పై.
విడి ప్రతి వెల 55 పైసలు

విషయానుక్రమణిక

ముఖచిత్రం :
హీరో కృష్ణ

ఉత్తరాలు

ము ఖ చి త్ర ం

31–5–74 తేదీ మీ పత్రిక "ముఖ చిత్రం" మా అభిమాన అంద చందాల అగ్ర నటుడు "నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు-లక్ష్మి" చూడగానే మా కళ్లు జిగేలుమన్నాయి ! ఏ నాటికీ మరువలేని ఈ ముఖచిత్ర పత్రిక మమ్మల్ని ఎంతో ఆనందంలో ముంచింది.

న్యాయపతి రమేశ్ బాబు,
బెరహంపూర్–1 (ఒరిస్సా)

సీ రి య ల్

ఈ వారం (ది 7—6—74) పత్రిక, అమితాబ్ బచన్' ముఖచిత్రంతో ఎంతో ఆకర్షనీయంగా ఉంది. శ్రీమతి 'ఉమాశశి'గారి "మమతల వంతెన" సీరియల్ అనుకొనని విధముగా ముగిసింది.

డి. సంపత్ కుమార్, చీరాల.

మమతల వంతెన ముగింపులో మోహన్, లతలను కలిపివుంటే కథకు నిండుతనం వచ్చివుండేది. లత, మోహన్‌లను విడదీయడం వలన మాకు చాలానిరాశ కలిగింది.

పోకల రోజాకృష్ణప్రసాద్, విజయవాడ.

ఈ వారం (తేది 7—6—74) సంచికతోపూర్తి అయిన మమతలవంతెన సీరియల్ మమ్మెంతోఆనంద పరిచినది. ముగింపు ఆశాభంగమే కలిగించినది. ఈ కథ మొదటి నుంచి చాలా ఇంటరెస్టుగా నడిచినది. ముఖ్యముగా ఈ కథలోని రాధాకృష్ణ, లత, పాత్రలు బాగున్నాయి.

ఎ. సత్యనారాయణమూర్తి, ఎ. ఎ. రాజు,
పాంపరామణపురం (సంపర)

'మమతల వంతెన' ముగింపు ఎంతో వచ్చింది. కథా నాయకులు, అన్నదమ్ముల్లాంటి ముగ్గురిలో ఒకరైన మోహన్ గురించి ఆనంద్, కృష్ణలు చెందిన వ్యథ, ఆరాటం, అనిర్వచనీయం. కాని మోహన్, సావిత్రి,లత, వినోద లకెవరికీ పరిపూర్ణమైన న్యాయం చేకూర్చలేక రెండుతడవలు పారిపోయాడు. అయితే లతకు అందర్నిమించి అన్యాయం జరిగింది. కాని ఆమె ఖచ్చితమైన నిర్ణయాలు, నిర్దుష్టమైన అభిప్రాయాలే ఆమెకు కొంతసహాయకారులయ్యాయి. జీవితంలో తీరుతెన్ను, దూరదృష్టిలేని మోహన్ లాంటి వారి కెందరికో కనువిప్పు, ఆదర్శప్రాయం కాగలవి మోహన్—లత పాత్రలు. మరొక మారు ముగింపుకు, రచయిత్రి 'ఉమాశశి' గార్కి మా అభినందనలు.

పి. వి. ఎస్. ఎస్. శర్మ, సికింద్రాబాదు.

హైదరాబాద్ నోట్‌బుక్

ది. 24–5–74 తేదీ సంచికలో శ్రీ తిరుమల రామచంద్రగారి శ్రీ సింగార వేలనార్‌గారి పరిచయములో ఆయన 1951 నందు అణ్ణామలై విశ్వవిద్యాలయము నందు తమిళములో ఎం. ఏ. డిగ్రి పొందిరనియూ తిరిగి వారు 1930 సం. నందు తిరుక్కురల్ చరిత్ర వ్యాకరణము వ్రాసినందుకు వారికి డాక్టరేటు బిరుదు యిచ్చినట్లు వ్రాసినారు. ఇది ఎట్లు సాధ్యము?

కె. కృష్ణ, నూజివీడు.

* [1970కి బదులు 1930 అని అచ్చు పొరపాటు దొర్లినది.]

వారఫలం —మహేష్

21-6-1974 శుక్రవారం మొదలు 27-6-1974 గురువారం వరకు

మేషం :— మీ కార్యక్రమాలు హడావుడిగా ఉంటాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో పోటీవారితో మాట పట్టింపులు తగవు. స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. ఆడంబరంకోసం వ్యయం చేస్తారు.

వృషభం :— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. మున్ముందు మీకు లభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

మిధునం : — మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. వృత్తిలో పోటీవారి పోటీ తగ్గుతుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ మంచితనమే కొన్ని వ్యవహారాల్లో మీకు యిబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. పుణ్యకార్యాలు చేస్తారు.

కర్కాటకం:— వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. నూతన వ్యవహారాలు లభిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. సంతోషకరమైన వార్తలను వింటారు.

సింహం :— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వ్యాపారంలో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభించగలవు. స్త్రీలకు—కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అధిక వ్యయం జరుగుతుంది.



కన్య :— వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారంమధ్యలో సాహసిక వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వ్యతిరేకమైన వార్తలనువింటారు. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. సాహిత్య కళా రంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

తుల :— అధికారులవలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పెద్దల సాంగత్యం లభిస్తుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమకలుగుతుంది. స్త్రీలకు — కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం :— వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. మీరు ఇదివరకు చేసిన ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. వినోదకాలక్షేపాల్లో పాల్గొంటారు.

ధనుస్సు :— మీ తాలూకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు. వృత్తిలో చికాకులు ఏర్పడతాయి. వారంమధ్యలో ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. ఉద్యోగంలో గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమకలుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం :— మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు బాగుంటాయి. వారంమధ్యలో ఆందోళన కలుగుతుంది. వ్యాపారంలో యెవరినీ విశేషంగా నమ్మడం తగదు. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. స్త్రీలకు—ఆరోగ్యం బాగుండదు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

కుంభం :— వ్యాపారంలో పోటీవారి పోటీ పెరుగుతుంది. మీ కార్యక్రమాలకు మార్పులువస్తాయి. ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. సాంఘిక వ్యవహారాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. వారం ఆఖరులో చికాకులు ఏర్పడతాయి. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మీనం :— మీ కార్యక్రమాలు నిరాటంకంగా నెరవేరతాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో ప్రయోజనంగల సంభాషణలను జరుపగలరు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

లంచం పుచ్చుకోకపోతే చేతకాని వాడు. తాగకపోతే, అనాగరికుడు. తప్పు చెయ్యకపోయినా గుమాస్తాని, రోజుకి కనీసం, ఓ నాలుగు చీవాట్లయినా వెయ్యకపోతే—అసమర్థుడైన ఆఫీసరు—ఇవీ ఈ నాటి నిర్వచనాలు. మా గిరిగాడు చూడు. పూళ్ళో వాడికెంత పేరో. రోజుకి ఏభై తక్కువ కాకుండా పై రాబడి—అంటే - లంచం అన్న మాట. లేకపోతే, వాడి పెళ్ళాం సరసూబాయి, అదేదో సినిమాలోలా 'యూంమొగుడివి—నువ్వేం మొగుడివి' అంటూ ఇహ ఆరాత్రంతా ఒహటే నస. వాడు వందలూ వేలూ లంచాలు పుచ్చుకునే, ఆ చౌకు పక్కన మేడ కట్టిస్తున్నాడు.

ముందు సీట్లో కూర్చున్న భూపతి, వెనక్కితిరిగి మాశాడు, ఎవరా ఆ మాట్లాడుతున్నదీ—అని.

తిరిగి ఇటు తిరిగి, కళ్ళుమూసుకుని ఆలోచనల్లో పడ్డాడు.

ఆ బట్టతలాయన మాటల్లో అబద్ధంలేకపోవచ్చుగానీ, తమ ఆఫీసర్ మాత్రం అలాంటి వాడు కాడనే ధృఢవిశ్వాసం తనకుంది.

ఐనా, తాను జాయినై ఇప్పటికి ఆరునెలలే అయింది. ఈ స్వల్ప వ్యవధిలో ఏం తెలుస్తుందిలే అని అనుకున్నా—

'అన్నమంతా ముట్టుకుని చూడాలా ఏమిటి? ఒక్క మెతుకు చాలదూ' అన్నారు కదా!

ఎంతో అదృష్టం చేసుకుంటే గాని, అనుకూలవతైన పెళ్ళాం దొరకదట మగాడికి.

ఆదెంతో గొప్ప పూజ చేసుకుంటేగాని అనురాగవంతుడైన మొగుడు దొరకదట ఆడదానికి...

ఎన్నెన్ని మంచిదానాలో చేసుకుంటేనో గాని, ఆరోగ్యమూ — అందమూ గల పిల్లలు కలగరట తలిదండ్రులకి.

వీటన్నిటిలో నిజా నిజాల సంగతి ఆదేమో గాని, ఏ కనిపించని దేవతో ఆశీర్వదించకపోతే, సహృదయుడైన అఫీసర్ దొరకడట సబార్డినేట్‌కి.


తన ఆఫీసర్ 'ఆశీర్వాదం' గారు నిజంగా స్టాఫ్‌ని కన్న బిడ్డలలాగా చూసుకుంటారు. చాలా సహృదయుడూ, అనుభవశాలిన్నీ.

ఈ ఆరునెలల్లో ఒక్క రోజు, ఒక్క రోజంటే ఒక్కరోజు, ఎవర్నైనా పల్లెత్తు మాటనడం, తాను విన్నాడా? ఎవరి దగ్గ

రన్నా ఏదన్నా లంచం -- కాదుకాదు - కనీసం ఒక్క వక్కపొడి పేకెట్, ఆఫ్టరాల్— అయిదు పైసల పేకెట్ అయినా, తీసుకున్న దాఖలా వుందా?

తంచనుగా ఆఫీసు కొస్తాడు. లంచవరు ఖచ్చితంగా ఇస్తాడు. అయిదూ దాటాక, అయిదు నిమిషాలు ఎవరేనా వుంటే, గుండేసి కాల్చేస్తానన్నంత కోపమై పోతాడు.

ఇంత సహృదయుడైన ఆఫీసర్ ఆశీర్వాదం గారికి తలుచుకోగానే, భూపతి ఒళ్ళు పులకరించి పోయింది.



'...తప్పు – మీరంటున్నది తప్పు. అన్నీ నక్షత్రాలేనా? చందమామ మీ దృష్టికి ఆనడా?' అని గట్టిగా అరవాల్సనిపించి, వెనక్కి తిరిగి చూశాడు.

ఆ బట్టతల శాస్త్రి, పక్కనేవున్న మరో బుట్టతల ఆసామీతో, గుట్టు చప్పుడు కాకుండా, ఎప్పుడో దిగిపోయాడు. వక్కపొడి కోసం జేబులో చెయ్యి పెట్టాడు భూపతి.

చేతికి తగిలిన కవర్లు బైటకు తీసి చూసుకున్నాడు.

స్టేషనరీ తమకు, తన ద్వారా పంపమని మరో బ్రాంచి ఆఫీసుకి రాసిన ఉత్తరం ఒక కవర్లోనూ, ప్రయాణ భత్యంగా ఇచ్చిన ముప్ఫై రూపాయలు మరో కవర్లోనూ పెడుతూ, ఆశీర్వాదంగారు చెప్పిన మాటలు తలుచుకుంటే, ఏ తండ్రీ తన కొడుక్కి కూడా అంతలా చెప్పడనిపించింది.

'చూడు భూపతీ, నువ్వు కుర్రవాడివి. అనుభవం లేనివాడివి. ఆఫీసు పనులంటే చాలా మెలకువతోనూ; అణుకువతోనూ చేసుకుపోవాలి. ముళ్ళకంపలో చిక్కుకున్న గాలిపటాన్ని ఎంత జాగర్తగా తియ్యాలో నీకు వివరించ నక్కరలేదు. బస్ టిక్కట్లు వుంచు. రశీదులు వుంచు. అక్కడ స్టాకు వెరిఫై చేసి, అన్నీ జాగర్తగా లెక్కపెట్టి, పేక్ చేయించు. పనివుంది కదా అని భోజనం మానేసి మరీ ఉక్కిరి బిక్కిరి అవకు. భోంచేసి, ఓగడి రెస్టు తీసుకుని, సాయంత్రం బస్సుకి బయలుదేరు. ముప్ఫై సరిపోతుందా, లేపోతే, మరో పదిమ్మంటావా ...?'

అసలు ఆఫీసర్లంటే, కింద ఉద్యోగస్తులు హడలి ఛస్తారనీ, చండ శాసనుడిలా, వాళ్ళు రెండుపక్కలా వాడిగల కత్తులు వాడుతారనీ, తాను అనేకచోట్ల విన్నాడు. గానీ, వీటన్నిటికీ విరుద్ధంగా, తానీనాడు చూస్తున్నదేమిటి? వింటున్నదేమిటి?

అసలు ట్రావెలింగ్‌కి 'ఏదో అడ్వాన్స్ చేసుకు వెళ్ళండి–బిల్లు పెడతారుగా, అప్పుడు పేమెంట్ చేస్తాం — ' అని పురమాయించే ఆఫీసర్లు చాలామంది వుంటారు.

అలాంటిది, ఆశీర్వాదంగారి మాటలు భూపతికి ఎంతో ఆనందాన్ని కలగజేశాయి.

తాను, ఆఫీసుగది దాటుతూండగా జరిగిన సంభాషణ కూడా అతని మదిలో కదిలింది.

'ఆ...ఇదిగో భూపతీ...పలాసాలో, బస్సు ఎక్కువసేపు ఆగితే, మంచి జీడిపప్పు దొరికితే పేకెట్లలో అమ్ముతార్లే, ఒక్క అరకేజీ తీసుకురా...ఇదిగో డబ్బు...'అంటూ ఆయన జేబులు తడుముకున్నారు గానీ, జేబులో వంద రూపాయల నోటుతప్ప, చిల్లరలేదు.

'పోన్లే. చిల్లరలేదు. మరోసారి చూద్దాం. నువ్వెళ్ళిరా...'

'అదేవిట్సార్ ... నేను తెస్తానుగా ... వచ్చాక చూసుకోవచ్చులెండి...' అన్నాడతను.

'అబ్బెబ్బె.. వద్దులేవోయ్...ఇప్పుడేంకొంప మునిగింది? జీడిపప్పు లేకపోతే, తిన్నది మింగుడు పడదా ఏం? ఏదో మా చంటి దానికి ఇష్టమనీ, తోవలో దొరుకుతుందనీ...' సంభాషణ సాగదీసి ఆపేశారు ఆశీర్వాదంగారు.

'పలాసా ... పలాసా ... దిగి కాఫీలు తీసుకుంటే, వెళ్లండిసార్ ...' అన్న కండక్టర్ కేకలతోనూ, ఆగిన బస్సు కుదుపుతోనూ, ఆలోచనలను ఆపేశాడు భూపతి.

బస్సుదిగి, ఎదురుగా కనిపించిన కొట్లో, జీడిపప్పు బేరంచేశాడు. కేజీ పదహారు అన్నాడు ఆశీర్వాదంగారు, అరకేజీ అన్నా, కేజీ తీసుకెళ్తే ఏం? ఎప్పుడూ ఏపనీ చెప్పని ఎవరిదగ్గరా ఏమీ ఆశించని అంత గొప్ప మంచి మనసుగల ఆఫీసర్ ఆశీర్వాదంగారికి, ఆ మాత్రం తీసికెళ్తే ఏం? వద్దన్నా, ఆయన తిరిగి డబ్బు ఇవ్వడం మానతారా?

ఎందుకేనా మంచిదని, పట్టుకున్న స్వంత డబ్బు ఇరవైలో పదహారు పెట్టి ఒక కేజీ జీడిపప్పు కొని, కాస్త కాఫీ తాగి, తిరిగి బస్సెక్కాడు భూపతి.

* * *

'నమస్తే సార్ ...' అంటూ ఉత్తరం అందిచ్చాడు భూపతి.

'ఆ... మీరేనా భూపతి... స్టాక్ తీసికెళతారా. చాలా సెల్‌సెల్‌గా వున్నట్టున్నాయి. వెరిఫై చేసి, పేక్ చేసి తీసి

కెళ్ళండి ...' అంటూ బెల్ కొట్టారు, బ్రాంచాఫీసర్ శర్మగారు.

'చూడు నందయ్యా — ఈయనకు మొన్న హైదరాబాదు నుండి వచ్చిన స్టాక్ చూపించు...' అన్నారు వచ్చిన ప్యూన్‌తో.

అన్నీ నల్లకాకులే

చేతిలోవున్న సంచి, ఆ పక్క టేబిల్‌మీద వుంచి, భూపతి నందయ్యని అనుసరించాడు.

ఆ గదిలో — పనికిరాని డొక్కులు, చిరిగిన గోనెలు, చెల్లాచెదరై గది నాలుగు మూలలా విస్తరించివున్న ఫారాలు, కొడవలిలా మారిన స్కేళ్ళు, స్వైర విహారం చేస్తూ ఆ మూల నుంచి ఈ మూలకి నృత్యంచేసే ఎలుకలు — అదొక చిట్టడివిలా వుంది.

అవన్నీ ఎలా బయటకు తియ్యడమో, ఎలా లెక్కపెట్టడమో, అంతు చిక్కలేదు భూపతికి.

నందయ్యతోపాటు, తానూ ఆ చీకటి గుయ్యారంలో జొరబడి (ఆ గది కిటికి విరిగిపోతే, ఒక బల్లవేసి మేకులు కొట్టారు. వైర్‌కి బల్బులేదు. అంచేత గాలి, వెలుతురూ మృగ్యం ఆ గదిలో.) ఒకొక్కటీ బయట వెయ్యసాగేడు భూపతి.

'ఇంతేబాబు... ఈ యాఫీసు పన్లంటే— ఏలకి ఏలు కర్సుపెడతారుగాని, ఈ గదిలో బలుపెయ్యమంటే, బడజెట్టు నేదంటారు. ఐదరాబాదనుండి పెదబాబులొత్తే — కోళ్ళు కొడతారు, మేకల్నేస్తారు, బుడ్లు బుడ్లు సఫా సేస్తరుగాని, ఎలుతురుకి, గాలికి ఈ గది కిటికి బాగుసేయించరు. ఈ యాపీసు పన్లంటే భాడుఖాసాకిరీ యన్నమాట. ఈ గదిలోకి దొరెల్తే, బయట కొచ్చేతలికి, సింపిరి దయ్యమైపోతడు. యొరికి కావాలి బాబూ మా బాధలు. నౌక్రముండా వోళ్ళం. బరించక తప్పదుగదా. మాతో మీకూ బాదే. మీ బట్టలన్నీ కరాబైతై. సానం సేసినట్టు వొళ్ళంతా తడిసిపోద్ది...' అన్నాడు నందయ్య, లోని కాగితాలు బయట పెడుతూ.

'నందయ్యా... ఈ ఫారాలు, పుస్తకాలు ఇంత ముఖ్యమైనవిగదా, మరి ఈ గదినిండా ఇన్నిన్ని ఎలకలు వున్నాయి. అన్నీ పాడు చేస్తున్నాయి. మీ అయ్యగారికి తెలీదా ?'

'తెలీకేమండి. పట్టించికుందికి, బాగు సేయించిందికి, ఆరికి టైమెక్కడిదండి ? ఎప్పుడు సూసినా — అయిదరాబాదు, ఇజయవాడ తిరగడం, వొచ్చిన బాబులికి మర్రేదలు సెయ్యడం, ఇంజామర్లు ఇసరడం... మరెంత కుసామతీ సెయ్యకపోతే, తొమ్మిదేళ్లై, ఇక్కడే ఏళ్ళు పాతుకుపోతారండి. మా యాపీసరైతే ఔ గానీండి, పేణం మా సాలొస్తందండి... స... సావు నయంగానీండి, ఇలాంటాపీసరు ఏ జన్మకీ వద్దండి...' విసుగు, అసహ్యం, న్యూనత, నందయ్య మాటల్లోనూ, ముఖంలోనూ స్పష్టంగా చూశాడు భూపతి.

'ఇది సహజమే. ఆఫీసరు ఎంత మంచివాడైనా, కింది ఉద్యోగస్తుల్ని ఎంత ఆదరణగా, ప్రేమగా చూసినా, వాళ్ళు మాత్రం అతణ్ణి ఒక రాక్షసుడిగా వూహించడం—ఏం కొత్త గనక ? అందులోనూ ప్యూన్లయితే మరీను. ఉచ్ఛం, నీచం—వుండవు వీళ్ళకి. ఎంతమాట పడితే, అంతా అనేయడమే. ఆఫీసరు బాధలు, బాధ్యతలు, కష్టాలు వీళ్ళకేం తెలుస్తాయి—' అనుకున్నాడు మనసులో అతను.

సినిమారంగాన్ని ప్రవేశించిన కొత్తతార. పేరు సరసు. ఈమె పుట్టినది రాజమండ్రిలో. మెట్రిక్ వరకు చదివింది.

చిన్నతనంలో అనగా పదేండ్ల ప్రాయం నుండి సినిమాలు చూడడం, అందులో నటీనటులు నటించిన విధానాన్ని అనుకరించడం నేర్చుకుంది.

ఈమెకు శారద, జమున అంటే చాలా యిష్టం. వీళ్ళు నటించిన చిత్రాలను కనీసం మూడుసార్లయినా చూస్తుందట.

1972లో కుటుంబ పరిస్థితులు దెబ్బతిన్నాయి. సంసారాన్ని కాపాడవలసిన భారం ఈమెపై పడింది. వేషాలు వెయ్యడం తప్పనిసరి అయింది.

ఈమె "ప్రాణస్నేహితులు" నాటకంలో ముఖ్య పాత్రను పోషించింది.

'సినిమా రంగంలో మీకు ఆదరణ లభించినదా?' అని ప్రశ్నించాను. "మంచి వేషాలు వస్తే వెయ్యమని పెద్దలు సలహాయిచ్చారు. కానీ పెద్ద వేషం నా వరకు వచ్చేట్టులేదు." అన్నది.

"మీరు అలాంటి ఆశలు పెట్టుకుంటే ఇప్పట్లో యీడేరదుగాని ఏదివస్తే దానిని వేసి అందులోరాణించడానికి కృషి చెయ్యండి. క్రమేపి పెద్దపాత్రలువస్తాయి' అని ఆమెకు నేను సలహాయిచ్చాను.

ఇప్పుడు వి. మధుసూదనరావు కృష్ణవేణి చిత్రంలో ఒక వేషాన్ని, దాసరి నారాయణరావు బంట్రోతు భార్య చిత్రంలో ఒకపాత్రను, లక్ష్మీ దీపక్ ఇంటికోడలులో ఒకభూమికను యిచ్చినట్టుచెప్పింది.

రాజు—శేషుగార్ల వద్ద నాట్యం అభ్యసిస్తున్నట్టు చెప్పింది.

—శ్రీనివాస్



'అయ్ బాబోయ్...ష్...ష్...ఏదోకుట్టేసినాదిబాబూ...కుట్టేసినాది...తేనో...ఎసకో... ఓ నమ్మో లమ్మో...మండిపోతందండి బాబూ... మండిపోతుందండి అబ్బబ్బ...' అంటూ గదిలోంచి, వరండాలోకి ఒక్క వుదుట్న వచ్చేశాడు నందయ్య.

ఆ తేలో, ఎలకో తనని ఎక్కడ కుట్టేస్తుందో అని, భూపతి ఛెంగున వరండాలోకి వచ్చేసి, నందయ్య కుడికాలి బొటన వేలు చూశాడు.

చిన్న బెజ్జం. అందులోంచి, బయటకు తొంగిచూస్తూన్న నెత్తురు చుక్క. వేలు గట్టిగా పట్టుకుని, ఆప సోపాలు పడిపోతున్నాడు నందయ్య.

ఏం చెయ్యాలో తోచలేదు భూపతికి.

'నువ్వు కాస్త గట్టిగా ఆ వేలు పట్టుకో నందయ్యా...'అంటూ జేబురుమాలు తీసి కట్టు కట్టి—

'శర్మగారితో చెప్పి వస్తానుండు. మరాగదిలోకి వెళ్ళకు' అంటూ, ఆఫీసరుగారి గదిలోకి వచ్చిన భూపతి, అక్కడి దృశ్యంచూసి తుళ్ళి పడ్డాడు.

ఆఫీసర్‌గారి ముద్దు పట్టి, చిన్నారి రాజావారు, సంచీలో గోప్యంగా దాచిన కేజీ కాజూ పప్పు పేకెట్టూ, జబర్దస్తీగా ఓపెన్‌చేసి, రెండు పిడికిళ్లతోనూ, ఇష్టాను సారం తినడం మొదలు పెట్టాడు.

పాపం వాడికేం తెలుసూ, ఈ జీడిపప్పు తన తండ్రిని ఉద్దేశించి సమర్పించిందికాదని! వాడికి తెలిసిందల్లా ఒక్కటే !!

నాన్నగారి టేబిల్ మీదగాని, కిందగాని, పక్క బీరువా వెనకగాని, ఏదున్నా—అనగా, ఏపిల్స్, ద్రాక్ష, పూతరేకులు, అమృతపాణి అరటిపళ్ళు ఇత్యాది వేవున్నా, అవన్నీ తన హక్కు భుక్తాలనీ, అవి తను టేస్టు చేస్తేనే గాని, ఇంట్లోకి వెళ్లవని !

ఆ రివాజు ప్రకారమే, సంచీలోని జీడిపప్పు స్వేచ్ఛగా ఆరగించ సాగేడు వాడు.

ఏం చెయ్యాలో తోచలేదు భూపతికి. తానెందుకు వచ్చాడో మరిచిపోయి, జీడిపప్పు ధ్యాసలో పడ్డాడు.

'ఎలా ఈ కుర్రవాణ్ణి అదిలించడం ? జీడిపప్పు ఎలా దక్కించుకోవడం ? ఇదెక్కడి బాధరా భగవంతుడా...' అనుకుంటూండగా, లంచి తీసుకొని, శర్మగారు వచ్చారు. ఈ దృశ్యం చూసి ఆయన—

'ఒరెరోయ్... రాజూ... ఏమిటా తినడం ? నమిలి తిను... జీడిపలుకు గొంతు కడ్డం పడగలదు... మెల్లగా తిన్నాయనా... ఆ...పప్పు వేయించిందా... పచ్చిదా...' అని భూపతికేసి ఓసారి చూసి, తానూ, ఓ నాలుగు ఇంతింత పలుకుల్ని చేతిలోకి తీసుకుని, విలాసంగా, నోట్లో వేసుకుని, నములుతూ—

'భూపతిగారూ... మీరు తెచ్చారా ? మా వాడికి భలే ఇష్టం లెండి...థేంక్స్... ఆ... మీ పనైపోయిందా ? నందయ్య ఏం చేస్తున్నాడు... ?' అన్నారు.

ఏం చెయ్యాలో, ఏం మాట్లాడాలో, ఏమీ తోచలేదు భూపతికి.

ఆఫీసర్లు ఎంత టేక్టికల్‌గా మాట్లాడతారు ! థేంక్సని, మీరే తెచ్చారా అని, మా వాడికిష్టమని మీకెలా తెలుసని— ఇలా చాలా తమాషా డైలాగులు ఉపయోగిస్తారు. ఇవతలవాడు మరేవిధంగానూ, నోరు విప్పడానికి అవకాశమే లేనట్టుగా ఉంటాయవి.

'ఇది మీకుకాదు. మీ కొడుక్కి అంతకన్నా కాదు. మా ఆఫీసర్ ఆశీర్వాదంగారికి. భేషజంగా విప్పేసి, మింగెయ్యడమే గాక పైపెచ్చు, లబ్జు కబుర్లాడుతున్నారా...' అని అందామనుకున్నా. అనలేకపోయాడు భూపతి.

రేపు తనకి ఈయనే ఆఫీసర్‌గా రావచ్చు. లేదా, తనకే ఇక్కడికి బదిలీ కావచ్చు. అప్పుడీయన కక్ష సాధించవచ్చు. పోయింది పొల్లు అనుకోవడం మేలు. ఖర్మ... కొందరు సిగ్గులు, లజ్జలు, మానాభిమానాలు, ఇంగిత జ్ఞానాలు, ఇత్యాదివి వదిలేస్తారు.

చేసింది వెధవ పనైనా. అదేదో ఘన కార్యంలా, మురిసిపోయే మురికి గుంటలు కొందరు. వీళ్ళందర్నీ భరించక తప్పదు, తల అమ్ముకున్న నేరానికి.

'హి... హి...' అనే ఓ అర్థంలేని నవ్వు నవ్వి, తనని తాను కంట్రోలు చేసుకుంటూ—

'దానికేంలెండి సార్...పాపం, నందయ్యకి తేలో ఏదో కుట్టింది. 'తమ వద్ద మందేదైనా...'

'...నావద్ద మందెలా వుంటుందండీ ? నేనేమైనా డాక్టర్నా ఏమన్నానా ? ఆస్పత్రి కెళ్లాలంటే, మైలున్నర నడవాలి. ఎందుకూ, బ్లేడో, చాకో బాగా కాల్చేసి, ఆ కుట్టినచోట మెల్లిగా గాటు పెడితే, అదే పోతుంది. ఆఫ్టరాల్...తేలుకి అంత ఆర్భాటమేవిటీ...'

అన్నారు శర్మగారు, చిన్నరాజా వారికి నమి సిస్తూ.

ఇంతలో ఆ రాజావారు 'ఖంయ్' మంటూ ఏడుపు లంకించు కున్నారు.

'ఏవిట్రాజా ... ఏవైంది ... ఏవైంది బాబూ ...' అంటూ, ఊ ఇద్దైపోయారు శర్మగారు.

వాడు ఏడుపు ఆపడే. అయిదేళ్ల వెధవా, అమాంతం, టేబిల్ మీద కథాకళి చెయ్య డానికి ఉపక్రమించాడు.

వాడి వొంటిమీద వున్నది ఒక్క నిక్కరు మాత్రమే. ఏ సూది గుచ్చుకుందో, ఏ చీమ కుట్టిందో అని శర్మగారు కంగారుపడుతూ, వాడి నిక్కరు కాస్త విప్పేసారు.

వాడు కాళ్లూ చేతులూ కొట్టుకుంటూ, గోలపెట్టేస్తూ, చివరకు కుడిచెయ్యి 'అక్కడ' పెట్టి, లబోదిబో మన్నాడు. సరిగ్గా అక్కడ కుట్టిన చీమ చచ్చింది కాని కు రాడు మంట భరించలేకో ఏమో, ఏకధారగా ఏడుస్తు న్నాడు.

శర్మగారు, చాకచక్యంగా అక్కణ్నుంచి చచ్చిన ఆ చీమ రాణిని తీసేసి, రాజా వారిని ఇంట్లోకి తీసుకెళ్లిపోయారు.

అది ఆఫీసు ఇల్లూ కలిసినది కావడంతో, ఆయనకు మరీ సుఖంగా వుంది.

భూపతి, టేబిల్ మీదా, క్రిందా, చిందర వందరగా పడివున్న జీడి పలుకుల్ని చూసి, నిరాశగా, నిస్పృహగా, వేదాంతిలా నవ్వుకుని, నందయ్యని చూడ్డానికి, బయటకు వచ్చాడు.

అక్కడ వాడు 'ఉస్సు ... అస్సు ...' అంటూనే, కాగితాలు సర్దుతున్నాడు.

'చూడు బాబూ...ఎంత పెద్ద తేలో ... కంటికెక్కనిపించింది గాబట్టి సచ్చింది గానీ, నేపోతే ఇంకెంత మందిని అంటబొడి సేసునో ...' అంటూ, భూపతికి, చంపిన తేలుని చూపించాడు నందయ్య.

దాన్నిప్పుడే చీమలు పడుతున్నాయి. ఇంత విషమున్న తేలునీ చీమలు ఫలహారం చేస్తు న్నాయి.

'చీమలూ – తేళ్లూ' అనుకున్నాడు భూపతి.

ఎలా అయితేనేం, నాలుగు గోనెంకాలలో అవన్నీ వేసి కుట్టించి, ఆఖరి బస్సుకు ఎక్కాడు. వచ్చేముందు నందయ్య చేతిలో ఓ రూపాయి పెట్టాడు.

పలాసా వచ్చింది. జీడిపప్పు జ్ఞాపకానికి వచ్చింది. జేబులో డబ్బు చూసుకున్నాడు. తను మరెక్కడా ఏ ఖర్చూ చెయ్యకపోతే, అరకేజీ పప్పు వస్తుంది. కాఫీకూడా తాగ కుండా, జీడిపప్పు కొన్నాడు భూపతి, ఆఫీసర్ ఆశీర్వాదంగారికోసం.

*　　*　　*

రాత్రి పదింటికి ఇల్లు చేరాడు. చెల్లెలూ, తమ్ముడూ నిద్రపోతున్నారు. స్నానంచేసి, భోంచేసి పడుకునేప్పటికి,పదకొండు దాటింది.

ఉదయం ఏడు అయితేగాని మెలకువ రాలేదు. తమ్ముడు బాబిగాడు, చెల్లెలు జయతో ఏదో అంటున్నాడు.

'జయా... జయా... ఇదిగో... అన్నె... మనకేం... జీడిపప్పు తెచ్చాడు. ఎప్పుడూ చాక్లెట్లేనా... ఈసారి ఎంచక్క, పెద్ద పెద్ద జీడిపలుకులు... జీడిపప్పు తియ్యగా వుంటుందికదూ జయా...'

ఒక పెద్ద సినిమా స్టారుకి బాగా నిద్ర పట్టేది కాదు(ట.) ఒకరోజు ఆ స్టారు బాగా అలిసినట్లు కనిపిస్తే నిర్మాతగారు "నిన్న రాత్రి గూడా నిద్రపోలేదా?" అని అడిగారు.

"పోయానుగాని నిద్ర పట్టనట్లు కలలు వచ్చాయి!" అని స్టారు సమాధానం.

'తియ్యగా వుండదు బాబీ... కమ్మగా వుంటుంది. ఔనూ... పొట్లం ఏదీ...'

'అగో ... ఆ సంచీలో వుంది ... తిందామా...'

గుండె ఆగినంత పనైంది భూపతికి. 'ఇదేవిటిలా జీడిపప్పుకి, క్షణ క్షణ గండంగా వుంది. అక్కడలా చూస్తూండగానే హూత్ కాకి అయిపోయింది. పదహారు రూపాయలూ, అష్టదిక్కులకూ అర్పణచేసి వచ్చేశాడు. ఇప్పుడీ అరకేజీకూడా హాంఫట్ అయితే, ఇహ ఆశీర్వాదంగారికి ఏం చెప్పుకోవాలి?...' అనుకుని –

'ఒరేయ్ బాబిగా... ఏవిటా పనీ...ఆ...' అంటూ పక్కమీంచి లేచాడు.

'అది కాదన్నయ్యా...మరే, నువ్వు మా కోసం జీడిపప్పు తెచ్చావుగా... తిందామనీ...' అన్నాడు బాబిగాడు.

'అది మనకు కాదు బాబీ... మనం వేరే కొనుక్కుందాంగా...' అన్నాడు అనునయంగా.

అప్పటికే, బాబిగాడు బిక్కముఖంవేశాడు. తనదనుకున్నది తనది కాదని తెలిసి, వాడి కళ్లల్లో నీళ్ళుకూడా తిరిగాయ్.

ఇది గమనించినా, గమనించనట్టు,భూపతి ఆ సంచీని, బీరువాలో పెట్టి తాళంవేసి, బాత్‌రూంలోకి వెళ్లాడు,

స్నానంచేసి, ఇవతలకు వచ్చేటప్పటికి, బాబిగాడు, సన్నగా గీ పెడుతున్నాడు. అమ్మ అంటోంది–

'ఏవిటి బాబీ నువ్వు మరీను. మనకి కాదంటే వినిపించుకో నక్కరలేదా? సాయంత్రం ఎంచక్క అన్నయ్య నీకు కొని తెస్తాడుగా...'

'నాకొద్దు. ఇవే కావాలి. ఇవే ఎంతో బావున్నాయి...' అంటూ ఏడుపు స్థాయిని ఎక్కువ చేశాడు వాడు.

బాబిగాడు ఏడుస్తే భూపతి చూడలేడు. వాడు అచ్చు తండ్రి పోలిక. అందుకు.

ఛట్టున శర్మగారు, చినరాజావారు జ్ఞాపకం వచ్చారు.

పరుల సొమ్మయినా, అతి జబర్దస్తీగా, సొంత సొమ్ముకన్న ఎక్కువగా, విరజిమ్ముతూ మరీ తిన్నాడు ఆ పిల్లవాడు. చూస్తుండగానే, కేజీ పేకెట్టూ చిందర వందర అయిపోయింది. అక్కడ అలా కిక్కురుమనకుండా వూరుకున్న తను, ఇక్కడ తన స్వంత తమ్ముడికి ఒక్క పలుకు ఇవ్వలేక పోయాడు.

భూపతి మనసు పాడైంది. గానీ, ఏం చెయ్యగలడు ?

చాక్లెట్లు కొనిస్తే విసిరిపారేశాడు బాబిగాడు.

పదింటికి భోంచేసి, రిక్షాలో, ఆ స్టాకుతో, జీడిపప్పుతో ఆఫీసుకి బయలుదేరాడు భూపతి.

*　　*　　*

'ఇదేవిటోయ్ ఇదీ...జీడిపప్పు తెచ్చావ్...' ఆశ్చర్యంగా అడిగారు ఆఫీసర్ ఆశీర్వాదంగారు.

భూపతి కించిత్ కంపించి, తిరిగి సర్దుకుని – 'హి ... హి ... తమరు తెమ్మన్నారు కస్సార్...పలాసాలో...హి...హి...' అన్నాడు నసుగుతున్నట్టు.

'తెమ్మన్నానా ... మరిచిపోయుంటాను... ఓకే ... థేంక్స్ భూపతీ ... ఆ ... వెళ్లిన పనేమైంది...?' అంటూ ఆ పేకెట్టు డ్రాయర్లో పడేశారు.

భూపతి చెప్పాడు.

[46 వ పేజీ చూడండి]


మరి ఏ ఇతర పద్ధతిలోనూ మీ మరుగు దొడ్డిని ఇంత పరిశుభ్రంగా చేయలేరు.
శానిఫ్రెష్ రాత్రివేళ కొద్దిగా చల్లండి.
అది వికృతమైన మరకలను మాయంచేస్తుంది
కష్టపడనక్కర లేకుండానే అది మీ మరుగుదొడ్డిని తళతళలాడేటట్లు చేస్తుంది.
అది మీ కుటుంబ ఆరోగ్యానిక రక్షణచేకూరుస్తుంది
PERFUMED
Sani Fresh
LAVATORY CLEANSER
CLEANS! DEODORISES! DISINFECTS!
బలసారా
BALSARA
CHAITRA-BLS 8 TF

హైదరాబాద్ నోట్ బుక్

— తిరుమల రామచంద్ర.

లౌడ్‌స్పీకర్ల బెడద :

మనకష్టాలు ఇతరులకు పంచడంకంటే, సుఖ సంతోషాలను పంచడం ఉత్తమ లక్షణం. కాని, దేనికన్నా మితివుంధి. మన సంతోషం ఇతరులకు వెగటు బుట్టించేది కాగూడదు. కాని, నగరంలోవివాహాది శుభకార్యాలలో అమర్చే లౌడ్‌స్పీకర్లు మాత్రం సంతోషానికి బదులు సంతాపం కలిగిస్తున్నవంటే, చాలమంది కాదనరు. తెల్లవారుజాము మొదలుకొని, అర్ధరాత్రివరకు హోరుమూయకుండా వాగే ఈ లౌడ్‌స్పీకర్లను నిరోధించడానికి ప్రభుత్వం పూనుకుంటే బాగుండును, బలవంతపు మాఘస్నానాలవలె ఈ బలవంతపు సంతోషాలు నిజమైన సంతోషంగా పరిణమించడానికి.

సెక్యులరిజం అంటే ?

మే 27 న ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో జరిగిన శ్రీ వీరేశలింగం పంతులుగారి 55 వ వర్ధంతి సభకు ప్రధాన అతిథిగా విచ్చేసిన ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు సెక్యులరిజం గురించి, చెప్పినమాటలు చాలబాగున్నాయి. సెక్యులరిజమంటే మత నిర్మూలనమో, బలవంతంగా మతాన్ని అణదొక్కడమో కాదుగదా. మతమనేది నేడు సోషలిస్టు దేశాలలోనే పోలేదు, అయినప్పుడు మనదేశంలో తెల్లవారగానే పోవడమనేది సాధ్యంకాదు. మతాన్ని, మతతత్త్వాన్ని నిజంగాఆకళించుకొన్నప్పుడు, మూఢ విశ్వాసాలు, పరమత ద్వేషాలు వాటంతట అవే తొలగిపోతాయి. ప్రముఖ సంఘ సంస్కర్త ఈ సభకు అధ్యక్షత వహించడం, వర్ణాంతర వివాహం ఒకటి ఈ సందర్భంలో జరగడం, వర్ణాంతర వివాహాలు చేసుకొన్నవారికి, ఆర్థిక సహాయమూ, ఉద్యోగాలలో అగ్రప్రాధాన్యమూ ఇచ్చే శాసనాన్ని ఇప్పుడే ఆమోదించానని ముఖ్యమంత్రి ప్రకటించడమూ శ్రీ వీరేశలింగంగారి లక్ష్యాలకు ఎంతో అనుగుణంగా వున్నాయి.

పాలలో కల్తీ నివారణ :

ఆంధ్రప్రదేశ్ క్షీరాభివృద్ధి సంస్థ డైరెక్టరు డాక్టర్ కృష్ణరావు మే నాల్గవవారంలో పాలవాడకందార్ల సమావేశంలో ప్రసంగిస్తూ, పాలలో కల్తీని తొలగించడానికి, సరఫరా బాగా జరుగడానికి గట్టిగా కృషిచేస్తామన్నారు. హైదరాబాద్‌లోని పాలసరఫరా యంత్రం — మిల్క్‌ప్లాంట్— ప్రస్తుతం రోజూ 67 వేల లీటర్ల పాలే సరఫరా చేయగలుగుతూంది. నిజానికి అవసరమైంది 73 వేల లీటర్లు. వచ్చే రెండునెలలో మరి 20 వేల లీటర్ల సరఫరా తగ్గించవలసి వుంటుందని, వాడకందార్లు సర్దుకోవాలని ఆయన కోరారు. కల్తీ అనేది అనాదిగా వుంది. విజ్ఞానేశ్వరీయం ఈ కల్తీని బాగా చర్చించి, శిక్షలు విధించింది. కేతన ఆవివరాలు తన అనువాదంలో చక్కగా ఇచ్చాడు.

"మందుల కొలచుల రసముల
యందును గంధములయందు
సస్యద్రవ్యం
బొందగలిపి యమ్మినతడు
దండడి షోడశపణంబు
దండుగ వెట్టున్" అని,

మామూలు దండుగలు చాలవు ఇలాటి నేరాలక్,

కొత్త ప్రధాన న్యాయమూర్తి :

ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి శ్రీగోపాల్‌రావ్ ఎక్బోటే జూన్ 1 వ తేదీన తమ పదవినుంచి విరమిస్తారు, శ్రీ ఎస్. వోబులరెడ్డి ఆ పదవి స్వీకరిస్తారు. శ్రీ వోబులరెడ్డి మద్రాసులోని ప్రముఖ న్యాయశాస్త్ర కోవిదులు శ్రీయుతులు వి. ఎల్. యతిరాజులు, పి.వి. రాజమన్నారు, కోకా సుబ్బారావు గార్లవద్ద న్యాయశాస్త్ర రహస్యాలు నేర్చినవారు, ఆంధ్రరాష్ట్రం, ఆంధ్రప్రదేశ్ ఏర్పడిన తర్వాత, జిల్లా సెషన్స్ జడ్జిగ, హైకోర్టు రిజిస్ట్రారుగా న్యాయమూర్తిగా, విచారణాధికారిగా న్యాయశాఖలో

జీవనవిధానం



ధర్మపథం

బులుసు వెంకటరమణయ్య

జీవితం బుద్బుదప్రాయమనీ, తరణోపాయానికి యత్నించడమే మానవుల ధర్మమనీ అందరికీ తెలుసు. అయినా అది సులభసాధ్యంగా కనిపించదని చాలామంది అభిప్రాయం. లోకంలోని వ్యవహారాలను చూసుకుంటూ, తరణోపాయానికి యత్నించడం సాధ్యమా? అని ప్రశ్న వచ్చినప్పుడు, అది సాధ్యమే అంటూ — ఆ విధానాన్ని శ్రీరామకృష్ణ పరమహంస ఒకసారి ఇలా వివరించారు—

ఒక శ్రీమంతుడున్నాడు. అతని కుటుంబంలో కొందరు పిన్నలూ, పెద్దలూ ఉన్నారు. ధనవంతుడు కాబట్టి ఆయన తగిన సేవకుణ్ణి విశ్వాసపాత్రుణ్ణి ఏర్పాటు చేశాడు. యోగ్యుడైన ఆ సేవకుడు అందరికీ తలలో నాలుకవలె ప్రవర్తిస్తూ తన విహిత కృత్యాలు జరుపుతూ ఉండేవాడు. అంతేకాదు. ఆ కుటుంబంలోనివారిని తనవారినిగా భావిస్తూ, వారి కష్టసుఖాలలో పాల్గొంటూ ఉండేవాడు. అతనిపైని ఆ ధనికుని కుటుంబం వారికిన్నీ ఎంతో అభిమానం! వారు ఆతణ్ణి సేవకుడి మాదిరిని చూడకుండా తమలో ఒకనినిగా భావించేవారు.

వాస్తవానికి ఆ సేవకునికి ఆ ధనిక కుటుంబంతో సన్నిహితమైన సంబంధంలేదు.

ధనికుడు ఆతణ్ణి పోషిస్తున్నాడు, జీతం ఇచ్చి, అతడు ఆ కుటుంబాన్ని సేవిస్తున్నాడు.

అక్కడ ఉన్నంత కాలం ఆ భృత్యుడు ఆ కుటుంబంవారిని ఆత్మీయులుగా భావించవలసినదే! అక్కడి పనిని మానివేస్తే — మరి సంబంధం లేదు.

మనం జీవించవలసినదీ ఈ పద్ధతిలోనే. మనం ఏ పనిని చేసినా ఎంతో విశ్వాసంతో చెయ్యాలి. ఇతరుల పనియయినా స్వంత పని మాదిరిగా తలచుకోవాలి.

పని చేసినా, దానితో తనకు తీరని సంబంధం వున్నట్లు అనుకోకూడదు. నిర్లిప్తతకోసం సర్వవిధాలా ప్రయత్నించాలి.

అలా ఉన్నప్పుడే ఈ ప్రపంచంలో నిర్విచారంగా కాలం గడపవచ్చు.

మేధావులు ఈ పద్ధతినే అవలంబిస్తారు.

విరాళంగా అనుభవం సంపాదించినవారు, క్రమ శిక్షణకు, తీర్పుల విషయంలో, విచారణ విషయంలో 'ఆలస్య మమృతం విషం' అన్న నీతికి పెట్టినది పేరు నిష్పక్షికతకు నిధి. నిర్మొగమోటానికి కాణాచి అయిన కడప జిల్లాలోని పోరుమామిళ్ళలో జన్మించిన శ్రీ వోబులరెడ్డి, న్యాయదేవత ముఖాన్నే లక్ష్యిస్తూ, ప్రజలకు న్యాయం కలిగిస్తారనడంలో సందేహం లేదు.

ఉ ప శ్రు తి :

"ఏంజేస్తున్నారండీ తాము?" అడిగాను ఒక విద్యావంతుణ్ణి "భారతంలో కృష్ణునిపై రీసెర్చి చేస్తున్నానండీ, డాక్టరేట్‌కోసం" అన్నాడు ఆయన "ఎన్నవ కృష్ణునిపైనసార్ ?" అని ప్రక్క వ్యక్తి అడిగాడు "అదేమిటిసార్ !" అన్నాడు ఆ విద్యావంతుడు. "తెలుగు భారత నాటకాలలో బాల కృష్ణుని వేషం రాజేశ్వరరావువేస్తే, యువకృష్ణుని వేషం బందా కనకలింగేశ్వరరావువేస్తే,ముసలికృష్ణుని వేషం బెల్లంకొండ సుబ్బారావు వేసేవాడు. కనుక, మీరు ఎన్నవ కృష్ణునిపైన చేస్తున్నారుఅనడిగాను తప్పా ?" అన్నాడు ప్రక్కన వ్యక్తి. ●

భా ర త్ అ ణు వి జ యం





మే 18 న భారత్ విజయవంతంగా జరిపిన "అణుపాటవ పరీక్ష" కు పై యిరువురి కృషి తలమానికమైనది. ఎడమ నుంచి డా. ఆర్. రామన్న డైరెక్టరు, బాబా అణు పరిశోధన కేంద్రం, శ్రీ హెచ్. ఎన్. సేత్నా, అణుశక్తి సంఘం ఛైర్మన్.

సీరియల్

...రెండు పువ్వులు

రాధారాఘవ

4

(గత సంచిక తరువాయి)

తన మాటలకు ముద్ద మందారంలా ఎర్రబడ్డ ఆ అమ్మాయి ముఖాన్ని చూసి మధు నవ్వుతూ, "తపించి పోని దానివి అలా ఉడుక్కుపోవడ మెందుకో ?" అన్నాడు ఓరగా చూస్తూ.

సుషమ కోపంగా మూతి తిప్పింది.

"దారిలోకి వచ్చావుగా. ఇప్పుడు చెప్తావిమ. ...నువ్వు చెప్పింది నిజమే అనుకో. ఏకంగా అన్ని రోజాలుండడం నాకూ యిష్టంలేదు. కాని ... అమ్మా వాళ్లూ రానీయొద్దా ? చాలా రోజులకి వెళ్తున్నానాయె."

"అబ్బ చిన్న బేబీలా అమ్మంటే ఎంత భయం ! అలా చెప్పడాన్కి సిగ్గులేదూ ? — డియర్ మిస్టర్ రావ్ ! తమరింకా అమ్మ ఒడిలో పాలు త్రాగే పసిపాప కాదు. ... ఒక వ్యక్తిత్వమున్న పరిపూర్ణ పురుషుడయారు. ఇంక ఒకరి కోసం చేయడం కాక, స్వంత ఆలోచనలు నేర్చుకోండి. మీరు లేకపోతే నిజంగానే తోచక పిచ్చెత్తి పోతుంది నాకు — ఏదో ఒక సాకు చెప్పి వచ్చేయండి."

"అరె ఇప్పుడేగదా లెక్చరు దంచావు — నేనో పరిపూర్ణ పురుషుడి నయానన్నావు. నా అంతట నేను ఆలోచించాలన్నావు. మళ్లీ— ఏదో సాకు చెప్పి వచ్చేయండంటూ నీ సలహా యిస్తున్నావు. మొత్తానికి నన్ను గాభరా పెట్టేస్తున్నావు, అమ్మాయీ!"

సుషమ ఫక్కున నవ్వింది. "మీకేం తెలీదు. ఈ వయస్సులో అమ్మాయిల సలహాలే వినాలి—ముసలాళ్ల సలహాలు కాదు. గర్ల్ ఫ్రెండ్ ఎందుకను కున్నారు మరి ?... సరేగాని-మళ్లీ ఊరు ఎప్పటి కొస్తారో ఏమిటో ? రీగల్‌లో మంచి పిక్చరుంది శ్రీధర్తీ షోకి వెళ్దాం. రెడీగా ఉండండి" అంటూ ఆర్డర్ జారీచేసి వెళ్లిపోయింది.

*　　*　　*

మధు రాక వాళ్లింట్లో వారందరికీ చాలా ఆనందాన్నిచ్చింది. కొడుకు, చిక్కి పాడై పోయి వస్తాడనుకున్న శేషమ్మగార్కి, చెయ్యెత్తు పొడవున ఉండే మధు, మరికొంచెం లావెక్కి ఫుల్‌సూటులో, అందంగా, నిగారింపుగా కనిపించేసరికి, సగం బెంగ తీరినట్టయింది.

"అప్పుడే యింట్లోకి రాకు. ఒక్క క్షణం అక్కడే నిలబడు" అంటూ కొబ్బరికాయ తెచ్చి, కొట్టి దిగతుడిచి పారేసిందావిడ.

"భోజనం సరిపడుతోందా ? అలా చిక్కిపోయినట్టున్నావేం ?" అంటూ కొడుకుని ఆప్యాయంగా పలకరించింది.

నిండుగా ఉన్న కొడుకుని పట్టుకుని, భార్య అడిగిన మాటలకి, దశరథ రామయ్య గారు ప్రక్కకు తిరిగి, ముసి ముసిగా నవ్వుకున్నారు.

అది గమనించిన మధు, సిగ్గుపడి, "ఏమిటమ్మా ! ఇంత పెద్దాడ్నయినా కూడ, యింకా దిష్టి గిష్టి అంటూ నీ చాదస్తం వదలడంలేదు" అంటూ చిన్నగా దెబ్బలాడి లోపలకొచ్చాడు.

"ఎంత పెద్దాళ్లయినా, తల్లి దృష్టిలో కొడుకులెప్పుడూ పసివాళ్లేరా నాన్నా. రేపు నీ కడుపునీ ఓ కాయ కాసేదాకా నీకా విషయం తెలీదులే ...

ఇంతకూ యిన్నాళ్లకు ఇల్లు జ్ఞాపకం వచ్చిందన్నమాట నీకు. అక్కడే, ఏ పంజాబీ పిల్లనో కట్టేసుకున్నావేమోనని భయపడి పోయా" ముసలమ్మగారు, మడిలో ఉన్నట్టుంది. నెత్తిమీదకు ముసుగు లాక్కుంటూ వచ్చింది యివతలికి.

మధు, నవ్వి, "నీకుతెలీకుండా కట్టుకుంటానేమిటి గాని, "బాగున్నావా ? బామ్మా !" అంటూ పలకరించాడు.

"ఏదో, యివ్వేళా? రేపో? అన్నట్టు యిలా ఉన్నాన్నాయనా ! నీ పెళ్లి చూసేస్తే, నాకింకే దిగులూ ఉండదు" అంటూ సమాధానం యిచ్చిందావిడ.

అంతలో, తండ్రి కోసం వచ్చిన ప్రక్కింటాయన, మధుని చూసి, "ఎవరూ?— మధొచ్చాశాడేమిటి?—అయితే యీ ఎండల్లో మాకు విందు భోజనమన్న మాటే" అంటూ దగ్గరకొచ్చి ఢిల్లీ విశేషాలు అడగడం మొదలు పెట్టాడు.

చాలా రోజుల తర్వాత, అందులోనూ, అక్కడి యాంత్రిక జీవితం, కృత్రిమ నాగరికతకూ అలవాటుపడిపోయాక ఆంధ్రాకి వచ్చాడేమో? మధుకి అక్కడి మనుష్యులూ— ఆ మాటలకీ,— యిక్కడి మనుష్యుల తీరుకీ సహస్రాంతం తేడా కనిపిస్తోంది. కాని, అది, మంచో చెడో మాత్రం తెలీదు.

అక్కడెంతసేపూ, పార్టీలు, పిక్నిక్‌లు, పిక్చర్‌లు — ఎప్పుడూ ఏదో ఒక ప్రోగ్రాం ఉంటూనే ఉంటుంది. ఇక్కడచూస్తే, పెళ్లిళ్లూ, పిల్లలూ, సంసార తాపత్రయం తప్పించి, మరోటి కనిపించదు.

గుమ్మం దిగితే చాలు. ఎవరి నోటినుంచి విన్నా, యివే ప్రశ్నలు ఎదుర్కోవాల్సివస్తోంది.

మనుష్యుల స్వభావాల్లో ఒక్కటే కాదు. అన్నిటిలోనూ భేదమే కనిపిస్తోంది మధుకి

జరిగిన కథ: మధు ఢిల్లీలో ఒక పెద్ద ఉద్యోగి. ఆంధ్రుడు. యింటి వారి అమ్మాయి సుషమ అతనితో చనువుగా ఉంటుంది. ఆమెకు దక్షిణాది వారన్నా, వారి పిండి వంటలన్నా ప్రీతి యెక్కువ. మధుకి ప్రక్కింటి మిసెస్. సింగ్ కుటుంబంతో పరిచయం వృద్ధి చెందుతుంది. తండ్రి దశరథరామయ్య నుంచి ఒకసారి వచ్చి వెళ్లమని ఉత్తర మొస్తుంది. యింటికి వెళ్తూ సుషమను దక్షిణాదినుంచి ఏం కావాలని అడుగుతాడుమధు. ఆమె దక్షిణాదివారి ఆచారాలను, అలవాట్లను విమర్శిస్తూనే కంజీవరం చీరె, ఆవకాయ తెచ్చిపెట్టమంటుంది.


—ఒంటినిండా, ఒంపెడు వస్తువులుతో, ముదురురంగు నేతచీర కట్టుకుని, నుదుట పెద్దబొట్టుతో, వయస్సుకిమించిన పెద్దరికంతో కనిపిస్తోంది తల్లి.

అదే ఢిల్లీలో అయితేనా? తల్లికంటే బాగా పెద్దవాళ్లకూడ, క్రీములు, పౌడర్లతో ముఖాన్నున్న ముడతలు కప్పి, స్లీవ్‌లెస్ జాకిట్లతోటీ, బాబ్డ్ హెయిర్‌తోటీ, ప్రతి నిమిషం, తమ వయస్సుని దాచుకోడానికి ప్రయత్నిస్తూ కనిపిస్తూంటారు.

ప్రతి మాటద్వారా, చేతద్వారా తామెంతో నవనాగరికులం అనిపించుకోడాన్కి వాళ్ల తాపత్రయపడితే, — ''ఏదో మాతరం యిలా వెళ్లిపోవాల్సిందే. పూర్వకాలపువాళ్లం. మాకేం తెలుస్తాయి అవన్నీ?'' అంటూ తమ పెద్దరికాన్ని నిలబెట్టుకోడాన్కి వీళ్ళు చూస్తారు. ఎంత వ్యత్యాసం!!

రెండు పువ్వులు

తల్లి అడుగుతోన్న దానికి సమాధానం చెప్తూ, పరాగ్గా వంటింట్లోకి వస్తోన్న మన వడ్డి ముసలావిడ వారించింది — ''నువ్వెంత దొరబాబువైనా, ఇక్కడున్న నాలుగురోజులూ, చెప్పులతో లోపలకొచ్చేయకు బాబూ! ఇంట్లో యీ పెద్దఘటం ఉన్నన్నాళ్లూ, యిలాటివి మీకు తప్పవు''



కట్టెపుల్లలు సరిగ్గా మండడం లేదనుకుంటూ, గొట్టంతో పొగఊదుతూ, పొయ్యి దగ్గర నానా అవస్థాపడుతూ, ఆప్యాయంగానే ఆంక్ష విధించిందావిడ.

''ఓ! జోళ్లా? మర్చేపోయాను. పరధ్యాన్నంగా లోపలకొచ్చేశా.'' అంటూ నవ్వుతూ గుమ్మంలోనే ఆగిపోయాడు, మధు.

''ఇంతడబ్బు ఖర్చుపెడతారు. అన్నిపాట్లు పడేబదులు, గేస్‌స్టవ్ ఒకటి కొనుక్కో కూడదూ?'' అన్నాడు.

''అవేవో, మా మనవరాలొచ్చాక కొని పెడుదుగానిలే. ఆ సుకుమారాలన్నీ మాకెందుకు? పుట్టుకనుంచి, మాకు అలవాటుపడి పోయినవివి.'' అంటూ కొట్టిపారేసిందావిడ— ఒక్కమాటతో.

పొయ్యి సరిచేయడంలో, నెత్తిమీదముసుగు జారిపోయి, ఆవిడ వీపంతా అనాచ్ఛాదితంగా ఉంది. చిన్నప్పుడు, ఎన్నోసార్లు ఆవిడను అలా చూసినప్పటికీ, చాలాకాలానికి మళ్లీ, ఆవిడను అలా చూసేసరికి, ఎందుకో, మధుకి యీసారి ఎంతో ఎబ్బెట్టుగా అనిపించింది.

చటుక్కున సుషమన్న మాటలు గుర్తుకొచ్చాయి.

—''నేనిలా అడిగానని ఏమీ అనుకోవద్దూ. మీ సౌత్‌లో ఆడవాళ్లు జాకిట్లు కట్టుకోరట, నిజమేనా?''-అంది ఒకసారి ఏదో మాటల్లో. ఎంతో అడగరాని విషయం అడుగుతోన్నట్టుగా, సభ్యతా, సంస్కారం తెలీని, అడివి మనుష్యుల గురించి అడుగుతోన్నట్టుగా, అతనెక్కడ ఏమైనా అనుకుంటాడోనన్న భయంతో, దడుస్తూ, దడుస్తూ, సంకోచిస్తూనే అడిగింది.

సుషమ అలాఅడిగే అడగ్గానే, మధుకి వెంటనే వాళ్లబామ్మ జ్ఞాపకం వచ్చింది. మధ్యాహ్నంవేళల్లో ఆవిడ బియ్యం ఏరుతోన్నప్పుడు, పప్పులూ, ఉప్పులూ బాగుచేస్తోన్నప్పుడూ, మధు చిన్నపిల్లాడప్పుడు, వెనకాలే వెళ్లి, వీపుమీదపడి, రెండుచేతులతో ఆవిడ మెడను చుట్టేసి ఉయ్యాలూగేవాడు. క్షణకాలం అవన్నీ గుర్తుకొచ్చాయి.

మధు ముఖం ఎర్రబడడం చూసి, సుషమ కంగారుపడింది. ''సారీ మరోలా అనుకోవద్దు. అందరూ అనుకుంటూంటే అడిగానంతే'' అంది.

ఆ అమ్మాయి గాభరాపడ్డం చూసేసరికి, ఆమెయందు జాలి, అలాంటి మూఢాచారాలతో జీవిస్తోన్న మనవాళ్లయందు తెలీని కసితో క్షణం మౌనంగా ఉండిపోయాడు మధు.

తర్వాత నెమ్మదిగా అన్నాడు.

''ఈ రోజుల్లో అదేం లేదనుకో-పూర్వపు రోజుల్లో, భర్తలుపోయిన స్త్రీలు జాకిట్లు కట్టుకునేవారుకారట. ఒకరకం పనిచేసే జాతి

(42వ పేజీ చూడండి)



Interpub/BB/48/74 tel
మరపురాని క్షణాలు!
మీరెలా ఉండాలను
కుంటారో బిన్నికి తెలుసు
BB
మీ అభిష్టానికి
అనుకూలంగా మీ
పనులలో తోడ్పడే
ఉత్తేజపూరితమైన
రకరకాల టెరీన్
బ్లెండ్లను బిన్నీ
సమర్పిస్తోంది. ముఖ్యంగా
మరపురాని మధుర
క్షణాలకు అనువైనది.
బిన్నీ
TERENE ® బ్లెండ్స్
® ఇది కేఫ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్క్
మేము చాలా మారి పోయినాము-మీ లాగానే
మీరెలా ఉండాలను !

ప్రశ్నావళి

— కె. రామలక్ష్మి

ఎ. బి. హెచ్. — ఈమని.

జీవితంలో అత్యంత ప్రియమైన వస్తువేది?

స్వీట్ సెల్ఫ్ !

మనిషి కర్తవ్యం ఏమిటి ?

ఎదుటివాడి కాళ్ళకి అడ్డంపడకుండా తన ప్రయాణం సాగించడమే.

కె. ఏ. కె. ఆర్. కె. జె. కె. ఎఫ్. — మల్కాపురం.

అక్కయ్యా మీ నిజమైన హాబీలు ఏమిటి ?

నిజంచెప్తే నమ్మరు కదా ! హాయిగా బట్టలు పుతికి సొపుగా ఆరవేయడం, ఇల్లు సర్దడం, మా టుంపుని తిప్పడం, పిల్లల్ని సాధించడం కావలసినవన్నీ తినద్దొంటారు కనుక తినడం, ఎకౌంటు రాయడం, డబ్బయిపోయిందని ఢీలా పడ్డం. చెత్తా కాని నవలలన్నీ చదవడం,...కుట్లూ పంటా తప్పించి ఏపనైనా సరదాగా చేయడం, పనిమనిషికి ఆదివారంసెలవిచ్చి ఆపూట అంట్లు తోమడం, మధ్యలో కొంచెం తీరిక చిక్కితే రాయడం... ఇవీ నా సరదాలు.

చచ్చు ప్రశ్నలు అచ్చువేస్తారా ?

అప్పుడప్పుడు !

మీరు దేన్ని ఎక్కువగా ప్రేమిస్తారు?

బాతా కానీ

కె. ఎస్. — వెంకటగిరి.

ఈనాడు కొందరు మగధీరులు ప్రేమ ప్రేమంటూ అమ్మాయితో తిరిగి ఆ తరవాత కిమ్మనకుండా వుంటారు వీరికి ప్రేమంటే అసలు అర్థం తెలీదనుకుంటాను.

అమ్మాయిలకి తెలిస్తే కదా—అబ్బాయిలకి తెలియడానికి ? ప్రేమంటే సినిమాల్లోలాగా డ్యూయెట్లు పాడుతూ అష్టవంకర్లుపోతూ పరుగుపందేలూ, దొర్లుపందేలూ—కాదని— మీకూ తెలియాలంటాను.

ఎమ్. ఎమ్. పి. - విశాఖపట్నం.

మీ క్వాలిఫికేషను దయచేసి చెప్పకలరా ?

ఫిమేల్. మేరీడ్. త్రీడాటర్స్. ఇండియన్. హిందు చాలా. జాతకచక్రం పంపమంటారా ?! లేక ఇవి క్వాలిఫికేషన్సు కావా ?

ఎం. డి. హెచ్. — విశాఖపట్నం.

మీ రిచ్చే సమాధానాలు చదువుతుంటే మిమ్మల్నొందుకో చూడాలనిపిస్తుంది. నన్నేం చేయమంటారు?

అందాకా ఆంజనేయ దండకం కంఠస్థంచేయి తమ్ముడూ—చెప్పా చెయ్యకుండాపోపూట మీ వూర్లో వెలుస్తాను !

డి. ఎమ్. ఎమ్. ఆర్. — హైదరాబాదు.

స్త్రీకి ఏముండాలి ?

నాలుక వుండాలి. దానికి పదునువుండాలి, కళ్ళెం వుండాలి.

ఎస్. వి. ఎస్. బొంబాయి.

ఆడవాళ్ళకి అసూయ ఎక్కువ. బుర్ర తక్కువ అని చాలామంది ఆడవాళ్ళను స్టాటిస్టికల్ స్టడీ చేసిన తర్వాత తెలుసుకున్నాను.

మీరింకా డాక్టరేటు పెట్టుకోలేదేం ? !

నుడుగులో ఉన్న కప్ప అదే మహాసముద్రం అనుకుంటుందిట ! మీకు తెలిసినంతమందే ఆడవాళ్ళు అనుకోకండి . . . మీ లెక్కలకి ఎందర్ని పరిశోధించారు ? ఏ ఏ తరగతులవారిని ప్రశ్నించారు ? పెళ్లయినవారినా ? కాని వారినా ? ఉద్యోగిస్తులనా? ఇంటి పట్టున ఉండే ఆడవారినా ? ఈ ప్రశ్నలన్నీ కనీసం మీరు మీరేనా వేసుకున్నారా ? !

సి.ఎల్. కె. ఉప్పలపాడు.

ఈ సమాజంలో ఉన్న కుళ్ళు, కుట్ర అన్యాయం ఎలా తొలగాలి ? దాన్ని సంస్కరించేదెలా ?

సమాజం అంటే అదేదో చెంబో తప్పేలాపో అనుకుంటే— శుభ్రంగా తోమి పారేయవచ్చు కాని అది మనమేసే కర్మ ! మనని మనం సంస్కరించుకుంటే సమాజం సంస్కరించబడుతుంది.

ఎస్. ఎస్. ఆర్. విశాఖపట్నం.

ప్రేమలేఖ రాసి 'సరదాగా రాశాను' అనేవారిని ఎలా అర్థం చేసుకోవాలి ?

అర్థం కూడా చేసుకోవడం ఎందుకు ? అలాగా అని చింపి ముఖాన వేసి రాక !

సి. ఎస్. నిడిగట్లు.

మీరు విధిని నమ్మతారా ? ఎందుచేత ?

ఆ నమ్ముతాను. ఉదయానికి తెలియనిది మధ్యాహ్నానికి తెలిసిపోతుంది. కనుక !.

కె. ఆర్. సునిత పరకాల.

'అమ్మ' ఎవరు ? (బిడ్డెక్కమూడి)

నాకు తెలియదు !

టి. డి. జి. వి. ఆర్ హెచ్; ఏ. కె. కె. ఎస్. ఎ. వి. కరీంనగరు.

పాఠకులకు మీరు రాజకీయ నాటికి జవాబులు యివ్వవలెనుగాని అన్నంతేని ప్రశ్నలకు జవాబులివ్వడం బాగులేదు . . . నేను ప్రేమించిన అమ్మాయిని నా స్నేహితుడు ప్రేమించాడంటే మీరిచ్చిన జవాబు హేళనగా ఉంది. అదే ఆమె గారైతే జవాబు వేరుగా ఉండేది.

నాకంత ఓపిక లేదయ్యాలారా ! పో కడివెడు కన్నీళ్లు కార్చి— చివరికి ప్రేమించిన స్త్రీని మరిచిపో అంటూ పెద్ద వేదాంత బోధన నేను— చెయ్యలేను— నేను చాలా ప్రాక్టికల్ మనిషిని. అలాగే ఆలోచిస్తాను . . . ఇక, కాకి పిల్ల కాకికి ముద్దన్నట్లు— ఎవరు వేసిన ప్రశ్న వారికి బాగుంటుంది. మధ్య మీ అభ్యంతరం ఏమిటి? !

బంగారు కలలు

యద్దనపూడి సులోచనారాణి

(గత సంచిక తరువాయి)

'అవును. మీరు ఏమీ అనుకోనంటే ఒక్క మాట అడుగుతాను.'

'చెప్పండి.'

'రవితో మీ వివాహం ఆగిపోయిందని విన్నాను. నిజమేనా ?'

ఈ మాట వినగానే జ్యోతి నిటారుగా అయింది.

'మీ కెవరు చెప్పారు ?'

'అది నిజమేనా జ్యోతీ ! దానికి కారణం అతను ఒక అమ్మాయికి అండగా నిలబడటమే అయితే — ఆ నిర్భాగ్యురాలిని నేనే అని చెప్పుకోటానికి వచ్చాను.'

'ఎవరూ!నువ్వా! నువ్వు? ఆ సరోజవి నువ్వా?'

జ్యోతి నమ్మలేనట్టు చూస్తూ, చటుక్కున లేచి నిలబడింది.

సరోజ కూడా లేచింది. జ్యోతి చేతిని తన చేతుల్లోకి తీసుకుంటూ అర్ధిస్తున్నట్టుగా అంది.

'జీవితంలో అడగడుగునా, ఎదురు దెబ్బలు తిని, చావలేక బ్రతుకుతున్న నాకు, నా దురదృష్టానికి ప్రతిరూపంగా పుట్టిన నా పాపకి చేయూత నివ్వటం మీకు నచ్చకపోతే –'

జ్యోతి చప్పున చెయ్యి విదిలించేసుకుంది. కంపరంగా చూస్తూ,

'ఏమిటీ ! నీకు ఒక బిడ్డ కూడానా ! ఛి—ఛీ ! ఏ మొహం పెట్టుకుని నాతో చెప్పటానికి వచ్చావు?' అంది.

'ఆవేశపడకు జ్యోతీ ! రవికీ—నాకూ మధ్య వున్న సంబంధం అన్నా చెల్లెళ్ల మధ్య వుండే ఆత్మీయత మాత్రమే ! జరిగినదంతా చెబుతాను. దయ యుంచి విను !' ప్రాధేయ పడుతున్నట్టుగా చూసింది.

'ఈ మాటలు చెప్పిరమ్మని రవే పంపాడా నిన్ను ?' జ్యోతి ఆవేశంతో, ఈర్ష్యతో కన్నుమంటూ తీక్షణంగా అడిగింది.

సరోజ కళ్లలో బాధ రెపరెపలాడింది. తమాయించుకుంటూ అంది. 'నువ్వు చదువుకున్నదానివి! సంస్కారంగల దానివి ! రవిని నువ్వు నిజంగా ప్రేమిస్తే అతని మనసు ఎలాంటిదో నువ్వు ఈపాటికే గ్రహించివుండాలి !'

జ్యోతి కళ్లలో చివ్వున నీళ్లు తిరిగాయి ! చప్పున ముఖం తిప్పుకుంది.

'నాకారణంగా మీమధ్య స్పర్థ రావడం నేను భరించలేకుండా వున్నాను. అతను నా విషయం పట్టించుకోడం నీ కిష్టం లేకపోతే, నా బిడ్డని తీసుకుని నేను మీకు దూరంగా వెళ్లిపోతాను ! అతన్ని మాత్రం అపార్థం చేసుకోకు జ్యోతీ ! నీ జీవితం వేదనగా మార్చుకోకు. ఒక్క నిముషం ఇలా కూర్చో ! కాస్త కోపం నిగ్రహించుకుని నేను చెప్పేది విను !'

'ఏమిటి నువ్వు చెప్పేది ?' సింహగర్జనలా వెనకనుంచి వినిపించింది. అప్పుడే అక్కడకు వచ్చిన రాజారావుగారు సరోజని చూడగానే అగ్గిమీద గుగ్గిలం అయారు.

సరోజ ఆయనవైపు తిరిగింది. ఆశగా చూస్తూ, 'బాబుగారూ—' అంటూ ఏదో చెప్ప బోయింది.

'ఎందుకు వచ్చావిక్కడికి ? ఎవరిని అడిగి ఈ యింట్లో కాలు పెట్టావు ?'

'డాడీ !' ఆయన తీవ్ర ధోరణికి బెదిరిపోతూ పిలిచింది జ్యోతి.

ఆయన రౌద్రమూర్తిలా సరోజ దగ్గరకి వస్తూ అన్నారు. 'నడు ! తక్షణం బైటకి నడు! నీ నంగనాచి కబుర్లు నాదగ్గర చెప్పకు ! నీ కల్లబొల్లి ఏడుపులకి కరిగిపోయే అమాయకులం కాదు!'

'మీరు తొందరపడుతున్నారు.' సరోజ ధైర్యం, శక్తి కూడదీసుకుంటూ అంది.

'షటప్ ! రవి నిన్ను వుంచుకున్నమాట అబద్ధమా ? నువ్వు కాపురం వదిలేసి వచ్చిన మాట అబద్ధమా ? మీ యిద్దరికీ పుట్టిన బిడ్డ కాన్వెంట్‌లో పెరుగుతున్న మాట అబద్ధమా ? ఏది అబద్ధం ? నీ నాటకం నాదగ్గర సాగదు ! గెటవుట్ ! సింహాచలం ! సింహాచలం !' ఆయన అరిచారు.

'క్షమించండి ! మీకు అంత శ్రమ వద్దు.' సరోజ కళ్లనీళ్లు నిగ్రహించుకోటానికి వ్యర్థ ప్రయత్నం చేస్తూ వెళ్లిపోయింది.

'డాడీ ! ఏమిటీ మీ అర్థంలేని ఆవేశం ? ఏం చెప్పేదో వింటే ఏమౌతుంది ?' అంది జ్యోతి.

'నీకేం తెలుసునమ్మా ! యిలాంటి బజారు రకాలని యింటికి రానిస్తే మన పరువుకూడా వీధి కెక్కుతుంది ! సమయానికి నేను యింట్లో వున్నాను కాబట్టి సరిపోయింది ! లేకపోతే ఏదో కథ అల్లి నీకు చెప్పివుండేదే !' అన్నారాయన తీవ్రంగా.

45

బేబీ ఉమ టీచరుతో కలిసి బోనులో నిలబడి వుంది. అమాయకమైన ఆ ముఖం అక్కడ కూర్చున్న అందరినీ ఆశ్చర్యంగా, పరికించసాగింది ! దూరంగా కూర్చున్నవారిలో, మొదటి వరసలో, రవి కనిపించగానే ఉమ ముఖం వికసించింది ! యిక్కడ మా డాడీ కూడా వున్నాడు. యింక నా కెందుకు భయం అన్నట్టు ఠీవిగా నిలబడింది.

అడ్వకేట్ బోను దగ్గరకి వచ్చి టీచర్‌ని క్రాస్ ఎగ్జామినేషన్ ప్రారంభించాడు.

'టీచర్ ! ఈ బేబీ మీ కాన్వెంట్‌లో చదువుతోందా ?'

'అవును !'

'ఈ అమ్మాయికి తలితండ్రు లెవరో తెలుసా మీకు ?'

'తెలియదు. రవిగారు చేర్పించారు. ఆయనే గార్డియన్‌గా సంతకం చేసారు.'

'అలాగా ! ఈ అమ్మాయికి నెల నెలా అయే ఖర్చు ?'

'ఆయనే పంపిస్తున్నారు.'

'పంపిస్తున్నారు అంటున్నారు. స్వయంగా వచ్చి యివ్వటం లేదా ?'

'ఉహు. మనియార్డర్ చేస్తారు.'

లాయరుగారు బేబీని పలకరించారు.

'బేబీ ! నీ పేరేమిటమ్మా !'

'ఉమ అండీ !'

'అలాగా ! నువ్వు వేసుకున్న యీ గౌను ఎంత బాగుంది ! ఎవరు కొనిపెట్టారు యిది ?'

'మా డాడీ కొనిపెట్టారు.'

'గుడ్ ! మీ డాడీ ఎవరో చెప్పగలవా ?'

'అరుగో ! అక్కడ కూర్చోలేదూ ! తెల్లటి బట్టలు వేసుకుని ? ఆయనే ! గుడ్ మార్నింగ్

జరిగిన కథ: 15 రవి, వేణు పురుషోత్తంగారి కుమారులు. సరోజ,డాక్టర్ ప్రసాద్‌లు కూడా పురుషోత్తంగారివద్ద పెరిగారు. పురుషోత్తంగారి చిన్ననాటి స్నేహితుడు రాజారావుగారి సాయంతో ఫ్రూట్ కానింగ్ ఇండస్ట్రీ స్థాపిస్తాడు.రవి. ప్రేమించిన శేషగిరిచే మోసగింపబడి ఆత్మహత్యకు పూనుకున్న సరోజ ఎలా క్లబ్‌డాన్సర్‌గా మారిందీ రవికి చెప్తుంది. జైలునుంచి విడుదలయిన శేషగిరి సరోజ సంపాదనంతా కాజేసాడని రవిని నిందిస్తాడు. సరోజ 'నర్స్' అవుతుంది. చిదంబరం ఎత్తుగడతో రాధ వేణుల వివాహం జరిపిస్తాడు రవి. శేషగిరి నాటిన విషబీజంతో రాజారావుగారు నిశ్చయించిన సంబంధాన్ని జ్యోతి రవిని వారికి పరిచయం చేసి చెడగొడుతుంది. రవి ఫ్యాక్టరీ బాధ్యత చిదంబరానికి అప్పగించి సింగపూర్ వెళతాడు. రవితో వివాహానికి రాజారావుగారు అంగీకరించకపోవటంతో క్షోభ చెందుతుంది జ్యోతి. శేషగిరి సరోజను వేధిస్తుంటాడు. రవి జీతాలిమ్మని డబ్బు ఇచ్చినా చిదంబరం జీతాలు ఇవ్వకపోవటంతో కార్మికులు సమ్మె ప్రారంభించారు. చిదంబరం వేణుల దుర్బుద్ధి తెలుసుకున్న రవి వారిని ఇంట్లోంచి వెళ్లగొడతాడు. వేణు రవి మీద దావా వేశాడు. శేషగిరి రవికి వ్యతిరేకంగా సాక్ష్యం చెపుతాడు. సరోజ జ్యోతితో మాట్లాడాలని వస్తుంది.

డాడీ!' ఉమ గొంతెత్తి తండ్రిని పలకరించింది.

'గుడ్ మార్నింగ్ ఉమా!' అన్నాడు రవి.

'దట్సాల్ యువరానర్!' అన్నాడు లాయరు గారు జడ్జీగారి వైపు చూస్తూ. కోర్టు ముగిసింది.

జనంతోపాటు లేచి రవి యివతలకి వచ్చాడు.

ఉమ అతని దగ్గరకు పరుగెత్తుకు వచ్చింది.

'డాడీ!'

రవి ఉమని ఎత్తుకుని ముద్దు పెట్టుకుని దించాడు. దూరంగా నిలబడిన జ్యోతి యిది చూసి క్రుంగి పోయినట్టు అవటం అతను గమనించలేదు.

'స్కూలుకి వెళ్ళు ఉమా! నేను సాయంత్రం వస్తాను.' అన్నాడు రవి.

'నాకు బొమ్మలు తెచ్చిపెట్టటం మర్చి పోవుగా!'

'ఉహూ.' వాగ్దానం చేసాడు.

టీచర్‌తో కలిసి ఉమ వెళ్ళిపోయింది.

రవి పరధ్యాసగా ఒక్కక్షణం అక్కడే నిలబడ్డాడు. ఇంతలో అతని పక్కనుంచి, తల వంచుకుని, జ్యోతి పరుగులాటి నడకతో గబగబా వెళ్ళిపోతూ కనిపించింది. రవి ఉలిక్కిపడ్డాడు.

'జ్యోతీ!' వెన్నంటే వచ్చాడు.

జ్యోతి అడుగుల వేగం హెచ్చింది! కన్నీరు ఆపుకోటానికి పెదవి కొరుకుతూ విశ్వప్రయత్నం చేస్తోంది.

'జ్యోతీ! నువ్వు కోర్టుకి వచ్చావా? ఎప్పుడు? నేను చూడనేలేదు.' అతను ఆదుర్దాగా అడిగాడు.

'మీరిప్పుడు నన్ను చూడగలిగిన స్థితిలో లేరని నాకు తెలుసు!'

'నువ్వు యిక్కడికి ఎందుకు వచ్చావు జ్యోతీ!' బాధగా అడిగాడతను.

'ఎందుకా! మీ ప్రయోజకత్వం ఏమిటో చెవులారా విని, కళ్ళారా చూసి సంతోషిద్దామని!'

డ్రైవర్ కారు లాక్‌చేసి టీ తాగటానికి వెళ్ళటంతో, జ్యోతి తప్పనిసరిగా అక్కడ నిలబడాల్సి వచ్చింది.

'నువ్వు విన్నదంతా నిజమేనని నమ్ముతున్నావా?' అడగలేక అడిగాడతను.

'అబ్బే లేదు! ఒట్టి అబద్ధం అనుకుంటున్నాను! స్వయంగా ఆవిడ కట్టుకున్న భర్త వచ్చి తన భార్యకూ మీకూ సంబంధం వుందని ఒప్పుకున్న తర్వాతకూడా, నన్నెందుకు ఇంకా మభ్యపెట్టాలని చూస్తున్నారు మీరు! మీ కన్నబిడ్డ కాకపోతే ఆ పసిబిడ్డ అంత ప్రేమగా, చనువుగా, 'డాడీ' అని పిలుస్తుందా! మీరు అంత ఆత్మీయంగా పలుకుతారా?'

'జ్యోతీ! ప్లీజ్! నేను వ్రాసిన వుత్తరం చూసి అర్థం చేసుకుంటావనుకున్నాను! ఎంతో ఆశతో తిరిగివచ్చాను!'

'చాలించండి మీ అమాయకత్వం! పాపం! నటనతో నన్ను మోసం చేద్దామనుకున్నారు! మీరు ఫాక్టరీ వంకతో పెళ్ళి ఎందుకు వాయిదా వేసారో నాకిప్పుడు అర్థమైంది! ఆ గడువులో మీ గతం నాశనం చేసుకుందామనుకున్నారు! కానీ సాధ్యంగాలేదు. మీ దురదృష్టమో, నా అదృష్టమో అది బైటపడింది! ఛి-ఛీ! మీలాటి మగవాడు కలలోకూడా, ఏ ఆడపిల్ల జీవితంలోకీ రాకూడదు!'

'జ్యోతీ! నువ్వు చాలా ఆవేశంలో వున్నావు! యిప్పుడు నేనేం చెప్పినా నీకు అర్థం గాదు!'

'సరే! నా ఆవేశం తగ్గించుకుంటాను! వాళ్ళందరూ చెప్పిన మాటలు అబద్ధం అని నమ్మతాను! కానీ — ఇదంతా అబద్ధం అని, ఆ రోజీకి, మీకూ ఎలాటి సంబంధమూ లేదని, ఆ పాప మీకు పుట్టలేదని, ఆమెని వచ్చి కోర్టులో, నలుగురి ఎదుటా, భగవద్గీత మీద ప్రమాణం చేసి చెప్పమనండి!'

'జ్యోతీ!' అతను అప్రతిభుడైనట్టు చూసాడు.

'ఏం? అసంభవమా అది?'

'కాదు. సరోజ గతంతో నాకు సంబంధం లేకపోయినా, భవిష్యత్తుతో వుంది! ఇదంతా బైటకి వచ్చి అల్లరి అయితే సరోజ బ్రతకదు!'

జ్యోతి అతన్ని నిరసనగా చూసింది! ఆ కళ్ళు దెబ్బ తిన్న తాచులా వున్నాయి.

'హు! పాపం! ఎంత బాధ! నేను చెప్పిన దానికి మీరు ఒప్పుకోరని నాకు ముందే తెలుసు! సరే! మీ సరోజని బ్రతికించుకోండి!' జ్యోతి అంటుండగానే ఇంతలో డ్రైవర్ రానేవచ్చాడు. జ్యోతి విసురుగా, తలుపు తెరిచి లోపల కూర్చుంది. తలుపు మీద చెయి వేసి గట్టిగా ఆపాడు రవి. అతని చూపులు అర్థిస్తున్నట్టుగా వున్నాయి. 'జ్యోతి! ప్లీజ్! యిప్పటికే యీ నిందలతో, నిష్ఠూరాలతో నా మనసు తూట్లు పడిపోయింది! నన్ను నువ్వు కూడా బాధ పెట్టకు!' అన్నాడు.

'మీరు బాధపడితే ఆదరించి, ఓదార్చేటందుకు, ఆవిడ వుందిగా! వెళ్ళండి! మనశ్శాంతి కావాల్సినంత దొరుకుతుంది!' జ్యోతి రవి చేతిలో నుంచి డోర్ లాగి గట్టిగా, శబ్దం అయేలా వేసి, 'పోనీ డ్రైవర్' అంది.

కారు స్టార్ట్ అయి వెళ్ళిపోయింది.

రవి మ్రాన్పడిపోయినట్టుగా నిలబడిపోయాడు.



46

ప్రసాద్ క్లినిక్‌లో సరోజ రోగులకి మందు తాగిస్తోంది. ఇంతలో రవి అక్కడకు వచ్చాడు.

'సరోజా!' అని పిలిచాడు. అతని ముఖం చాలా అలసటగా, వేదనామయంగా వుంది.

సరోజ అతన్ని చూడగానే అయిష్టంగా ముఖం తిప్పుకుంది. జవాబు చెప్పలేదు. అతని పిలుపే విననట్టుగా, తన పని తాను చూసుకోసాగింది.

'సరోజా! నిన్నే! ఒక్క క్షణం యిలా వస్తావా? నీతో మాట్లాడాలి.'

రవి రెండోసారి పిల్చాడు.

సరోజ చేతిలో వున్న మందులు పక్కన టేబిల్‌మీద పెట్టి అతని దగ్గరకి వచ్చింది. ముఖం సీరియస్‌గా వుంది.

'సరోజా—' అతనేదో చెప్పబోయాడు.

'మీకూ నాకూ మధ్య మాటలేవీ లేవు. దయ చేసి యిక్కడనుంచి వెళ్ళండి. ఇంకెప్పుడూ యిక్కడికి రావద్దు!' సరోజ నిశ్చలంగా, ఖచ్చితంగా చెబుతున్న యీ మాటలు వినగానే రవి దిమ్మెర పోయినట్టు చూసాడు. క్షణంసేపు నోట మాట రానివాడిలా నిలబడిపోయాడు.

'మీకో నమస్కారం! మీరు నిజంగా నా మేలు కోరేవారే అయితే యింకెన్నడూ నాకు కనిపించకండి! వెళ్ళిపొండి.'

'సరోజా! ఈ మాటలు అంటున్నది నువ్వేనా?' అతను దిగ్భ్రాంతిగా చూసాడు.

'అవును. నేనే! ఈ మాటలు నేను ఎప్పుడో చెప్పాల్సింది!'

'ఎందుకని? యిప్పుడేమైందని?'

'ఏమైందా? మీ అర్థంలేని మంచితనంతో నన్ను వేధిస్తున్నారు! నలుగురిలో నన్ను తలెత్తుకో నివ్వకుండా చేస్తున్నారు! రవీ! నేను జీవితంలో ఎన్నో దెబ్బలుతిన్నాను! యిక్కడ ఈ వృత్తిలో కాస్త ప్రశాంతంగా వుంటున్నాను. ఈ ప్రశాంతత నాకు దక్కనివ్వమని, నాజోలికి రావద్దని, నాగురించి పట్టించుకోవద్దని మిమ్మల్ని మరీ మరీ ప్రార్థిస్తున్నాను! దయయుంచి నా మాటమీద గౌరవం వుంటే మీరు యిక యీ ఛాయలకికూడా రావద్దు! ఉమ సంగతికూడా మీరు పట్టించుకోవద్దు! మమ్మల్ని మాదారిన వదిలేసేయండి! వెళ్ళండి!' అంటూ రెండు చేతులూ జోడించింది.

'నీ కంత బాధ వద్దు సరోజా! వెళ్ళిపోతాను! నేను వెళ్ళిపోవటమే నీకు మనశ్శాంతి అయితే అలాగే వెళ్ళిపోతాను.' రవి చివ్వున వెనక్కు తిరిగి వెళ్ళిపోయాడు.

సరోజ మందులు తీసుకునే గదిలోకి వెళ్ళింది. మనసుని తూట్లు పొడుస్తున్న ఆ బాధని యిక భరించలేనట్టుగా, వెక్కి వెక్కి ఏడుస్తూ, నోటికి చెయి అడ్డు పెట్టుకుని, ఏడుపు నిగ్రహించుకోటానికి విశ్వ ప్రయత్నం చేయసాగింది. రోగులని పరీక్ష చేస్తూ, యీ మాటలు విన్న ప్రసాద్ లేచి సరోజ వెనకే లోపలకి వచ్చాడు. అతన్ని చూడగానే సరోజ చప్పున కళ్ళు తుడుచుకుని, అల్మైరా వైపు తిరిగి అక్కడ మందులు సర్దసాగింది.

'సరోజా! ఏమిటిది? నీ కేమైనా మతి పోయిందా? రవితో ఎందు కలా మాట్లాడావు?' అన్నాడు.

సరోజ సమాధానం చెప్పలేకపోయింది.

'అతను ఎంత బాధతో తిరిగి వెళ్ళాడో తెలుసా? నువ్వు చేసిన పని నాకేం నచ్చలేదు.' మందలింపుగా చూసాడు.

'మీకేం తెలియదు డాక్టర్!' ఏడుపు దిగమింగుతూ అంది.

'ఏం తెలిసినా తెలియకపోయినా రవి నీ క్షేమం కోరే వ్యక్తి అని మాత్రం నాకు బాగా తెలుసు.'

'అందుకే — నేను కూడా అతని క్షేమం గోరే యిక్కడకి రావద్దన్నాను! నా మూలంగా అతని జీవితంలో చిచ్చు రేగింది. స్వంత తమ్ముడు కోర్టుకి లాగాడు. పరువు, మర్యాద రచ్చ కెక్కినాయి. ప్రేమించి పెళ్ళి చేసుకుందాం అనుకున్న అమ్మాయి మనసు విరిగి దూరం అయింది! ఇదంతా చూస్తూ, నాకేం పట్టనట్టు వూరుకోమంటారా? నావల్ల కావటం లేదు డాక్టర్! నావల్ల కావటం లేదు! అందుకే అతన్ని దూరంగా వుండమని హెచ్చరించాను! ఇది నేను చేసిన తప్పంటారా డాక్టర్? మీరు చెప్పండి.'

'లేదు సరోజా! లేదు! నిజం ఎప్పటికైనా బైటకు రాక మానదు! నీ మంచితనం ఒకనాటికైనా వాళ్ళకి తప్పకుండా అర్థమౌతుంది! నువ్వు ధైర్యంగా వుండు. టేకిట్ యీజీ!' అతను అనునయంగా అంటూ ధైర్యం చెప్పాడు.

47

రవి యింట్లో —

ముందు గదిలో — రవి — లాయరుగారైన భానుమూర్తి కూర్చుని వున్నారు.

వాళ్ళిద్దరి ముఖాలూ చూస్తే — చాలా సేపటి నుంచి అక్కడ కూర్చుని, దేనికోసమో తర్క వితర్కాలు జరుపుకుంటున్నట్టుగా వుంది.

లాయరుగారు చాలా చిరాకుగా వున్నారు.

ఆయన చివరకి విసిగిపోయినట్టుగా, సోఫాలో నుంచి లేస్తూ,

'నేను చెప్పవలసినదంతా మీకు చెప్పాను. ఆ తర్వాత యిక మీ యిష్టం! ఆ అమ్మాయి కోర్టుకి వచ్చి, శేషగిరి అసలు స్వరూపం బైట పెట్టకపోతే మనం యీ కేసు ఓడిపోవటం ఖాయం! మనకున్న ఒకే ఒక బలమైన సాక్ష్యం సరోజ! ఆమెని మీరు కోర్టుకి రానివ్వను అంటే యిక ఎవ్వరూ చేయగలిగిందేమీ లేదు! ఆఖరిసారిగా మీ క్షేమం కోరినవాడిగా మళ్ళీ చెబుతున్నాను! యింకొక్కసారి ఆలోచించుకోండి! ఆ అమ్మాయి కోర్టుకి వచ్చి సాక్ష్యం చెప్పేలా చూడండి!'

రవి తల అడ్డంగా తిప్పాడు.

'అది అసంభవం భానుమూర్తిగారూ! సరోజని కోర్టుకి పిలిపించేకంటే ఈ దావా ఓడిపోవటానికే నేను సిద్ధంగా వున్నానని యిందాకే చెప్పాను. ఇందులో ఆలోచించాల్సిందేమీ లేదు! ఆ మాటకి యిక తిరుగు లేదు.'

'అయితే చేతులారా అంత ఆస్తిని వదులుకుంటారా?'

రవి ముఖం మ్లానమైంది.

'దురదృష్టం ఎదురయినప్పుడు మనం చేయగలిగిందేమీ లేదు.'

'ఏమిటండీ యిది! సరోజ మీకు తోబుట్టువులాటిది అన్నారు. ఆమెకీ మీకూ ఎలాటి అక్రమ సంబంధం లేదని మీరే అంటున్నారు. అలాటప్పుడు ఆమె కోర్టుకి వస్తే ఏమౌతుంది?'

'ఆ అమ్మాయి జీవితంలో ఎన్నో ఎదురు దెబ్బలు తింది! ఆ పాత గాయాలన్నీ రేపి చిత్రహింస చేయటం నా కిష్టం లేదు!'



బొంబాయిలో స్వామి హరిదాస్ సంగీత నృత్య సమ్మేళనంలో పాల్గొని ఢిల్లీ వచ్చిన రాజా, రాధారెడ్డి. ఈ దంపతులు గత సంవత్సరం అమెరికా, మారిషస్, కువాయిట్‌లలో పర్యటించి నృత్య ప్రదర్శనలు యిచ్చారు. ఈ యేడు ఐరోపా దేశాలలో పర్యటిస్తారు.

'అందుకని బంగారంలాటి మీ భవిష్యత్తు బూడిద చేసుకుంటానంటారా? నా కిది ఏమాత్రం నచ్చలేదు!'

రవి మౌనంగా వుండిపోయాడు.

'సరే! యిక యీ కేసు మీద మీరేం ఆశ పెట్టుకోకండి! మనం ఓడిపోయినట్టే! యింత వరకూ నేను చేపట్టిన ఏ కేసూ ఓడిపోలేదు! యిందులో యింత కుంభకోణం వుందని తెలిస్తే అసలు ఒప్పుకునేవాడినే కాదు! వస్తాను!' ఆయన చరచరా వెళ్ళిపోయాడు.

రవి దీర్ఘంగా నిట్టూర్చాడు!

హఠాత్తుగా అతని జీవితం అంతా సమస్యల మయం అయిపోయింది! సరోజ ఉనికి ఎంత రహస్యంగా వుంచాలని అనుకున్నాడో, చిదంబరం పుణ్యమా అని అంత రచ్చకెక్కిపోయింది! అతను శరీరంలో అణువణువూ కూడదీసుకుని ఈ పెను గాలిని ఎదుర్కోటానికి ప్రయత్నిస్తున్నాడు!

సరోజ వచ్చి సాక్ష్యం చెప్పకపోతే కేసు ఓడిపోవటం ఖాయం అన్న సంగతి అతను మొదటే వూహించాడు! అక్షరాలా అదే జరిగింది!

లాయరుగారు వెళ్ళిపోగానే, అతను లేచి లోపల గదిలోకి వచ్చాడు! అతనిలో నవనాడులూ కృంగిపోతున్నట్టుగా వుంది! ఒక్కనిమిషం టేబిల్ దగ్గర చేతుల్లో తల దించుకుని, నిస్సహాయంగా

కూర్చున్నాడు! ఎవరేమనుకున్నా, ఏమన్నా, అతనికి కించిత్తుకూడా బాధలేదు! కానీ జ్యోతి! జ్యోతి తృణీకారం అతను భరించలేకుండా వున్నాడు! జ్యోతి మాటలు అతని హృదయాన్ని తూట్లు తూట్లుగా పొడుస్తున్నాయి! అవి గుర్తుకువస్తే భరించటం అతని వశం కావటంలేదు!

48

మనోరమ బార్‌లో రాత్రి 10 గంటలు సూచిస్తూ గడియారం గంటలు కొట్టింది! రవి టేబిల్ దగ్గర కూర్చుని, సీసాలోనుంచి గ్లాసులో ఒంపుకుంటున్నాడు. మనసుని ముక్కలు చేస్తున్న ఈ రంపపుకోతని భరించటానికి ఇక అతనికి శక్తి లేదనిపిస్తోంది! ఈ వేదన దిగమింగాలంటే మత్తులోకి జారిపోవటం ఒకటే మార్గం!

రవి రెండు గ్లాసులు ఖాళీచేశాడు! అతనికి యిప్పుడు కాస్త హాయిగా వుంది. కాస్త శక్తి వచ్చినట్టుగా వుంది! అతనిని దహిస్తున్న దావానలం కొద్దిగా చల్లారినట్టుగా వుంది!

రవి లేచి బిల్ చెల్లించి బైటకి వచ్చాడు. అతను కారులో కూర్చోపోతుంటే బేరర్ బాటిల్ తీసుకుని పరుగెత్తుకు వచ్చాడు. 'సార్! యిది కొని అక్కడ మర్చిపోయారు.' అంటూ అందించాడు.

రవి తీసుకుని సీటులో పక్కన పెట్టాడు.

కారు యింటిముందుకు వచ్చి ఆగింది. రవి కారు గరాజ్‌లో పెట్టి తాళంతీసి లోపలకి వచ్చాడు! వంటరిగా, శూన్యంగా బావురుమంటున్నట్టు వున్న ఆ యిల్లు చూస్తే అతనికి పిచ్చెక్కినంత పనైంది! కాస్తగా కూడుకుంటున్న మనశ్శాంతి మళ్లీ రూపు లేకుండా మాయమైనట్టు అయింది! మళ్లీ అర్థంగాని వంటరితనం, గుండెలుపిండే బాధ, ఎవరికీ ఏమీ చెప్పుకోలేని అశక్తత అతన్ని క్రుంగదీయసాగినాయి!

ఈ బాధకూడా తప్పించుకోవాలంటే ఒకటే మార్గం! హాయిగా సర్వం మరిపిస్తూ, సుఖం యిస్తూ, సేదదీర్చే నిద్ర! కొన్ని వారాలనుండీ అతనికి కంటిమీద కునుకే కరువైపోయింది! తన దగ్గరకు రాని నిద్రని పగ్గంవేసి దగ్గరకు లాక్కోవాలని వెర్రి ప్రయత్నం చేస్తున్న మనిషిలా అతను లోపలకి వెళ్లి గ్లాసు తెచ్చుకున్నాడు.

కూర్చుని సీసా తెరిచి, గ్లాసులోకి ఒంపుకుని, ఒక్కొక్క గుక్కే త్రాగసాగాడు! అతని మనసుని అదిమిపెడుతున్న భారం కాస్త తగ్గి తేలిక అయినట్టయింది!

మరో గ్లాసు నింపుకుంటున్నా డతను.

ఇంతలో గదిలోకి ఎవరో వచ్చినట్టు అయింది!

అతను తిరిగి చూసాడు!

గదిలో సరోజ నిలబడి వుంది!

'సరోజా! నువ్వా!' అతను తికమకపడ్డాడు.

సరోజ మౌనంగా, అతని ముఖాన్నే రెప్పవాల్చకుండా చూస్తోంది! నిద్రలేమితో, అశాంతికి ఆలయంగా వున్న అతని కళ్లక్రింద నల్లటి చారలు కనిపిస్తున్నాయి! దిగమింగుతున్న దావానలం అతన్ని దహించివేస్తున్నట్టుగా, ఆ వేడికి వడిలి వాడిపోయి

నట్టుగా అతని ముఖం కమిలిపోయి వుంది.

రవి కుర్చీలోనుంచి లేవబోయి, మళ్లీ కూర్చున్నాడు.

'ఏమిటిలా వచ్చావు?' అన్నాడు.

సరోజ మాట్లాడలేదు.

'నిన్నే! నన్ను రావద్దని ఆంక్ష విధించి, నువ్వెందుకు వచ్చావు?'

రెట్టించినట్టుగా అడిగాడు.

'నువ్వెంత దిగజారిపోయావో కళ్లారా చూసి సంతోషిద్దామని!'

సరోజ కంఠంలో ఆగ్రహంతోపాటు, అభిమానం — బాధకూడా తొణికిసలాడుతున్నాయి. శక్తి కూడదీసుకుంటున్నట్టుగా అంది.

'నిన్ను యిట్లా చూడటం నాకు చాలా ఆనం

ధరలు

పెరుగుతున్నాయి ధరలు
కరుగుతున్నాయి కలలు
రెక్కలు విరచుకున్నా
డొక్కలు కరచుకునే వున్నాయి
వంగిపోతుంది నడుము
కుంగిపోతుంది మనము (మనస్సు)
పెరుగుతున్నాయి ధరలు
కరుగుతున్నాయి కలలు
భార మవుతుంది బ్రతుకు
దూర మవుతుంది మెతుకు
ఎక్కడ చూచినా కరువు
ఏది చూచినా బరువు
పెరుగుతున్నాయి ధరలు
కరుగుతున్నాయి కలలు
ఇంటిలో శాంతి లేదు
కంటిలో కాంతి లేదు
విశ్రాంతి లేనేలేదు
అశాంతి పోనేపోదు
పెరుగుతున్నాయి ధరలు
కరుగుతున్నాయి కలలు.

— రచన: మహేంద్ర

దంగా వుంది రవీ! ఈరోజా — నా జన్మ తరించినట్టుగా వుంది!'

'ఏమిటా మాటలు? యిప్పుడు నాకేమైంది? అలసటగా వుంటే కాస్త తాగుతున్నాను. అంతే! యిది నాకేం వ్యసనం కాలేదు! నేనేం తాగుబోతుని అవలేదు!'

'ఆ రెండూ అవటానికి ఆట్టేరోజులు పట్టదేమో!'

'పోనీ! అందరినీ పోగొట్టుకున్నవాడిని! నేనేమైపోతేనేం?''

'దానికిది పరిష్కారమా?'

'కాదు. ఉపశాంతి!' రవి గ్లాసు ఖాళీచేసి టీపాయ్‌మీద పెట్టాడు.

సరోజ అతని దగ్గరగా వచ్చింది! చెయిజాచి, అతను టేబిల్‌మీద పెట్టిన గ్లాసు అందుకుంటూ, 'అయితే నాక్కూడా పొయ్.' అంది.

'సరోజా!'

'అవును రవీ! ఒకరోజున యీ వంటరితనం అనే భూతం నన్ను పీక్కుతింటుంటే, దాని కోరలు నుండి నువ్వు రక్షించావు! నీ బలిష్ఠమైన చెయ్యి ఆసరాగా వచ్చి నన్ను తప్పించింది! అందుకు శాస్తిగా భగవంతుడు కసితో, నిన్ను ఈ నరకంలోకి నెట్టాడు. నిన్ను యిందులోనుంచి లేవతీయగలిగిన శక్తి నాకు లేదు! అందుకే నన్నుకూడా మళ్లీ ఆ నరకంలోకి రానివ్వమంటున్నాను!'

'సరోజా! యిప్పుడు నాకేమైంది! నేను—' అతను లేచి సరోజ చేతిలో గ్లాసు లాక్కున్నాడు.

'ఏం కాలేదూ?' సరోజ కళ్లలో చివ్వున నీళ్లు వుబికినాయి. ముఖంలో ఆవేశం పొంగింది. 'రవీ! నేను ఆనాడే నీకు చెప్పలేదూ? ఈ సంఘానికి కళ్లూ, చెవులూ వుండవని! నాలాటి కాలు జారిన ఆడపిల్లకి ఆశ్రయం యిస్తే, అయినవాళ్లు కూడా శత్రువులు అయిపోతారని! చెప్పలేదూ నేను? చెప్పాను! గట్టిగా హెచ్చరించాను! కానీ నువ్వు నా మాట వినలేదు! ఈ ప్రపంచం మరీ అంత గుడ్డిది కాదన్నావు! యీ లోకంలో యింకా, మంచి వుందన్నావు! ఫర్వాలేదన్నావు! ఎక్కడుంది మంచి? నీ అండ వుంటే నా జీవితం చక్కబడుతుందని నా స్వార్థమే చూసుకున్నానుగానీ, నిన్నిలా సర్వ నాశనం చేస్తానని అనుకోలేదు! అనుకునివుంటే, నీ కిలాటి కష్టాలు వస్తాయని, ఏ కాస్తయినా తెలిసి వుంటే, నేను జాగ్రత్త పడేదాన్ని! దూరంగానే వుండేదాన్ని!'

'అబ్బా! సరోజా! నువ్వు కాస్తని గంపంతగా వూహించుకుంటున్నావు.'

'లేదు లేదు! యిన్నాళ్లూ కళ్లుండి కూడా లేనిదానిలా అయాను! నా జీవితం ఎగుడు దిగుళ్లు దాటి ఒక ఒడ్డుకి వచ్చిందని భ్రమ పడుతున్నాను! నాకు కలిగిన శాంతి శాశ్వతం అని మురిసిపోతున్నాను! నాకు తెలుసు రవీ! ఈ ప్రపంచంలో కాలు జారిన ఆడది, మళ్లీ కాలు కూడదీసుకోవటం చాలా కష్టం అని నాకు తెలుసు! ఆ వ్యక్తి బుద్ధి తెచ్చుకుని, సరిగ్గా నడవాలని చూసినా యీ సంఘం ఒప్పుకోదు! అడగడుక్కీ హేళనలతో, వెక్కిరింతలతో, వెన్నుపోటు పొడవటానికి, చూస్తూనే వుంటుంది! తెగిన గాలిపటంలా అయిన నా బ్రతుకుని, ముళ్ల కంపకి చిక్కుకుని చిరిగిపోకుండా, దానికి ఒక బలమైన ఆధారం కల్పించావు! కటిక చీకటిలో క్రుంగిపోతున్న నాకు, నేనూ ఒక మనిషినే అని తలెత్తుకుని తిరగగల్గే అవకాశం, ధైర్యం కలిపించావు! నా భవిష్యత్తు, నీ భవిష్యత్తుని బలి కోరింది! నాకు అండగా నిలబడినందుకు శిక్షగా, బంగారంలాంటి నీ జీవితం బూడిదయిపోతోంది! 'నువ్వు నన్ను సరోజగా చూసి, తోబుట్టువులా రక్షణ యిచ్చావు నిజమే! కానీ ఈ లోకం నువ్వు రోజీని వుంచుకున్నా వంటోంది! ఇదంతా కళ్లారా చూస్తూ, నేను పట్టనట్టు ఎలా వుండగలను? నన్ను కాదన్నట్టు ఎట్లా భరించను!'

రవి మూగగా నిలబడిపోయాడు! సరోజ చెబుతున్న మాటల్లో ఒక్క అక్షరంకూడా అసత్యం లేదు! అతని మనసు దహించుకుపోతున్నట్టుగా వుంది.

'రవీ! నేను ఒక నిశ్చయానికి వచ్చాను! మీ లాయర్‌గారి అడ్రస్ యివ్వు! ఆయన్ని కలుస్తాను! కోర్టుకి వచ్చి జరిగినదంతా చెబుతాను!'

రవి చేతిలో గ్లాసు తపీమని నేలకేసి కొట్టాడు! అది భళ్లున శబ్దంచేస్తూ ముక్కలు అయింది!

'సరోజా! నేను పడుతున్న బాధ చాలలేదా? నన్ను యింకా బాధపెట్టాలని వచ్చావా నువ్వు!'

సరోజ పెదవులమీద ఏడుపు నిండిన చిరునవ్వు కదిలింది.

'బాధా! నా బాధ నీకేం తెలుస్తుంది! మంచితనానికికూడా ఒక హద్దుంది రవీ! త్యాగానికి కూడా ఒక మితి అంటూ వుంది! నువ్వు చూపే ఈ మంచితనంకంటే, నాకా వంటరితనమే నయం అన్పిస్తోంది! నామూలంగా నువ్వు సర్వనాశనం అయిపోతోంటే, నన్ను చూస్తూ వూరుకోమంటావా? దీనికంతటికీ కారణం నేనూ! నేనూ! నేను! భగవంతుడా! నేను చచ్చిపోతేగానీ ఈ బాధలు తీరవేమో!' సరోజ పక్కకు తిరిగి గోడకేసి తలగొట్టుకుని ఏడవసాగింది.

రవి చప్పున దగ్గరకి వచ్చాడు.

'సరోజా! ఏమిటిది? నీకేమైనా మతి పోయిందా?'

'నాదెంత పాపిష్టి బ్రతుకు అయిపోయింది రవీ! నాకున్న ఒక్క ఆత్మీయుడివి నువ్వు. నిన్ను సర్వనాశనం చేస్తున్నాను! భగవంతుడు నామీద ఎందుకిలా కసి తీర్చుకుంటున్నాడు? నేనేం పాపం చేశానని నాకీ శిక్ష!'

రవి సరోజని దగ్గరకు తీసుకున్నాడు.

'సరోజా! ఏడవకు! బాధపడకు! దావాలో నేను ఓడిపోతే మాత్రమేం? వేణు గెలుస్తాడు! అంతేగా! నా నోట్లో విద్య వుంది! నా జబ్బలో సత్తువ వుంది. నేను బ్రతకలేనేమోననే భయం నాకేం లేదు! నన్ను గురించి నువ్వేం బాధపడకు! ఏది? బాధపడనని మాట యివ్వు!'

'రవీ!' బేలగా చూసింది.

'రవీ!!' మరో గావుకేక ఆ గదిలో గర్జించినట్టుగా ప్రతిధ్వనించింది.

సరోజ – రవి యిద్దరూ వులిక్కిపడి తిరిగి చూసారు.

గుమ్మంలో పురుషోత్తంగారు నిలబడి వున్నారు.

'నాన్నా!' ఆయన్ని చూడగానే రవి ఆశ్చర్య పోయాడు.

'ఎప్పుడొచ్చారు మీరు?' ఆదుర్దాగా ఆయన వైపు వచ్చాడు.

పురుషోత్తంగారిని చూడగానే చకితురాలయిన సరోజ చప్పున తన ముఖం ఆయనకి కనపడనీయకుండా గోడవైపు తిరిగి నిలబడింది.

పురుషోత్తంగారి గుండెలు ఆవేశంతో ఎగిసి పడుతున్నాయి. గదిలో క్రిందపడి పగిలివున్న గాజు గ్లాసు, టీపాయ్‌మీద వున్న బాటిల్, తనని చూడగానే బెదిరిపోయినట్టు ముఖం తిప్పుకుని నిలబడిన ఆడపిల్లా, యివన్నీ కలిసి, ఆయన కంటికి మరో అర్థం వచ్చేలా స్ఫురించినాయి.

'వూరినుంచి వచ్చేటప్పుడు నాకు వుత్తరం వ్రాయలేదేం?' రవి అంటుండగానే అతని చెంప ఛెళ్లుమంది! ఆయన కళ్లనుంచి అగ్నికణాలు రాలుస్తున్నట్టుగా చూసారు.

రవి అవాక్కయిపోయినట్టు నిలబడిపోయాడు.

ఆయన ఆగ్రహంతో వుక్కిరిబిక్కిరి అయి పోతున్నారు.

'దౌర్భాగ్యుడా! చివరకి యింతకికూడా తెగించావన్నమాట! దాన్ని యింటికే తెచ్చుకున్నావా? రాజా వుత్తరం వ్రాస్తే నమ్మలేకపోయానురా! రవి నా రక్తం! అలాటివాడు కాదని ఋజువు చేయటానికి నిలుచున్నపళంగా వచ్చాను! నాకొడుకు ఎలాటివాడో భగవంతుడే నాకు ఋజువు చూపించి కళ్లు తెరిచాడు!'

'నాన్నా! అనవసరంగా ఆవేశపడకండి!' రవి నచ్చచెప్పబోయాడు.

'ఆవేశమా! నాది ఆవేశం అంటున్నావా! యివాళ దాని అంతు తేలుస్తానురా! దానికి చావు మూడిందికాబట్టే, ఈరోజు నాకంటికి చిక్కింది!' పురుషోత్తంగారు దూకుడుగా గదిలోకివచ్చారు.

'నాన్నా! మీకేం తెలియదు! మీరు తొందర పడుతున్నారు!' రవి అడ్డుతగిలి వారించబోయాడు. పురుషోత్తంగారు రవిని, విదిలించి, అతని జబ్బ పట్టి అవతలకి తోసి, సరోజ దగ్గరకు వచ్చారు.

'ఏమే! పాపిష్టిదానా! పచ్చటి జీవితంలో నిప్పులు పోయటానికి, మా ప్రాణాలికి నువ్వెక్కడ నుంచి దాపురించావే? రాక్షసీ! అభం శుభం తెలియని ఆ జ్యోతి నీ ప్రాణానికి వుసూరుమంటూ ఏడుస్తోంది కదే! వాడిని కన్న తండ్రిగా నేను చూస్తూ వూరుకోలేను! మర్యాదగా బైటకి నడుస్తావా? జుట్టుపట్టి యీడ్చమంటావా?' ఆయన సరోజ జడ దొరకబుచ్చుకుని గుంజారు.

'నాన్నా! ఏమిటి మీరు చేస్తున్న పని —' రవి అడ్డుతగిలి ఆయన చేతుల్నించి సరోజని విడిపించబోయాడు.

'నువ్వు అవతలకి నడు! ఈ రోజు దీన్ని ప్రాణాలతో వదలనురా! చంపి జైలు కెళ్లటానికైనా నేను సిద్ధంగానే వున్నాను! ఏమే —' సరోజని బలవంతంగా తన వైపు గుంజి, చెయ్యి ఎత్తిన ఆయన హఠాత్తుగా ఆగిపోయారు.

కళ్లనీళ్లతో, చిగురాకుల్లా కంపిస్తున్న పెదవులతో, యీ అవమానాన్ని ఎంతో సహనంతో భరిస్తున్న సరోజ ఆయన వైపు భీతహరిణిలా చూసింది!

ఆయన కళ్లు చీకట్లు కమ్మినట్టు అయి నాయి! ఒక్కక్షణం తను చూస్తున్నది కలో, యదార్థమో అర్థంగాని అయోమయం ఆయన్ని ఆవరించింది!

'సరోజా!' అన్నారు మతిపోయినట్టుగా చూస్తూ.

'అవును నాన్నా! సరోజే! లోకం అంతా చంపాలని చూసినా, చావలేక మొండిగా బ్రతుకుతున్న మన సరోజే! సరోజనే మీరీ మాటలన్నీ అంటోంది!' అన్నాడు రవి ఆవేశంగా.

పురుషోత్తంగారి ఎత్తిన చెయ్యి, పట్టు తప్పినట్టుగా క్రిందకి వాలిపోయింది! ఆయన కాళ్ల క్రింద భూమి కంపిస్తున్నట్టుగా అనిపించింది!

'నువ్వు — నువ్వు బ్రతికేవున్నావా అమ్మా!'

'బాబుగారూ!' సరోజ రెండు చేతుల్లో ముఖం దాచుకుని బావురుమంది. ఆయనలో భగ్గుమని మండిన ఆవేశం, ఒక్కసారి నీళ్లు దిమ్మరించినట్టుగా చల్లారిపోయింది.

మాటలు తడబడుతుండగా, అనలేక అన్నారు. "సరోజా! అయితే — ఈ లోకం అంతా, రవి జీవితంలో నిప్పులు పోస్తున్నావని తిడుతున్న వ్యక్తివి నువ్వా అమ్మా!' ఆయన కంఠం వణికింది.

'బాబుగారూ!' సరోజ చప్పున ఆయన కాళ్లని పెనవేసుకుంది.

పురుషోత్తంగారు వంగి సరోజని లేవదీసారు.


'నేనుకూడా వాళ్లలో ఒకడిని అయి నిన్ను శపించాను! కానీ—కానీ—' ఆయన మాట పూర్తి చేయలేకపోయారు. తండ్రి ముఖకవళికలు చూసి ఖంగారుపడిన రవి, చప్పున, 'నాన్నా!' అంటూ దగ్గరకివచ్చి పట్టుకున్నాడు,

'రవీ—' ఆయన పసిపిల్లాడిలా రవి చెయి గట్టిగా పట్టుకున్నారు. మరుక్షణంలో స్పృహ తప్పింది.

రవి — సరోజ సాయంతో తండ్రిని మంచం దగ్గరకు తీసుకువచ్చి పడుకోబెట్టాడు.

'సరోజా! నువ్వు యిక్కడేవుండు. నేను ప్రసాద్‌కి ఫోన్ చేస్తాను.' అంటూ హాలులోకి పరుగెత్తాడు.

(ఇంకా వుంది)



కలలుకన్న విజయనిర్మల

ఈమె ఒక తియ్యని కలను కన్నది. ఊహా గానంలో తేలియాడింది. తనకు దేవుడిచ్చిన అందచందాలను చూచి మురిసిపోయింది.

"వయసే ఒక ఊయలవేసి
మనసే ఒక తలగడ చేసి
విడిపోని కౌగిలిలో
పగలా రేయి ముడివేసి

కలకాలం కాపుర ముందామా" అంటూ తన భవితవ్యాన్ని గూర్చి బంగారుకలలు కంటూ కళ్ళు తెరిచింది. "కట్" అన్న దర్శకుడి మాట వినిపించింది. ఈ రసమయ దృశ్యం అల్లురామలింగయ్య సమర్పించే గీతా ఆర్ట్స్‌వారి "బంట్రోతు భార్య"లో కనిపిస్తుంది. యువ హృదయాలను పుత్తేజపరుస్తుంది. ఈ ఘట్టంలో విజయనిర్మల శృంగార రసాధి దేవతయా అనిపిస్తుంది. ఈ చిత్రానికి దాసరి నారాయణరావు దర్శకుడు మరియు సంభాషణకర్త. ఈ చిత్రంలో చలం, కృష్ణంరాజు, అల్లురామలింగయ్య, రావుగోపాలరావు, మాడా, కాకరాల, విజయనిర్మల, శ్రీవిద్య, సూర్యకాంతం ప్రధాన పాత్రధారులు. హాస్య నటుడు బాలకృష్ణ చాలాకాలం తరువాత పెద్ద వేషం వేసిన చిత్రం యిది. ఈ చిత్రాన్ని అల్లు అరవింద, దాసరి సత్యనారాయణమూర్తి నిర్మించారు.

కిటికీ కామాక్షి

గోపీకృష్ణా మూవీస్ నిర్మించిన "కృష్ణవేణి" వర్ణ చిత్రం చూశాక, నాకు నచ్చిన విషయాలను చెప్పకపోతే ఎలా? చిత్రం ఆద్యంతం వాణిశ్రీ తన నటనతో సమ్మోహితుల్ని చేస్తుంది.

మానసిక సంఘర్షణకు లోనైన కథానాయకుడి పాత్రను కృష్ణంరాజు చక్కగా చేశాడు. భార్యాభర్తల అనురాగం బహు చక్కగా చిత్రీకరించబడింది.

చిత్రంలో రాజబాబు, రమాప్రభల హాస్యం పెద్ద రిలీఫ్ విచ్చింది. వంట భీమన్నగా రాజబాబు కొత్త వొరవడిని ప్రవేశపెట్టాడు. అతడు మాటాడిన ప్రతి మాటకు నవ్వురాక తప్పదు. అలాగే కిటికీ కామాక్షిగా రమాప్రభ కొత్తగా కనిపించి, వింతగా చేసింది.

"కృష్ణవేణి" చిత్రంలో విజయభాస్కర్ సంగీతం శ్రోతలను ఆకట్టుకోవడం తథ్యం. మూడు పాటలు హిట్‌గావడం అనివార్యం. వీరమాచనేని మధుసూదనరావు తీసుకున్న శ్రద్ధ, శ్రమ ప్రతి ఫ్రేములో కనిపిస్తుంది. ఈ చిత్రం మహిళాలోకాన్ని, విద్యార్థిలోకాన్ని, యువతరాన్ని ఆకర్షించగలదు అన్న నమ్మకం నాకు ఏర్పడింది. నిర్మాత గోపీ హ్యాపీగా వుండొచ్చు.

ప్రభ పెరిగింది

నవశక్తి గంగాధరరావు ఒక మహా నటిని "నీడలేని ఆడది" చిత్రం ద్వారా చూపెట్టాడు. ఆ చిత్రం రషస్ చూసినప్పుడు, ఆమెను 'నటనాలయం' అని సంబోధించాను. అప్పుడు ఎందరో నన్ను విమర్శించారు. ఇప్పుడు వాళ్ళందరూ నేను వ్రాసినది తక్కువేమో అంటున్నారు.

ఎవరు ఏమనుకున్నా, ప్రజల దీవెన ప్రభకు లభించింది. ఇప్పుడామె ఎంతో పెరిగింది. ఆమెతో చిత్రాలను తీయాలనే వారి సంఖ్య ఎక్కువైంది.

ఆమెకు ఒక సలహా. వచ్చే ప్రతి చిత్రాన్ని

"పల్లెపడుచు"లో శారద, గోపు "లక్ష్మి"





"మంచి మనుషులు"

అంగీకరించడంకన్నా, నచ్చే పాత్ర వున్న దానిని చేసి, పది కాలాలపాటు నాయికగా వుండడం మంచిది.

అమ్మపై మల్లెమాల పాట

మల్లెమాల అంటే సుందరరామిరెడ్డి అని తెలుసుగా. సహజ కవి బిరుదం వున్న పండితుడు. కవుమురీ పిక్చర్స్‌కి యజమాని.

ఈయన "రామయ తండ్రి" అనే చిత్రాన్ని తలపెట్టారు. కథను శ్రీదేవి పద్మనాభరావు వ్రాశారు. మాటలను, పాటలను ఎమ్. ఎస్. రెడ్డి రచించారు.

అమ్మపై వ్రాసిన పాటను వినిపించారు. పాటంతా వ్రాస్తే బాగుంటుంది. కానీ స్థలాభావం వల్ల రెండు ముక్కలు మాత్రమే వ్రాస్తున్నాను.

"అమ్మ వంటిది అమ్మ ఒక్కటే
దేవుడైన, దేవతైన అమ్మ పిమ్మటే"

ఈ పాటకు సత్యం మధురమయిన బాణీని కట్టాడు. అమ్మకన్న మించిన దైవం యిలలో లేదు అనేది నిత్య నిజాన్ని చెప్పే పాట యిది.

"రామయ తండ్రి" గా సత్యనారాయణ నటిస్తున్నారు. ఎన్నో రకాల పాత్రలను పోషించి రాణించిన సత్యనారాయణకు యిది పెద్ద మలుపును తెచ్చిపెడుతుంది.

నాయికా నాయకులుగా ప్రభ, రంగనాథ్ నటిస్తున్న యీ చిత్రంలో జయంతి, రాజబాబు ముఖ్య పాత్రధారులు.

నీడలేని ఆడది ద్వారా హిమాలయం అంత పెరిగిన టి. వి. ప్రసాద్‌కి 'రామయ తండ్రి' పరీక్ష లాంటిది.

వేలా అలక ఏల?!

అంటూ ఆమెను వెంబడించాడు చంద్రమోహన్. ఆమె అందాలకు రాణిగా సాక్షాత్కరించింది. బుసలుకొట్టే ఆమె యవ్వనం అతడి హృదయంలో ప్రణయాగ్ని జ్వాలను రేపింది. ఆమె కంటి కాంతికి తట్టుకోలేకపోయాడు. ఆమె వంటి విరుపుకు విస్తుపోయాడు. ఆమెను హత్తుకుంటేనే



"సత్యానికి సంకెళ్ళు"

గాని వేడి చల్లారని స్థితికి వచ్చేశాడు.

"అందమైన ఆడపిల్ల అలగకూడదు
ఆ అలకలోనే అందాలు చెదరకూడదు
ఒంటరితనమే నీ ఒంటికి పడదు
నా జంట చేరి వుండడమే చక్కని మందు"

అంటూ ఆమెను వాటేసుకున్నాడు. "కట్" అన్నారు దర్శకుడు గౌతమ్. ఈ హుషారయిన దృశ్యం వనజా మూవీస్‌వారి "వనజ — గిరిజ" చిత్రంలో కనిపిస్తుంది. అతిలోక సౌందర్యరాశిగా కొత్త నటి భవానీ నటించింది. ఈ పాటను దాశరథి వ్రాయ, చలపతిరావు దగ్గర బాలు ఆలాపించాడు. ఈ చిత్రానికి ఇ. కుప్పుసామి నిర్మాత.

"వనజ — గిరిజ" కథ రెండు జన్మలకు సంబంధించినది అని, రెండు జన్మల కథానాయికగా జమున ద్విపాత్రాభినయం చేస్తున్నదని, ఒక జన్మలో రామకృష్ణ, మరొక జన్మలో సత్యనారాయణ ఆమెకు జతగాళ్ళుగా నటిస్తున్నారని దర్శకుడు గౌతమ్ చెప్పారు. ఈ చిత్రంలో విజయలలిత, కృష్ణకుమారి, సురభి బాలసరస్వతి, ప్రభాకరరెడ్డి, రావుగోపాలరావు ప్రధాన పాత్రధారులు.

"వనజ—గిరిజ" చిత్రం ద్వారా పరిచయమవుతున్న భవానీ ఎవరో కాదు. ఒకప్పుడు కొన్ని వేషాలకు పెట్టింది పేరుగా వున్న ఋష్యేంద్రమణి మనవరాలే.

ఈ భవానీ కథానాయికగా నటించిన "భూతయ్య మగ అయ్యు" కన్నడ చిత్రం పెద్ద సంచలనాన్ని సృష్టించింది. కన్నడంలో రాజకుమార్ లేకుండా ఘన విజయాన్ని సాధించిన కొద్ది చిత్రాలలో యీమె నటించినది గావడం విశేషం కాదా? ఈ చిత్రానికి సిద్ద లింగయ్య దర్శకుడు. తెలుగు, హిందీ భాషలలో నిర్మించే హక్కులను ఒక స్టుడియో అధినేత కొన్నాడు.

శ్రీ రామాంజనేయ యుద్ధం

శ్రీ లక్ష్మీనారాయణ ఫిలింస్ నిర్మిస్తున్న వర్ణచిత్రం యిది. ఈ కథకు విపరీతమైన విలువ వున్నదిగాబట్టే మళ్ళీ మళ్ళీ నిర్మిస్తున్నారు. ఈ కథ బాపు చేతుల్లో అపూర్వంగా తయారవుతుంది.

ఆజానుబాహుడు, అరవింద దళనేత్రుడు అయిన దశరథ తనయుడిగా వెండితెర దేవుడిగా విరాజిల్లుతున్న రామారావు నటిస్తున్నారు. శ్రీరాముడి పాత్రయొక్క పవిత్రతను యినుమడింప చెయ్యగల ఒకే నటుడు నటరత్న అంటే ఎవరూ ఆక్షేపించరనుకుంటా. ఈ చిత్రానికి ముళ్ళపూడి, గబ్బిట వెంకట్రావు రచయితలు.

సీతగా సరోజాదేవిని ఎన్నుకోవడం జరిగింది. ఇతర ముఖ్య పాత్రలు కాంతారావు, ధూళిపాళ, శ్రీధర్, జయంతి, అర్జా జనార్దనరావు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి కె. వి. మహాదేవన్ సంగీత దర్శకుడు.

"శ్రీ రామాంజనేయ యుద్ధం" షూటింగు ప్రారంభమై పక్షంరోజులు అయిందో లేదో కొనడానికి పోటాపోటీగా వస్తున్నారు. ఈ చిత్రానికి నిర్మాతలు వెంకటనారాయణ, ఎస్. ఎస్. మూర్తి.

చాలాకాలం తరువాత నందమూరి తారక రామారావు కిరీటం ధరించి నటిస్తున్న "శ్రీరామాంజనేయ యుద్ధం" చిత్రం కనకవర్షం కురిపిస్తుంది అనడంలో సందేహం లేదు.

పి. సి. రెడ్డితో చర్చ



1969 వ సంవత్సరంలో చిత్ర పరిశ్రమలో కాలూనాడు ఒక వుత్సాహవంతుడైన యువకుడు. దర్శకత్వ శాఖపై గల అభిలాష కొద్ది ప్రముఖ దర్శకులైన ఆదుర్తి సుబ్బారావు, మధుసూదనరావుగార్ల వద్ద ఆ శాఖలో గల వివిధాంగాలను క్షుణ్ణంగా అభ్యసించాడు. తొలిసారిగా నందినీ ఫిలింస్‌వారి "అత్తలు—కోడళ్ళు" చిత్రానికి దర్శకత్వం వహించి పనికొస్తాడు అన్న పట్టాన్ని సంపాదించాడు. "మానవుడు — దానవుడు" చిత్రంతో



"నిత్య సుమంగళి" లో జయంతి, విజయలలిత



''కృష్ణవేణి''లో చిన్ని, కామాక్షి వేషంలో రాజబాబు, రమాప్రభ

సెంచరీ దర్శకు డయ్యాడు. ''ఇద్దరు—ఇల్లాలు'' చిత్రంతో జూబ్లీ దర్శకు డయ్యాడు. ఇంతకీ అత నెవరో కాదు. పి. చంద్రశేఖరరెడ్డే. కొన్ని ముఖ్యాం శాలపై తన అభిప్రాయాలను నిశ్చితంగా తెలియ చేయమని ఇలా అడగడం మొదలెట్టాను.

ప్ర : ''కథ బాగుంటే చాలు, కలెక్షన్సు బ్రహ్మాండం'' అంటారే, ఇది నిజమా ? అని ప్రశ్నిం చాను. అందుకు అత నిచ్చిన సమాధానం ఇలా వుంది.

కథ మంచిదైతే చిత్రం విజయవంతం కావడం నూటికి నూరు పాళ్ళు నిజం. కానీ పిక్చర్ హిట్ అనే పదం ప్రేక్షకుల నోటి నుంచి వచ్చేవరకు ఎన్నో సందేహాలు, సమస్యలు. పటిష్టమైన కథ దొరికితే, పెద్దవాళ్లతో, పాతవాళ్లతో తీయడం కన్నా, క్రొత్త వాళ్లతో, చిన్న వాళ్లతో చిత్రం తీద్దాం అనుకుం టారు కొందరు నిర్మాతలు. కానీ తీరా కథ రెడీ అయి, రంజుగా వుంటే, పాతవాళ్లతోనే తీద్దాం అని నిశ్చయించుకొని, వాళ్ల దగ్గరి కెళ్లడం, వాళ్ళు చెప్పే రేట్లకు తలవొగ్గడం, చిత్రం విడుదలైన పిదప ఫెయిల్ అయిందన్న వార్త విని పేరాశకు పోయామే అని వాపోవడం ఆనవాయితీగా జరుగుతున్న పొరపాటే. ఒక్కోసారి కథ మంచి దైనప్పటికీ, కొన్ని చిత్రాల ధాటికి కొన్ని చిత్రాలు నిలబడలేక పోవచ్చును. ఆ చిత్రాల కథలు ఈ చిత్రాల కథలకన్నా బలంగా వుండొచ్చును. అందుకే ఎంత అనుభవం వున్న వాడైనా ఫలానా చిత్రం ఇన్ని రోజులు ఆడుతుంది, ఇంత డబ్బు గడిస్తుంది అని ఘంటాపథంగా చెప్పడం కష్టం.

కథ బాగుండడం అంటే, ఆ కథ ముఖ్యంగా స్త్రీలను, యువకులను ఆకట్టుకొనేదిగా వుండాలి. ఆ చిత్రంలోని పాత్రలు వారి హృదయాల్లో సుస్థిర స్థానాన్ని ఏర్పఱచుకోవాలి. కథా గమనం వేగంగా వుండాలి అని కొందరు విమర్శకులు, అనుభవజ్ఞులు చెపుతుంటారు. లక్షలు వెచ్చించి సినిమా తీసే ప్రతి నిర్మాత తన కథ మంచిదని, తప్పక ప్రజా దరణ పొందుతుందనే నమ్మకంతోనే చిత్రం తీస్తాడు.

సినిమా

అదృష్టం వరిస్తే, అందలం ఎక్కుతాడు, వక్రిస్తే, నష్టపోతాడు.

ప్ర : ప్రస్తుతం మీరు దర్శకత్వం వహి స్తున్న చిత్రాల కథలన్నీ ఒకే రకమా లేక భిన్నంగా వున్నాయా ?

జ : ప్రస్తుతం నా నిర్దేశకత్వంతో తయా రయ్యే చిత్రాలు నాలుగు. నాలుగు, నాలుగు విధా లైన కథలు. శ్రీ వాణీ ఆర్ట్సు కంబైన్స్‌వారి ''గౌరి''. గౌరి ఒక పడవ నడుపుకొనే పల్లెపడుచు. ఒక గ్రామంలో పెద్దరికం పేరుతో పేదవాళ్లను చంపుకు తినే గోముఖ వ్యాఘ్రాలను సత్యం, ధర్మం, న్యాయాలకు కట్టుబడే ఓ యువకుడు ఎదిరించి వారి ఆట కట్టిస్తాడు. అతనికి చేదోడు—వాదోడుగా గౌరి నిలబడి, చివర కతన్నే పెండ్లి చేసుకుంటుంది. దుష్టత్రయంగా సత్యనారాయణ, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, గౌరిగా జమున, గౌరి భర్తగా కృష్ణ, అమాయకుడిగా రాజబాబు నటించిన ఈ చిత్రానికి కథకుడు, నిర్మాత ఎస్. వి. సుబ్బరాజు.

నందినీ ఫిలింస్ వారి ''పండంటి సంసారం.'' ఈ చిత్రం చక్కటి సందేశాన్నిస్తుంది. ఇంటికి దీపం ఇల్లాలు. ఇల్లు కళకళలాడాలన్నా, లేక కళంకం కావాలన్నా, ఇల్లాలే కారణం అవుతుంది. పరిస్థితులను అర్థంచేసుకుని సర్దుకుపోయే ఓర్పు, సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకుపోయే

''బంట్రోతు భార్య''లో విజయనిర్మల



నేర్పు ఇల్లాలి కున్నప్పుడే ఆ యిల్లు బాగుపడు తుందనే నిజాన్ని పై చిత్రంలో నిరూపిస్తుంది భానుమతి. గుమ్మడి, రాజబాబు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, శ్రీధర్, భారతి, రమాప్రభ, మణిమాల, ఛాయాదేవి నటించిన ఈ చిత్రానికి కె. సుబ్బిరెడ్డి సమర్పకుడు. జె. రామసుబ్బయ్య నిర్మాత.

భవానీ ఆర్ట్ పిక్చర్స్ వారి ''సౌభాగ్యవతి.'' సంపన్న కుటుంబంలో పుట్టిన ఒక ఆడపడుచు. మెట్టినింటి పరువు కాపాడడంకోసం, తన ఆడ పడుచు చేసిన పొరపాటును కప్పిపుచ్చి, అన్యాయంగా అత్తమామలచే ఇంటినుండి వెలివేయబడుతుంది. విదేశాలకు వెళ్లిన భర్త తిరిగొచ్చి జరిగిన విషయం తెల్సుకుని కుమిలిపోతాడు. కానీ తన భార్య పవిత్రురా లన్న నమ్మకం అతని కుంటుంది. అందుకే తన భర్త సుఖపడాలన్న ఆశతో మరొక స్త్రీకి తన భర్తను త్యాగంచేయ నిశ్చయించి, చేయని హత్యను చేసానన్న అపవాదును తనపై వేసుకున్న భార్యను, నిర్దోషి అని నిరూపించి భార్యగా స్వీకరిస్తాడు

''రాధమ్మపెళ్లి''లో శారద



నాయకుడు. సౌభాగ్యవతిగా ఊర్వశి శారద, ఆవిడ భర్తగా కృష్ణ నటిస్తున్న ఈ చిత్రంలో గుమ్మడి, అల్లు రామలింగయ్య, ధూళిపాళ, ముక్కామల, మిక్కిలినేని, రమాప్రభ, ఛాయాదేవి, చిట్టిబాబు ముఖ్య పాత్రధారులు. పి. నాగభూషణయాదవ్ నిర్మాత.

ప్రసన్నలక్ష్మి పిక్చర్స్ వారి ''కొత్తకాపురం.'' ఇది ఒక గ్రామీణ వాతావరణానికి సంబంధించిన కథ. ఓ పెద్దమనిషి దిక్కులేని ఒక బాలుడ్ని చేరదీసి పెంచుతాడు. అతను పెరిగి పెద్దవాడై, ఉప్పుతిన్న విశ్వాసంకొద్దీ, వున్న ఆస్తిని రెండిం తలు చేస్తాడు. ఆ యింటికే అల్లుడౌతాడు. ఇంట్లో వచ్చిన కలహాల మూలంగా ఇంటినుంచే వెళ్లిపోయి, స్వంతంగా బంజరుభూముల సాగుచేసి భార్యను పోషిస్తాడు. చివరకు తన బావమరిది కారణంగా తనను పెంచిన తండ్రి అవమానం







''ఓ సీత కథ''లో దేవదాసు, రోజారమణి

పాలైతే, తన సర్వస్వం త్యాగంచేసి అతని ఋణం తీర్చుకుంటాడు. పెంచిన తండ్రిగా యస్. వి. రంగారావు, పెంపుడు కొడుగ్గా కృష్ణ, అతని భార్యగా భారతి నటించిన ఈ చిత్రంలో అల్లురామలింగయ్య, చంద్రమోహన్, పద్మనాభం, రాజనాల, కృష్ణకుమారి, సూర్యకాంతం, రమాప్రభ, హేమలత, అనిత ముఖ్య పాత్రధారులు. జి. వెంకటరత్నం నిర్మాత.

ప్ర : మీ దర్శకత్వంలో ఆరంభం కానున్న చిత్రాల వివరాలు చెప్పండి.

జ : శ్రీవాణీ ఆర్ట్ కంబైన్స్ వారి 'పుట్టింటి గౌరవం.' ఇందులో కృష్ణంరాజు, భారతి నాయకా నాయకలు. హీరో చెల్లెలుగా శుభ, మరో పాత్రను నూతన నటి రాధ నటిస్తున్నారు. ''జన్మ జన్మల బంధం'' ఈ చిత్రంలో కృష్ణ, వాణిశ్రీ, రాజబాబు, గుమ్మడి, రమాప్రభ ప్రధాన తారాగణం. ఇది రంగుల చిత్రం. సూర్యనారాయణ నిర్మాతగా పద్మాలయావారు నిర్మించే ''పాడిపంటలు'' చిత్రం. నాయకుడిగా కృష్ణ నటించే ఈ చిత్రంలో రాముడు–భీముడు అనే రెండు ఎడ్లు ప్రధాన పాత్రలు వహిస్తాయి. పల్లె వాతావరణం తొణికిసలాడే ఆంధ్రాలో త్వరలో నిర్మాణం మొదలెటే సన్నాహాలు జరుగుతున్నాయి.

నందినీ ఫిలింస్ తదుపరి చిత్రమైన ''అన్నదమ్ముల కథ.'' కిరణ్ ప్రొడక్షన్స్ వారు నిర్మించబోయే చిత్రం, లోగడ ''తల్లీకొడుకులు'' చిత్రానికి నిర్మాణ పర్యవేక్షణ వహించిన నల్లం రెడ్డి ప్రసాద్, కొందరి మిత్రులతో కల్సి నిర్మించబోయే చిత్రం, ఇవిగాక 1975 లో నాగేశ్వరరావుగారితో ఒక చిత్రం, రామారావుగారితో ఒక చిత్రం, శోభన్‌బాబుతో ఒక చిత్రం నా దర్శకత్వంలో తయారౌతాయి.

—శ్రీనివాస్

''అనగా అనగా ఒక తండ్రి''లో నాగభూషణం, సూర్యకాంతం




''ఆడపిల్లల తండ్రి''లో పద్మప్రియ, భారతి



ఎదురు చూడని ఉత్తరం

లక్ష్మణ సుధాకర్



ఉదయం పదకొండు గంటలు కావస్తూంది. ఎండ తీక్షణమౌతూంది. పోస్ట్‌మేన్ వచ్చే సమయం.

వీధిలో కెళ్లి చూశాను. అల్లంత దూరాన వీధి మలుపులో పోస్ట్‌మేన్ రాములు కనిపించాడు... రాముల్ని చూడగానే గుండె వేగంగా కొట్టుకోవటం మొదలెట్టింది. యెందుకనో...? రోజూ వచ్చే పోస్ట్‌మేనే అయినా వాడు మా ఇల్లు దాటి వెళ్లిపోయేదాకా నా గుండె స్పీడ్‌గా కొట్టుకుంటుంది. ఎక్కువగా సస్పెన్సు కలిగితే యిలా వుంటుందేమో! ఈ రోజూ అంతే జరుగుతూంది. అసలు నాలుగు రోజులై ఒక్కసారి మా గుమ్మం తొక్కిన పాపాన పోలేదు వాడు. రోజూ "ఉత్తరాలేం రాలేదు — ఇవ్వాళ కూడా" అని అంటూంటే నాన్నగారు నవ్వుతూ "రోజూ యెక్కడ్నించి వస్తాయిరా... పోనీ అంత ఇదిగా వుంటే నీకు నువ్వే రాసేసుకుని రోజుకో వుత్తరం పోస్ట్ చేసేసుకో" ఓ పాత చమత్కారం పారేస్తారు.

అరడజను వుద్యోగాలకి అప్లికేషన్లు పెట్టాను... ఒక్క దగ్గర్నించీ జవాబు రాలేదు. ఇంటర్వ్యూకి పిలవకపోతే మానె. కనీసం 'రిగ్రెట్ లెటర్' ముక్క కూడా వ్రాయరు. వీళ్ల సొమ్మేం పోయిందో! అప్లికేషన్ ఫీజు అని పోస్టల్ ఆర్డర్లు మాత్రం ఖచితంగా పుచ్చుకుంటారు. ఓ పది పైసల రిగ్రెట్ కార్డు పారేస్తే యేం నష్టమో!

ఆ ఆంధ్రా బ్యాంక్ నుంచి ఇంటర్వ్యూ పిలుపు రావాలి. నా అర్హతలు వాళ్లు అడిగిన దానికంటె యెక్కువే... ఈ రోజు వస్తుందేమో ఉత్తరం... వెధవది ఈసారైనా ఇంటర్వ్యూ బాగా చెయ్యాలి. యిప్పటికి ఏడుసార్లు ఇంటర్వ్యూ కెళ్లాను. "విసుగు చెందని విక్రమార్కుడు" అంటాడు తాతయ్య. వాళ్లకేం తెలుస్తుంది నాబోటివాళ్ల పరిస్థితి. యెప్పుడో వాళ్ల రోజులు గుర్తు చేసుకుని వాపోవటం తప్ప. అసలు ఈ ఇంటర్వ్యూలు పూర్వం యిలా వుండేవా? యేదో తప్పనిసరి అయితే తప్ప ఉద్యోగాలకి వెళ్లి యెరుగరు వాళ్లు. అథవా వెళ్లినా యీ కాంపిటీషన్లు అవీ ఉండేవి కావు. గ్రాడ్యుయేట్ అంటే ఓ జీనియస్ క్రింద లెక్క ఆ రోజుల్లో. ఇప్పుడో—? ఆ మధ్య యెక్కడో చదివినట్లు గుర్తు— బస్ కండక్టర్ల మినిమమ్ క్వాలిఫికేషన్ గ్రాడ్యుయేషన్ చేసేస్తారుట ఢిల్లీలోనో యెక్కడో...! ఆహా... హతవిధీ... యేం రోజులు వచ్చిపడ్డాయి!

క్రిందటిసారి ఆ మెడికల్ రిప్రజెంటేటివ్ వుద్యోగానికి విజయవాడ వెళ్తే అక్కడ ఇంటర్వ్యూలో "మిస్టర్ నువ్వు ఎమ్మెస్సీ ఫస్ట్‌క్లాస్‌లో పాస్ అయ్యావుకదా... యే లెక్చరర్‌గానో అయేందుకు ట్రై చెయ్యక ఇదెందుకు నీకు — ఎక్స్‌క్యూజ్ మీ... యూ ఆర్ ఓవర్ క్వాలిఫైడ్ ఫర్ దిస్ పోస్ట్" అన్నాడా రీజనల్ మేనేజర్! యేమంటాను నేను!

యేవీ లెక్చరర్ వుద్యోగాలు? దొరికితే నాకూ బాగానే వుంటుంది. ఇప్పటికి నాలుగు చోట్ల కెళ్లాను. ఇరవై ముప్ఫయి మందిని ఇంటర్వ్యూకి పిలవటం, చివరికి వాళ్లకు ముందే యెవరో కేండిడేట్ వుండటమో, లేకపోతె యే ఎక్స్‌పీరియెన్స్‌డ్ ఫెలో దొరకటమో జరుగుతూంది. అంతా ఐ వాష్! కొన్ని వుద్యోగాలకి ఓవర్ క్వాలిఫైడ్, కొన్నింటికి అండర్ క్వాలిఫైడ్... ఇక ఈ అర్హతలు సరిపోయే దెక్కడ?

ఆలోచనల్లోంచి తేరుకుని రోడ్ మీదకు చూసేసరికి రాములు మా యింటికి నాలుగిళ్ల అవతల వున్న సందులోకి దూరుతున్నాడు... ఇడియట్... వీడూ వూరిస్తున్నాడు... సుజాతలా... సుజాత... అవును... సుజాత యింతే... ప్రతీ మాటకూ వూరించి వూరించి సస్పెన్సులో పెట్టి... చివరికి తేలుస్తుంది. సుజాత... యెంత అందంగా నవ్వుతుంది...! అసలు సుజాతతో నా పునః పరిచయం యెంత విచిత్రంగా జరిగింది... నేనూ తనూ టెన్త్ క్లాస్ వరకూ కలిసి ఓ స్కూల్లోనే మా వూళ్లో చదువుకున్నాం. ఆ యేడు వాళ్ల నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అయి వాళ్లు హైద్రాబాద్ వెళ్లిపోయారు. దాదాపుగా మర్చిపోయిన నేను అనుకోకుండా అగ్రికల్చర్ యూనివర్సిటీకి హైద్రాబాద్ ఇంటర్‌వ్యూకై వెళ్లటం అక్కడే సుజాతను కలుసుకోవటం తటస్థించింది. అక్కడ ఉద్యోగం చేస్తోందట తను ... ఎనిమిదేళ్ల తర్వాత మా పరిచయం స్నేహానికీ, స్నేహం అనుబంధానికీ దారి తీశాయి. 'పెళ్లి చేసేసుకుందామ'ని కూడా నిశ్చయించేసుకున్నాం ఇద్దరం. నాకు ఉద్యోగం వచ్చేదాకా ఆగుదామనీ ... ఈలోపల పెద్దవాళ్లతో మాట్లాడేద్దామనీ చెప్పి వచ్చేశాను నేను. నేను వచ్చి నెలయింది ... యింతవరకూ రెండు వుత్తరాలు వ్రాశాను...ఒక్కదానికీ జవాబు వ్రాస్తేనా... ఏవన్నా అంటే 'బిజీగావున్నాను మధూ' అంటుంది. మరీ యింత తీరికలేని వుద్యోగమా? కనీసం ఈరోజు అయినా సుజాత దగ్గర్నుంచి ఉత్తరం వస్తే ఎంత బాగుండును...! సుజాతను తల్చుకొని నా ఒళ్లు అదోలా పులకించింది...!

మేం పెళ్లి చేసుకుందామని ఒక నిర్ణయాని

"నేను ఆ ఐదు రోజులు ఎవరి ముందుకూ వెళ్లేదాన్ని కాదు.



ఇప్పుడు నాకు 'కేర్ ఫ్రీ' సానిటరీ నేప్‌కిన్‌లను
గురించి అదృష్టవశాత్తు తెలిసింది మరియు
నెలలో 30 పూర్తి రోజులు హాయిగా వున్నాను!"

వండర్‌రాప్‌గల క్రొత్త కేర్‌ఫ్రీ స్త్రీయొక్క దేహమునకు పూర్తి సౌఖ్యమును, పూర్తి రక్షణను యిస్తుంది. నెలలో ఆ ఐదు రోజులు స్త్రీయొక్క దేహమునకు ఒక ప్రత్యేకమైన రకపు రక్షణ తప్పకుండా కావాలి. ఆ బాధ్యతను తీసుకొనుటకు యిప్పుడు కేర్‌ఫ్రీ ఉంది.
కేర్‌ఫ్రీ యొక్క పై పొరయగు పాటిలేని వండర్‌రాప్ చెమ్మను లోపలి పొరలలోనికి త్వరగా పీల్చుకొంటుంది కనుక మీ చర్మము పొడిగా ఉంటుంది మరియు మీరు సౌఖ్యముగా ఉంటారు.




కేర్‌ఫ్రీ మాత్రమే నేప్‌కిన్ లోపలి పొరలలోనికి చెమ్మను ఏకరీతిగా చేరేలా చేసే, ప్రత్యేకమైన పీల్చే గుణముగల పదార్థముతో తయారుచేయబడినది. అందువలన ఒకేచోటు తడిసి పాడవదు.

నేప్‌కిన్ అడుగు భాగమంతా మరియు రెండు వైపులా చుట్టివున్న నీలి అంచు కారణముగా మరక పడుతుందను బాధ ఉండదు.

కేర్‌ఫ్రీ వాడుకలో ఎంతో వీలైనది. ఎందుకంటె, దానిని ఉపయోగించిన తరువాత సులభముగా 'ఫ్లష్' చేయవచ్చును. కనుక మీరు బయట తిరుగునపుడు లేక ప్రయాణములో చికాకు పడరు.
కేర్‌ఫ్రీ మీ దేహమునకు సౌఖ్యముగా సరిపోయేలా మార్చుకోగలిగే సైజులో లభిస్తోంది. ప్రతి ప్యాకులోను ఉచితముగా యివ్వబడే కేర్‌ఫ్రీ బెల్టు పెట్టబడింది.

అమ్మయ్య! మీరు నెలలో 30 పూర్తి రోజులు హాయిగా ఉండగలరు!



జాన్సన్ & జాన్సన్•
స్త్రీలకు హాయియైన రక్షణకు

• Trade Mark © Johnson & Johnson India Ltd.

కొచ్చిన తర్వాత వాళ్ల నాన్నగారికి ఓ వుత్తరం వ్రాశాను. రెండేళ్లయి ఆయన మద్రాస్ ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోయారుట. సుజాత, వాళ్ల అన్నయ్య, చిన్న చెల్లెళ్ల మాత్రం హైదరాబాద్‌లోనే వుంటున్నారు వాళ్ల మామయ్యగారి దగ్గర. అసలు సుజాత వ్రాయమంటేనే వాళ్ల నాన్నగారికి వ్రాశాను. అదృష్టవశాత్తూ మా కులం ఒక్కటే... అయితే వాళ్లకి అభ్యంతరం ఏమున్నా అది నేను నిరుద్యోగి నవటమే. ఇప్పుడు పెళ్లి చేసేసుకుంటా ననలేదుగా ... కేవలం ఆయన సమ్మతాన్ని అడిగాను. ఏసంగతీ ఆయనగారు వ్రాస్తేగా ... యిష్టమున్నట్లా ... లేనట్లా ... ఆయన దగ్గర్నుంచి వుత్తరంవస్తే అది నాన్నగారికి చూపించాలి. ఆ సంగతి తెలిసీ ఆయన ఇంకా రాయలేదు జవాబు. అసలీ పెద్దవాళ్లకు చిన్నవారి ఆతృత అర్థం అయితేకదా ... బహుశ ఈరోజు ఆయన లెటర్ వస్తుందేమో !

''నాన్నగారికి యిష్టంలేకపోతే మన పెళ్లి కష్టం మధూ !'' అని అంటుంది సుజాత.

''శ్రీనివాసా ... వాళ్ల నాన్నగారి మనస్సులో ఒక్కసారి నువ్వు దూరి ... ఆయనచేత అవునని పించెయ్యి ... నీ కొండకొస్తాం — సుజాతా నేనూ'' అని మొక్కుకొన్నానుకూడా !

''మధు బాబూ...'' అన్న పిలుపుతో నా ఆలోచనలకు ఆనకట్ట పడింది.

''ఆఁ ... '' అని యిటు తిరిగాను ... ముసి ముసి నవ్వులు నవ్వుతూ అ ప్ప ల స్వా మి ...! 'ఏమిట్రా...' అడిగేను ...

''టీ తాగుతాను బాబూ...'' నసిగేడు.

''వీధిలోకి రా భయం. మొదలౌతుంది నీ బేరం'' విసుక్కుంటూ ఓ పదిపైసలు వాడి మొఖాన్న కొట్టాను.

ఎదురుచూడని ఉత్తరం

ఏడీ యీ రాములు ...? కొంపదీసి వెళ్లిపోయాడా ఏం...ఆలోచనల్లో పడి నేను గమనించనే లేదు ... ఈ వీధికి రోజూ వచ్చే పోస్ట్‌మేన్ ఒక్కడే మనీ ఆర్డర్లకీ, రిజిష్టర్డ్ లెటర్స్‌కీ! అన్నింటికీ ఒక్కడే. అతను ఒక్కో యింట్లో కనీసం పది నిముషాలయినా కాపురం పెట్టేస్తాడు. మనీ ఆర్డర్ అయితే మరి చెప్పక్కర్లేదు ... ఓ అర్ధ రూపాయి అయినా కమీషన్ కొట్టందే వదలడు. నాన్నగారి పెన్షన్ వచ్చిన రోజునయితే అరగంటసేపు ఆ కబుర్లు ఈ కబుర్లు చెప్పి ఓ రూపాయి చక్కా పట్టుకుపోతాడు. ఆ వుద్యోగమే బాగుంది ... పోన్లే పాపం ... అన్నట్లు నేనూ సుజాతకూడా ఉద్యోగం చేస్తే ఏదో వేణ్ణీళ్లకు చన్నీళ్ల ...!

ఆ సందులోంచి డాక్టర్‌గారి అబ్బాయి వస్తున్నాడు. వాణ్ణి అడిగాను. 'ఏం బాబూ పోస్ట్‌మేన్ వున్నాడా వెళ్లిపోయేడా ?''

''ఉన్నాడండీ ... ఆ సుబ్బారాయుడుగారింట్లో వున్నట్టున్నాడు...''

ఈ సుబ్బారాయుడొకడు ... రోజూ పోస్ట్‌మేన్‌తో ఓ అరగంట లోకాభిరామాయణం చర్చించందే ఆయనకి తిన్నది అరగదు. వాళ్ల డ్యూటీ అవర్స్‌లో వాళ్లని డిస్టర్బ్ చెయ్యకూడదు ... ముఖ్యంగా పోస్టల్‌వాళ్లనీ, రైల్వేవాళ్లనీ...పబ్లిక్‌కి ఎంత నష్టం! ఆయనకి బహుశా ఇవ్వాళ మని యార్డర్ వచ్చివుండాలి ...!

నా యిరవైనాలుగేళ్ల జీవితంలో యింత వరకూ ఒక మనియార్డర్ అందుకున్నపాపాన పోలేదు. అయినా నాకెవరు పంపిస్తారు కనుక, నాన్నగారు ఎప్పుడూ నాతోనే వుండె ...! ఎప్పుడైనా తలక్రిందులై నాల్గు రచనలు చేసి పత్రికలకు పంపిస్తే అవి తిరుగు టపాలో వచ్చేస్తాయి. అప్పుడు ఈ పోస్టుమేన్ లేట్ చెయ్యడు! అసలీ పాత రచయితలు బాగా ఎస్టాబ్లిష్ అయిపోయి క్రొత్తవాళ్లకు ప్లేస్ యివ్వరుకాబోలు. పత్రికల వాళ్ళూ అంతే ... కాకపోతే నా రచనలకేం...నాకు బాగానే వుంటాయి.

''వాస్తవికతకు సెంట్‌పర్సెంట్ దగ్గరగా వుంటాయిరా'' అంటాడు రోజుకి రెండు కాఫీలు దక్షిణగా పుచ్చుకొని నా రచనల్ని ఇంగ్రెస్సు తెచ్చిపెట్టుకొని వినే నా ఏకైక శ్రోత బ్రహ్మానందం! అయినా ఏదో ఓ రోజున ఈ ఆంధ్ర పాఠకలోకం నా శక్తిని గుర్తించకపోతుందా! యింతకీ రెణ్ణెల్ల క్రితం పంపిన నా కథ ఇంతవరకూ తిరిగిరాలేదు. ఏమో ... ప్రచురణకి స్వీకరించారో ఏమో ... ఇవ్వాళ ఆ ఎడిటర్ దగ్గర్నుంచి వుత్తరం రావాలట. బ్రహ్మానందానికి డబుల్‌స్ట్రాంగ్ బ్రూ కాఫీ ఇప్పించేస్తాను ...!

ఆలోచనల ఉరవడిలో కొట్టుకుపోతున్న నాకు ప్రక్కింట్లోంచి బైటపడ్డ రాముల్ని చూడగానే బ్లడ్‌ప్రెషర్ ఎక్కువయింది.

''అమ్మయ్య... యెంతసేపు వెయిట్ చేయించావోయ్!'' మెట్లు దిగి రాముల్ని ఆహ్వానిద్దామని వెళ్లబోయాను.

''రాములూ... ఇదిగో నాయనా... యీ వుత్తరం కాస్త డబ్బాలో వేసిపెడ్దూ...'' ఎదురింటి బామ్మగారు నాకంటే ముందు.

మరో రెండు నిముషాలు ఆలస్యం... బుర్ర వేడెక్కిపోయింది. అప్పుడే దాదాపు ఇరవై నిముషాలయి నిల్చున్నాను యెండలో...

''మధూ... ఒరే... మధూ'' ఇంట్లోంచి తాతయ్య కేక.

''ఆఁ... వస్తున్నాన్ తాతయ్యా...'' నా జవాబు. ఈ ముసలాళ్లకింకో పని వుండదు. యింట్లో వున్న జనమంతా వీళ్ల ఎదుటే వుండకపోతే వీళ్లకి ఒక క్షణం తోచదు.

ఎదురింట్లోంచి వచ్చిన రాములు నన్ను చూసి పలకరింపుగా నవ్వాడు... అంటే వుత్తరా లున్నాయన్న మాటే...! గుండె వేగం హెచ్చవగా... ముఖాన్న బలవంతంగా చిరునవ్వు పులుముకొని... ''యేం రాములూ... ఉత్తరాలేమన్నా...?'' వణుకుతుంది నా గొంతు...

రాములు తన కట్ట విప్పి పది ఉత్తరాలు ఇటూ అటూ చేసి ఓ మనీ ఆర్డర్ కౌంటర్‌ఫాయిల్ — యెప్పుడో తిరుపతికి నేను పంపిన రూపాయి పన్నెండు పైసల తిరుగు రశీదు అందించాడు...

''యింకేమన్నా...'' నసిగాను.

''మరేం లేవు బాబూ...'' వస్తాను అంటూ రాములు వెనుదిరిగాడు.

''ఒరే మధూ... విన్నేరా...'' మళ్లీ తాతయ్య కేక.

జవాబు చెప్పేందుకు నాకు ఓపిక లేకపోయింది. యెండ ప్రభావం అప్పుడే తెలిసింది...!!

* ఇంటింటి చిట్కాలు *

మామూలుగా పనికిరావు అనుకొని ఎన్నో వస్తువులను పారవేస్తుంటాం. కాని వాటినికూడా వాడుకోవచ్చును.

★ బత్తాయిపండ్ల తొక్కలను సాధారణంగా మనం పారవేస్తుంటాం. కాని ఆ తొక్కలను మెత్తగా పొడిచేసి ఒక చిన్న డబ్బాలో నిలువ చేసుకొని స్నానం చేసేటప్పుడు కొద్ది గడ్డపెరుగుతో ఒక చెంచా పొడి కలిపి ముఖానికి మర్దనచేస్తే ముఖమునకు మృదుత్వాన్నిస్తుంది!

★ పెద్దసైజు ఖాళీ పౌడరు డబ్బాలు సహజంగా పారవేయటమో లేక పిల్లలు ఆడుకోవటమో జరుగుతూంటుంది. అలా వాటిని వదిలివేయక ఆ డబ్బాలకు ఆకర్షణీయమైన రంగులతో పెయింట్ చేసి చక్కని ''ఫ్లవర్‌వాజ్''గా ఉపయోగించుకొనవచ్చును.

★ ఎండిపోయిన పువ్వులను చిమ్మి అవతల పారేస్తాం. కాని మంచి సువాసన గల పూలను ఎండిన తర్వాత మెత్తగా పొడిచేసి సున్నిపిండిలో కలిపి నిల్వ చేసికొని స్నానానికి వాడితే ఎంతో సువాసనా భరితంగా వుండగలదు.

★ కొన్ని ఇండ్లలో పెద్ద రేకుపెట్టెలు లేక చెక్కపెట్టెలు నిరుపయోగంగా వదిలివేసి వుంటారు. వాటిమీద చక్కని డిజైన్లు గల బెడ్‌షీట్లను వేసి ప్రక్కల చక్కగా పిన్‌చేసి వాటికి అనువైన రంగు గల కుషన్స్ వేస్తే చక్కని సోఫాసెట్స్ తయారు అవుతాయి!

సేకరణ : యం. ఆర్. శేఖర్

రచయితలకు మనవి

ఆంధ్ర సచిత్ర వారపత్రికకు పంపే రచనలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాలు మొదలయిన శీర్షికలకు ప్రశ్నలు అన్నీ సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, విజయవాడ–3. అన్న చిరునామాకే పంపాలి. స్వంత చిరునామా గల కవరు తగినన్ని తపాలా బిళ్లలు అంటించి పంపితే తప్ప రచనలు త్రిప్పి పంపబడవు. —సం.

శుభోదయం

బొమ్మహేమాదేవి


2

(గత సంచిక తరువాయి)

"చూడ్డానికేమొచ్చే నాన్నా! పెళ్లి చూపుల తతంగం జరగనీయండి. వాళ్ళు వెళ్ళేముందు "తర్వాత జాబు రాస్తాం" అనిచెప్పి ఆ తర్వాత అమ్మాయి ఇష్టపడలేదని రాయండి. తీరిపోతుంది" అంది ఎంతో అవలీలగా.

అప్పటి తన మాటలకి ఇప్పుడు నవ్వు కుంది వత్సల. పెళ్లిచూపుల విషయమేకాదు. ఏ విషయమైనా అంత అల్పంగానే, అంత తేలిగ్గానే కనిపించేవి తన కళ్లకు. ఇంకోరోజు అబ్బాయి రావటం, వెళ్లిపోవటం గూడా జరిగిపోయాయి.

"అతను నిన్ను విపరీతంగా ఇష్టపడ్డాడక్కా. నీతో పెళ్లికోసం ఎంత ఆత్రుతో అతనికి! ఏకంగా ముహూర్తం గురించే అతను నాన్నతో మాటాడ్తుంటే..." శశి ఇంకా చెప్పబోతుంటే—"ఆ పోనీద్దూ...మగ వెధవలకి అంతకన్నా పనేం ఉంటుంది" నిర్లక్ష్యంగా అన్న వత్సల మాటలకి శశికి అపరిమితమైన కోపం వచ్చింది.



"మగవాళ్లందర్ని తిడితే నేను ఊరుకోను" అన్నాడు.

"మధ్య నీ కెందుకూ?" అంది వత్సల—ఏదో వ్రాసుకుంటుంది తలైనా ఎత్తకుండానే.

"అదేం మాటా! నేను మగ మనిషిని కానా?"

"ఓ సారీ...నేను అనే వాళ్లలో నువ్వు లేవుగాని...వెళ్లి చదువుకో... పో— బ్రదర్!" అంది.

"అదేంకాదు. అనవసరంగా మగవారిని" 'వెధవ'లు అన్నందుకు నువ్వు క్షమార్పణ కోరుకోవాలి"అన్నాడు శశి.

"నువ్వు తమ్ముడివెధవ్వి—నీ ముందుక్షమార్పణేమిటి?" వత్సల మాటలకి శశి ఇంకా రెచ్చిపోయాడు. ఇద్దరూకొట్టుకునే స్థితికి వచ్చినప్పుడు వంటింట్లోనించి తల్లి పరుగెత్తుకుని వచ్చింది.

వత్సల మళ్ళీ నవ్వుకుంది.

చిన్నతనంలోని పోట్లాటలన్నీ ఆ రకంవే. క్షణంలో పౌరుషం ఉధృతంగా వచ్చేది. ఇంకో క్షణంలో ఎలా మాయమయిపోయేదో గూడా తెలిసేదికాదు. కోపంగూడా అంతే. శశితో ఎన్నిసార్లు పోట్లాటలు వచ్చేవి. ఐనా మళ్ళీ కలిసి కట్టుగానే ఉండేవారు.

కాని క్రమంగా తనని శశి పరాయిదానిలా చూడసాగాడు. ఏమైనా అంటే — ".నీ మూలానా అమ్మకి, నాన్నకి ఎంతో బాధ కలుగుతుంది. వాళ్ళుచెప్పినట్టు వినవెందుకూ" అనేవాడు.

"నా అభిప్రాయాలు తప్పైతే అమ్మా, నాన్న ఊరుకునేవారేనా? పెరిగి పెద్దదాన్నవుతున్నాను. నా అభిప్రాయాలకి విలువంటూ ఏర్పడతాయి. నేను నీ అంత చిన్నదాన్నికాను. తెలిసిందా? ఇంకా చెప్పాలంటే అమ్మా, నాన్నలతో సమానంగా యోచించే స్థితిలోకి వచ్చాను. ఇంకో ఏడు పోతే నా కాలేజీ చదువు గూడా పూర్తి ఔతుంది." ఠీవి, గర్వం ఉట్టిపడేలా అనేది వత్సల.

"ఆ...ఆ...కనిపిస్తూనే ఉంది. అమ్మా, నాన్న కాబట్టి కూతురివి అన్న మమకారంతో నిన్ను సహిస్తున్నారు, భరిస్తున్నారు. ఇంటి చుట్టుపక్కల వాళ్ళేకాదు—చివరకు ఇంట్లో పని మనుషులు గూడా నీ గురించి ఏమనుకుంటున్నారో తెలుసా నీకు?"

"తెలియదు. తెలుసుకోవాలన్న ఉత్సాహం, అవసరం గూడా లేవు."

"ఎందుకుంటుంది నీకూ!? సుధ ఉంటే

చాలు. మిగతా వన్నీ ఉన్నా లేకపోయినా సమా నమేనాయే మీ స్నేహం గురించి తెలియని దేమీ లేదు. చివరకు ఇంట్లోనించి నగలు - చీరలు..."

"ఔను. అవన్నీ ఇస్తాను. తనవిగూడా నేను వాడుకుంటాను కాబట్టి..."

"ఇతరులవి ఎందుకు వాడుకోవాలి?"

"ఇతరులా...!? వత్సల కంఠం కీచు మంది. "హు! సుధ నాకు పరాయిదా? నువ్వు కావచ్చు—అమ్మా, నాన్న కావచ్చు; పరాయి వాళ్లు. కాని సుధ నాకు పరాయిది కాదు. ఏ కారణం వల్లనైనా నాకు నేను పరాయి దాన్ని కావచ్చు. కాని సుధ నాకు పరాయిది కాదు."

"ఛ—నిన్ను చూస్తే అసహ్యం పుడుతుంది'

"నాకుగూడా...వెళ్ళిక్కడినించి."

ఆ తర్వాత మొదటిసారిగా శశి, వత్సల మాటాడుకోలేదు. మళ్ళీ మాటలెలా కలిసాయో వత్సలకి గుర్తురాలేదు కాని ఆ తర్వాత సంఘటనలు చిన్ననాటివి ఒకటి తర్వాత ఒకటి స్మృతిపథంలో మెదలసాగాయి. తన చదువు పూర్తి ఐన సంవత్సరమే శశికి, శశి తర్వాత అమ్మాయి నర్మదకు పెళ్ళి జరిగింది తల్లి, తండ్రి ఇంత చిన్న వయస్సులోనే శశికి, నర్మదకు పెళ్ళెందుకు చేయాల్సి వచ్చిందో వత్సలకు అర్థం కాలేదు. ఈ విషయం గురించి తల్లినైనా తండ్రినైనా అడగాలన్న పట్టింపుగూడా వత్సలకు లేక పోవటంవల్ల.

"ఈ కాలానికి ఈ రకం పెళ్ళేమిటి?" అని ఆశ్చర్యపోయి మాత్రం ఊరుకుంది.

నర్మద పెళ్ళయి అత్తవారింటికి వెళ్ళాక మిగతా చదువు అక్కడే పూర్తిచేసింది. శశి భార్య సుభద్ర కొత్తగా తమ ఇంట్లో ఉండ సాగింది. సుభద్ర అంటే ఏమిటో తెలియని ఆప్యాయతగా ఓ రకం ఆత్మీయతగానే ఉండేది వత్సలకు. సుభద్రగూడా వత్సలంటే ప్రత్యేక మైనఅభిమానం కనబర్చసాగింది. ఐతే శశి—నర్మదల పెళ్ళప్పుడు వత్సల పెళ్ళి గురించి మళ్ళీ కొత్తగానే ప్రస్తావన వచ్చింది.

"వత్సల పెళ్ళెందుకు చేసుకోదూ? ఎవరినైనా ప్రేమించిందా? భగ్నప్రేమికు రాలా? లేక ఏమైనా అనారోగ్యమా? శరీరంలో ఏదైనా లోపమా?" ఈ రకం ప్రశ్నలన్నింటికి సమాధానాలు చెప్పలేక తల్లి, తండ్రీ సతమత మయ్యారు.

జరిగిన కథ: వత్సల చెల్లెలు కిరణ్ యింట్లో కొన్ని రోజులుగా ఉంటూ ఆమె కుమార్తె బిజ్జాకి దగ్గ రౌతుంది. రవి, అతని భార్య కిరణ్ వత్సల అవివాహితగా ఉండటాన్ని గురించి వాదులాడతారు. అది విన్న వత్సల, అక్కడినుండి బయలుదేరి, రైల్లో గతంలో ఆమె వివాహాన్ని గూర్చి తలిదండ్రులకు తనకు జరిగిన సంభాషణ తలపోస్తుంది.

ఇదంతా పెద్ద విసుగ్గా అనాగరికతగా అనిపించింది వత్సలకు. అంతకన్నా ఆలోచించ లేకపోయింది. ఈలోగా వత్సల చదువు పూర్తి కావటం — ఉద్యోగాన్వేషణలో ఫలితం దక్కని రోజులు గడిచిపోవటం ఆరంభమయ్యాయి. సుధ ఎం. బి. పూర్తిచేసి ఉస్మానియాలో హౌస్ సర్జన్‌గా పనిచేయసాగింది. ఐతే సుధతోపాటు తానూ సంపాదనాపరురాలు కానిదే సుధతో తాను విడిగా ఉంటే సుధని ఇబ్బంది పెట్టినట్టు ఔతుందని కొంతకాలం రోజుల్ని లెక్కబెట్టుకుంటూ తలిదండ్రుల దగ్గరే ఉంది వత్సల.

చివరకు ఓ ఆఫీసులో అతి ప్రయత్నం మీద క్లర్కుగా ఉద్యోగం దొరికింది వత్సలకు.

ఈ లోగానే సుధకి పెళ్ళి కావటం ఇప్పటికీ వత్సలకు ఆశ్చర్యంగానే ఉంది — 'సుధ పెళ్ళెలా చేసుకుంది?' అని. సుధా తాను కలిసి చేసుకున్న నిర్ణయాలు ఏమయ్యాయి? అప్పటి నిశ్చలత సుధలో ఎందుకు కొరవడింది? ముఖ్యంగా తనకి దూరంగా సుధ ఎలా ఉండగలుగుతుంది? యీ ప్రశ్నలన్నింటికి సమాధానం వత్సలకు తెలియలేదు. సుధని ఎన్నో అడగా లనుకుని ఎందుకైనా అభిమానంలా అనిపించి కాబోలు పూరుకుంది.

"సుధ పెళ్ళి చేసుకుందిగా!" అని శశి వత్సలతో అన్నప్పుడు

"అవన్నీ నీ కెందుకూ! ఐనా నా అంగీకారం పొందే సుధ పెళ్ళి చేసుకుంది" అంది మంచి పౌరుషంగా.

"ఆమె అంగీకారం పొంది నువ్వుగూడా పెళ్ళి చేసుకుంటే అమ్మకి. నాన్నకి ఓ పెద్ద సమస్య తీరిపోతుంది" అన్నాడు శశి. ఆ రోజుల్లోనే తల్లి, తండ్రిగూడా వత్సలని కదిపి చూచారు. లాభంలేకపోయింది.

ఇంకో ఏడు సంధ్యకి పెళ్ళిచేసారు. సంబంధం కలిసి రావటం వల్ల శాంతీనాథ్ పెళ్ళిగూడా ఆ ఏడే చేశారు.

వత్సల మామూలుగా ఉద్యోగం చేస్తూనే కాలం గడుపుతుంది. మనిషి ఎప్పుడూ చీద రించుకున్నట్టుగా ఉండేది. నవ్వి మాటాడ్డం గాని యే రోజయినా సరదాగా ఉంటంగాని ఎవరికీ కనిపించేది కాదు. ఇంట్లో సుభద్రతో తప్ప ఎవరితో కలిసి మెలిసి ఉండేదికాదు. సుభద్రతోనైనా మామూలుగా ఉండేది. స్నేహంగాని, పెద్ద ఆప్యాయతగాని సుభద్ర మీద గూడా పెంచుకోలేదు వత్సల.

ఓ సారి సంక్రాంతి పండక్కి భర్తతో పాటు వచ్చింది నర్మద. అప్పుడు నర్మద గర్భిణి. పండుగనాడు పండుగ పనులతో అలిసిపోయి ఇంట్లో అందరూ మంచినిదురలో ఉన్నారు. వత్సలకు ఎంత రాత్రయినా ఓ పట్టాన నిదుర రావటం లేదు. పుస్తకం ఓటి తిరగ వేస్తోంది. తన గదిముందు చప్పుడుకి "ఎవరూ?"అంది వత్సల.

"నేనే" అన్న మగకంఠం.

లేచి వెళ్ళి తలుపు తెరిచి చూస్తే నర్మద భర్త.


"ఏమిటండీ" అంది.

"దాహంగా వుంది"

"నర్మదేం చేస్తోంది?"

విసుగ్గానే అనిపించింది వత్సలకు. ఐనా కూజాలోనించి మంచినీళ్లు వొంపి మరిది కిచ్చింది. అతనవి త్రాగి వత్సల నోమారు ఆపాదమస్తకంచూచి వెళ్ళిపోయాడు. ఇంక చద వాలనిపించక పోవడంతో లైటార్పి పడుకుంది వత్సల. ఇంకో రోజు నర్మద భర్త వెళ్ళిపోయాడు. పాపను కన్నాక పాపతోపాటునర్మద గూడా అత్తారింటికి వెళ్ళిపోయింది. ఆ రోజుల్లోనే ఉన్నట్టుండి తల్లికి అనారోగ్యంరావటం అకస్మాత్తుగా వచ్చిన అనారోగ్యంతో అకస్మాత్తుగానే తల్లిపోవటం కూడా జరిగింది. తల్లి మరణం వత్సలకి దిగులుగానే ఉండేది. "ఐనా వయసు ఐపోయి అమ్మపోయింది. దిగులెందుకూ?" అనుకుంటూనే దిగులుపడేది.

తల్లిపోయిన సంవత్సరమే ఏడాదిలోగా కన్యాదానం జరిగితే చచ్చినవాళ్ళకి ఆ ఫల మేదో దక్కుతుందని మేనల్లుడు రవికి కిరణ్నిచ్చి పెళ్ళి జరిపించారు. పుణ్యం మాట


విశ్రాంతి పొందండి!
చార్మినార్ త్రాగండి..
CHARMINAR
THE VAZIR SULTAN
TOBACCO CO. LTD.
HYDERABAD
అచ్చమైన
మేలిరకం పొగాకుల
పరిమళము కమ్మదనం
అనుభవించండి.
53*
పైసలకు
10
వి ఎస్ టి తయారీ
భారత దేశపు అత్యధికంగా అమ్ముడుబోయే సిగరెట్!

దేవుడెరుగు. కిరణ్‌కి మాత్రం మరీ చిన్న తనంలోనే పెళ్లి జరిగింది.

ఆడపిల్లలంతా అత్తవారిళ్లకి వెళ్లిపోవటంతో వత్సలకి మరీ ఒంటరితనముగా అనిపించేది. ముఖ్యంగా శాంతు భార్య చిత్ర చీటికి మాటికి సూటి పోటి మాటలు, ఐన మాటకి కాని మాటకి శశి విసుక్కోవటం — ఆఫీసు నుంచి ఇంటికి రాగానే తల్లి జ్ఞాపకానికి వచ్చేది. తల్లి ఉన్న రోజుల్లో ఇంట్లో ఎవరిని వత్సలని ఒక్కమాట అననిచ్చేదికాదు. సాయంకాలంపూట తాను ఆఫీసు నుండి రాగానే "ముఖంచూడు — ఎలా వాడిపోయిందో! ఈ కాస్త ఫలహారం తిని మజ్జిగ తాగు" అనేది. అప్పటికి వత్సలకు 20 ఏళ్లు. ఐనా పసి పాపలా చూచుకునేది తల్లి. ఇప్పుడు ఆకలైందంటేనే చిరుబుర్రు మంటారు. చిత్రైనా, శశైనా, సుభద్రైనా ముందటంత చనువుగా ఉంటంలేదు వత్సలతో.

సాయంకాలం కాగానే ఇంటికివచ్చి వీళ్లందరితో మాటలు పడాలని తనకు మాత్రం ఉత్సాహమా! సుధ ఎం. ఎస్. చేస్తుంది. సాయంకాలంపూట కొంచెం గూడా తీరుబాటుగా ఉండదు సుధకు. పైగా సుధ చదువుకి అంతరాయం కలక్కుండా ఉండేందుకు తాను సాయంకాలం సుధ దగ్గరకు వెళ్లటంలేదు కాని ... సుధకి పెళ్లి — భర్త రావటంతో సుధ మారిపోయి కాదు. తనతో సాయంకాలంపూట కలవలేక పోతున్నందుకు సుధ ఎంత బాధపడుతూ ఉంటుందో పది జన్మలకైనా ఎవరికీ అర్థంకాదు అనుకునేది వత్సల.

సుధకు పెళ్లయి భర్త రావటంతో తమ స్నేహంలో మార్పు ఏదో వచ్చిందనుకుంటున్నారు—ఇంట్లో కొందరు మూర్ఖులు.

శుభోదయం

వాళ్లకేంతెలుసు తమ స్నేహం...ఆ స్నేహంలోని ఔన్నత్యం అనుకునేది.

కొన్ని నెలలు గడిచిపోయాయి.

తల్లిపోయిన తర్వాత తండ్రికి ఉన్న ఊరు నుంచి ఉంకో ఊరుకు ట్రాన్స్‌ఫర్ అయింది. తండ్రికి ట్రాన్స్‌ఫర్ ఐందని తెలియగానే — నాన్నగూడా వెళ్లిపోతారా ? — అప్రయత్నముగా అనుకుంది వత్సల. తల్లిపోయాక తండ్రి ఒంటరివాడై పోయాడు అనిపించింది ఎందుకో. తండ్రిగురించి ఈ కాస్తయినా యోచించటం—అదే మొదటిసారి వత్సలకు. అన్నిరోజులు ముఖ్యంగా తల్లి పోయాకనైనా తండ్రిగురించి కొంచెం ఐనా ఎందుకు యోచించలేకపోయిందో వత్సలకే అర్థంకాలేదు. ఆ రోజు రాత్రి—తండ్రి ఉన్న గదిలోకి వెళ్లి ట్రాన్స్‌ఫర్ గురించి తండ్రిని అడిగి తెలుసుకుని

"ఎప్పుడు వెళ్తున్నారు నాన్నా?" అడిగింది.

"5 - 6 రోజుల్లో వెళ్లిపోవాలమ్మా. నాతోపాటు నువ్వూ వచ్చేయమ్మా. ఇక్కడ ఈ ఉద్యోగం కోసమే నువ్వు ఉండటం ఎందుకూ! ఆ డబ్బుతో నీ ముఖ్యమైన అవసరాలు గూడా తీరవు నీకు. నా మనస్సు కొంచెం కుదుట పడగానే నువ్వూ నేనూ కలిసి ఏమైనా బిజినెస్ పని పెట్టుకుందామమ్మా. ఊరు - ఇల్లు వదిలి పోవాల్సినపని ఉండదు. ఇప్పుడు నువ్వు నాతో వచ్చేయమ్మా—" అన్నాడు. వత్సలకి విసుగ్గానే ఉంది. తండ్రి వెంట వెళ్లి నాలుగు రోజులైనా నిశ్చింతగా గడపాలనిగూడా వుంది. కాని సుధని చూడకుండా నాలుగు రోజులు కాదు—ఒక్క రోజు కూడా ఉండలేదు తాను. అందుకే తండ్రితో—

"వద్దు నాన్నా! నేను రాను" అని చెప్పింది.

నెల రోజులు కాబోలు ట్రాన్స్‌ఫర్ ఐన చోట ఉన్నాడు తండ్రి. ఆ తర్వాత తిరిగి సిటీకే వచ్చేసాడు.

"ఏమిటి?" అని పిల్లలు అడిగినప్పుడు—

"వయస్సు, ఓపిక ఐపోయాయేమో. ఏ చిన్న మార్పుకు శరీరం తట్టుకోవటం లేదు" అన్నాడు. కొన్ని రోజులు లీవ్ పెట్టి ఇంట్లోనే కూర్చున్నాడు. ఆ తర్వాత ఉద్యోగం వదలి పొలం, పుట్రాకొని ఆ పనులు చూచుకోవటం ఆరంభం చేసాడు. తండ్రికి మనస్సు స్థిమితంగా ఉంటంలేదని పిల్లలంతా అనుకున్నారు ఒక్క వత్సల తప్ప.

వత్సల విషయమే వేరు. ఆమె ప్రపంచమే వేరు. ఇంట్లో ఉన్నా అంటీ ముట్టనట్టుగా ఉండేది. తండ్రికిమాత్రం వత్సలమీద ప్రత్యేకమైన అభిమానం. వత్సల భోజనం తండ్రితోనే. వత్సల పడకగూడా తండ్రి గదిలోనే. ఈడు వచ్చిన పిల్ల ఐనా, ఒంటరిది—తెలివి గలది ఐనా—ఆ తెలివిని ఉపయోగించుకోనోచుకోని దురదృష్టవంతురాలు తనకూతురు అని ఎనలేని జాలిగా పెద్ద ఎత్తు సానుభూతిగా ఉండేది తండ్రికి.


తన తర్వాత కూతురు యింకా ఎంత ఒంటరిదైపోతుందో ఆ రకం భవిష్యత్తును ఊహించుకుని ఎవరికీ తెలియనంత చాటుగా మథనపడేవాడు తండ్రి.

ఏమైనా మళ్లీ వత్సలతో అమె నిశ్చయాల్లో మార్పుగురించి, బాగు గురించి మాట్లాడే ప్రయత్నం మాత్రం చేయలేదు తండ్రి. ఈ విషయం గురించే ఇంట్లో మిగతా వాళ్లకి పెద్ద ఆశ్చర్యంగా, తండ్రిపై చిన్నరకం కోపంగాగూడా ఉండేది.

తండ్రి నీడగూడా ఎక్కువ రోజులు నోచుకోలేక పోయింది వత్సల.

తన మొత్తం ఆస్తిని తన పిల్లలందరికి ఆడ, మగ భేదం లేకుండా సమానంగా దక్కేలా వీలునామా ఒకటి వ్రాసి లోకంనించి నిష్క్రమించాడు తండ్రి... దానితోనే అతని బాధ్యత తీరిపోయినట్టుగా.

వీలునామాలో ఉంటున్న యిల్లు వత్సలకని ఉంది. కాని వత్సల "ఈ ఇంటిలో నేనుండను. సుధ ఇంటికి దగ్గరలో ఓ యిల్లు కొనుక్కుంటాను — ఈ యిల్లు అమ్మతాను" అంది. ఇంకెవరికో అమ్మటం ఏమిటని శశికాంత్, శాంతినాథ్ — ఇద్దరన్నదమ్ములు కలిసి ఆ



ఇంటికి అయ్యే ఖైకం వత్సలకిచ్చి ఇంటిని తమ పేరున రిజిస్టరీ చేయించుకున్నారు. కిరణ్ తనకు పల్లె వాతావరణం ఇష్టమని పల్లెలోని పొలం కావాలి అంది. మొత్తం మీద అభిప్రాయ భేదాలవి ఏం లేకుండానే అడ్జెస్టయిపోయారు అంతా.

సుధ యింటికి కొంచెం దూరంలో ఇల్లు కొనుక్కుంది వత్సల. కావాలనుకున్నంత దగ్గరలో దొరకలేదు యిల్లు. వత్సల కొన్న ఇల్లు గల వీధి మంచి వీధిగా పరిగణించ బడదు. రౌడీలు, త్రాగుబోతులు, వేశ్యా వృత్తినే జీవనోపాధిగా పొందినవాళ్లు కొన్ని రకాల కూలిజనం ఉండే వీధి.

''ఆ వీధిలో ఇల్లు వద్దక్కా'' అని శశి చెప్పితే—

''నా విషయంలో నువ్వు జోక్యం కలుగ జేసుకోవటం అనవసరం'' అంది తీక్షణంగా వత్సల.

అమ్మా నాన్నా ఆమెని సవరించలేక పోయారు. ఇహ తానేం సవరించగలడూ! అనుకుని ఊరుకున్నాడు శశి.

వంటకి, మిగతా పనులకి ఓ ఆడమనిషిని నియమించి ఇహ నిర్విచారంగా కాలంగడుపుదా మనుకుంది వత్సల. అలాగే ఓ ఆడమనిషిని కొంచెం వయస్సు ఐపోయిన మనిషినే పనికి కుదిర్చింది. ఐతే నిర్విచారంగా మట్టుకు ఉండ లేకపోయింది.

శుభోదయం

ఆ మనిషి తన పెళ్లిగురించి పదే పదే అడుగుతూ చిత్రపోవటం—సుధకి, తనకి ఇంత దగ్గరితనం ఏమిటి అనిగుచ్చిగుచ్చి అడగటం—ఇంటికి కొంచెం ఆలస్యంగావస్తే తనని నిల దియ్యటం—ఇదంతా సహించలేక పోయింది వత్సల. ఆడవాళ్లకి ఉండే జబ్బేయిది. ఇతరుల విషయాలన్నీ తమకే కావాలనుకుంటారని ఈ సారి వంటకి ఓ మగమనిషిని నియమిం చింది. ముసలివాడైతే అధికారం చెలాయించే దుకు—బుద్ధులు చెప్పేందుకు చూస్తాడు అని కొంచెం చిన్న వయస్సు వాడినే చూచింది.

వాడు ఆడుతూ, పాడుతూ ఎంతో ఉత్సా హంగా పనిచేయటం చూచి— 'ఈ బుద్ధే నాకు ముందులేకపోయింది' అనుకుంది.

నిముషాలమీద వంటచేసేవాడు. ఇల్లంతా ఎంతో నీటుగా—ఎంతో శుభ్రంగా ఉంచేవాడు. ఐతే వాడికి సినిమాపిచ్చిమాత్రం పెద్దఎత్తులో ఉండేది. ఏ రోజూ సినిమా చూడకుండా ఉండే వాడు కాదు. వత్సల ఇంట్లో లేనప్పుడు స్నో, సబ్బు, పౌడరు—ఇవన్నీ వాడేవాడు. వత్సల ఊహించగల్గినా ఏదో పోనిద్దూ—కొంచెం సర్దుకుంటే పోయేదానికి—అనుకునేది.

వాడైనా వత్సలంటే యెంతో ఆప్యాయ తగా ఉండేవాడు. వత్సలకి ఇష్టమైన వంట లవి చేయటం వత్సల తినేవరకు తాను తినకుండా కనిపెట్టుకుని ఉండటం... నవ్వొ చ్చేది వత్సలకు బాగా.

''భర్త కోసం భార్య ఉన్నట్టుగా ఉంటా వేం?'' నవ్వుతూ అనేది.

''పొండమ్మా''అని సిగ్గుపడేవాడు వంట మనిషి. నవ్వుకునేది మళ్లీ.

ఒకటి—రెండు నెలలు గడిచిపోయాయి. ఓ రోజు ఆఫీసులో టైపిస్టు అమ్మాయి ప్రత్యే కంగా పనికట్టుకొని వత్సల దగ్గరకు వెళ్లి—

''కాలం మరీ చేటుగా ఉందోయ్ వత్సలా! చివరకు వంటమనిషిని ప్రేమించే గతి పడుతోంది నేటి నాగరీకులకు''అంది.

ముందుగా ఆమె మాటలు వత్సలకు అర్థం కాలేదు. అర్థం అయ్యాక అసహ్యించుకుంది ఆమె మాటల్ని—ఆమెని.

ఈ టాపిక్‌ని పొడిగించాలని అనిపించక పోవటంతో విసురుగా ఓ చూపు టైపిస్టు అమ్మాయివైపు చూసి ఊరుకుంది. ఇంటికి రాగానే ఆరకం మాటేదైనా అన్నాడేమో వంట మనిషిని కనుక్కోవాలనుకుంది. వాడిని కనుక్కోవటం ఏమిటి అసహ్యంగా అనుకుని ఊరుకుంది మళ్లీ.

ఆ రాత్రంతా వత్సలకు నిదురలేదు. లోకం అంటేనే మరీ విరక్తిగా అసహ్యంగా అనిపించ సాగింది. కానీ ఈ లోకంలోనే సుధ కూడా ఉంటుంది అన్న విషయం స్ఫురణకు రాగానే ''లోకానికేం! ఎంతో అందమైంది, పవిత్ర మయినది, ఉన్నతమైనది, కొందరు పాడు మనుషులు పాడు చేస్తారు కాని ... '' అనుకొంది.

ఓ పట్టాన నిదుర రాక మంచం మీద అటు ఇటు మసుల్తోంది. వంటమనిషిపిలిచి—

''తలుపు తియ్యండి'' అన్నాడు.

''ఎందుకురా—''


''కాళ్లు పిసుకుతాను.''

''అవసరంలేదు వెళ్లు.''

''మరి మీరు నిదురెందుకుపోవటంలేదు?''

''అదంతా నీ కెందుకూ'... చాదస్తం వెధవా...వెళ్లిపడుకో'' గట్టిగానే అరిచింది. ఆ తరువాత వంట మనిషి మాటలేం వినిపిం చలేదు. కాస్సేటికి ఏదో ఓలా నిదురపోయింది వత్సల.

మళ్లీ మెలుకువ కలిగినప్పుడు చూస్తే




....వికసించే
క్రొత్త సంక్షోభము, క్రొత్త ప్రశాంతి...
....పాలు పంచుకుంటూ,
Interpub/AM/22 TEL
అరవింద్ యొక్క స్క్రీన్ ప్రింటెడ్ మరియు 'బాంధని' చీరెలు కావాలని అడగండి.
రమణీయ రేఖలను మనోహరంగా అలంకరించే సూపర్ఫైన్ కాటన్ చీరెలు. సాంప్రదాయ సిద్ధంగా చేతితో కట్టి-అద్దకం చేసిన 'బాంధని' డిజైన్లు దేదీప్యమానంగా ప్రకాసిస్తాయి. అధునాతన రంగుల మేళవింపులలో మీకు నచ్చిన వాటి నెన్నుకోండి.
అరవింద్ మిల్స్
మహోన్నతమైన 7 మిల్లులలో ఒకటి
లాల్బాయ్ గ్రూప యొక్క బట్టలు
అందాలు విరబూసిన క్షణాలలో అందాలు విరజిమ్మే బట్టలు అరవింద్ బట్టలు

ఇంకా తెల్లవారలేదు. బాగా చీకటిగానే ఉంది. స్నానాల గదిలోకి వెళ్లాలని తలుపు తీస్తే వంటమనిషి తలుపుకి ఆనుకుని నిదురపోతున్నాడు. తలుపు తెరవగానే పడబోతున్న వాడల్లా సంబాళించుకున్నాడు.

"ఇదేమిటి—ఇక్కడున్నావెందుకూ?" అని వత్సల అడిగితే —

"మీరేదో బాధపడుతుండగా నేను నిదురెలా పోగలనూ?" అన్నాడు. ఇంకో 2–3

శుభోదయం

ప్రశ్నలకి ఈ రకం సమాధానాలే పొందిన వత్సల మండి పడుతూ—

"నేను నీకు ఏమౌతాను ... నువు నాకు ఏమౌతావ్?" అని — "ఏమిటి ఈ లేనిపోని గొడవంతా ? ఓ పతివ్రత భర్త కోసం పడే పాట్లన్నీ నువ్వు నాకోసం పడ్డం ఏమిటీ ...? ఏమిటీ అసహ్యమంతా?" అడిగింది.

"పెళ్లయితేనే కాని భర్త కాడా? ఏ నియమాలైనా ఆడవాళ్లకే గాని మగవాళ్లకు లేవా? దేశంలో పతివ్రతలేగాని పత్నివ్రతులుండరా—ఉండకూడదా?" అని అర్థం వచ్చే మాటలన్నీ అన్నాడు గబగబా.

"ఇంతకూ నీ అభిప్రాయం ఏమిటి ? ఈ కూతలన్నీ ఎందుక్కూస్తున్నావ్?" విపరీతమైన శాంతం తెచ్చుకునే అడిగింది

"నేను మిమ్మల్ని ప్రేమిస్తున్నాను" సిగ్గుతో వంకర్లు తిరిగిపోతూ అన్నాడు వంటమనిషి.

"దుర్మార్గుడా..." అప్రయత్నంగా అంది వత్సల.

"దుర్మార్గుణ్ణో, సన్మార్గుణ్ణో—చదువు లేని వాణ్ణి, బీదవాణ్ణి ఐనా మిమ్మల్ని ప్రేమిస్తున్నవాణ్ణి. ప్రేమకి అవరోధాలు—అంతరాయాలు—ఎన్ని ఏం కలిగినా ఇహ అది అంతేనండి. ఓ సారి మనసిచ్చాం అంటే ఇహ అది అంతేనండి. భారతీయుణ్ణి. పవిత్రతకి కట్టుపడే స్వభావం నా రక్తంలోనే జీర్ణించుకుపోయి ఉంది. నీటముంచినా పాలముంచినా మీదయ. జన్మ జన్మాలు మీ పాదాలమీద పడిఉంటాను. ఈ పాదదాసుణ్ణి తృణీకరించకండి..." వత్సల పాదాల మీద వచ్చిపడ్డాడు. ఆ స్పర్శకు ఒంటి మీద తేళ్లు, జెర్రెలు ప్రాకుతున్న అనుభూతి కలిగింది వత్సలకు—

"ముందు దూరంగా జరుగు..." వత్సల మాటలకి—

"ముందు మీరు మాట ఇవ్వండి" అన్నాడు.

"ఏం మాటా ?"

"నన్నుఇంట్లోనించి వెళ్లగొట్టనని— మీ పాదాలకు నన్నుదూరం చేయనని. అంతవరకు ప్రాణాలు పోయినా సరే ఈపాదాలని వదలను"

"అలాగేలే—" అంది వత్సల. వంటమనిషి తన కృతజ్ఞతను ఓ చేంతాడంత పొడవు చదివి అక్కడినించి వంటింటివైపు కదిలి పోయాడు. వెంటనే తన గదిలోకి వెళ్లి గది తలుపులతో పాటు కిటికీతలుపులు గూడా మూసుకుని మంచంమీదికి వెళ్లి కూర్చుంది వత్సల.

ఆ రోజు ఉదయం పొద్దుపోయి లేచింది. వత్సల. గదిబైటకు వచ్చేసరికి ఇల్లంతా ఎప్పటికన్నా శుభ్రంగా ఉంది. డైనింగ్ టేబిలు మీద అగరువత్తులు, ఫ్లవర్‌వాజులో పువ్వులు కనిపించాయి. వంటగదిలోనించి వంటమనిషి సన్నటి కంఠంతో ప్రేమగీతం ఓటి పాడుతోండడంగూడా వినిపించింది. ఇదంతా చూస్తుంటే భరించుకోలేనంత అసహ్యంగా అనిపిస్తుంది. ఐనా ఎలాగోస్నానం అదిపూర్తి చేసుకుని వంటమనిషి ప్రత్యేకంగా వండిన వంటకాలతో భోజనం చేసుకుని—వడ్డిస్తున్నప్పుడు వంటమనిషి చూసే వలపు చూపుల్ని గూడా దిగమింగి ఆఫీసులో వచ్చిపడింది.

(ఇంకా వుంది)

రెండు పువ్వులు

(16 వ పేజీ తరువాయి)

స్త్రీలుకూడ కట్టరు అంతే. అందరూ కాదు'' అంటూ జవాబు చెప్పాడు.

ఎక్కడ కోపం తెచ్చుకుంటాడో నన్న భయంతో ఉన్న సుషమకి, అతని జవాబు స్థిమితాన్ని కలుగజేసింది.

ఆ క్షణంలో, ఆ అమ్మాయిని ఏడిపించాలని బుద్ధిపుట్టింది మధుకి. నవ్వుతూ అన్నాడు—

''దూరపు మనుష్యుల గురించి చెప్పుకోడంలో, అలా అనిపిస్తుందంతే. అక్కడివాళ్ళూయిలాగే అడుగుతూంటారు. ''నార్త్‌లో స్త్రీలు, బాడీల్లాటిజాకెట్లు కట్టుకుంటారట నిజమేనా?''అని.

''నిజమే మరి. మాలో ఇలాటి జాకెట్లు సంసార స్త్రీలు, సభ్యత తెలిసినవారు, వేసుకోరు''

సుషమ ముఖం కోపంతో ఎర్రబడిపోయింది. ''అంటే మేము సభ్యత తెలిసిన వాళ్లం కాదన్నమాట! అవును. మేము సంసార స్త్రీలమూ కాము. మీలాంటి గౌరవనీయులైన వ్యక్తులు. మాలాంటి వాళ్లతో మాట్లాడకండి యికనుంచి'' అంటూ విసురుగా లేచి వెళ్లిపోయింది-కోపంతో.

మధు నవ్వుకున్నాడు.

ఆ సమయంలో, ఆ అమ్మాయి స్లీవ్‌లెస్ బ్లౌజ్ వేసుకుంది. ఆ జాకెట్టుకి వెనుక, వీపుమీద మధ్యకి అటుచివరనుంచి, యిటు చివరనుంచి, రెండు తాళ్లుతెచ్చి ముడివేసింది. ఆముడి వేసిన తాళ్లు మినహా, అక్కడ మరేం లేదు. వీపంతా ఖాళీ.

జోళ్ల విషయంలోకూడ అంతేఅయింది. ఇంట్లో జోళ్లు లేకుండా తిరగడం మధుకి చిన్నప్పట్నుంచీ అలవాటు. సుషమ అలా చూసినప్పుడల్లా, విలవిల్లాడిపోయేది. ''అబ్బ చూడలేకపోతున్నా. అలా ఉత్త కాళ్లతో తిరక్కండి. ముందు జోళ్లు వేసుకోండి'' అంటూ గొడవ పెట్టేది.

''మీ మద్రాసీ వాళ్లు, రోడ్లమీద కూడ జోళ్లు లేకుండా నడిచి వెళ్లిపోతారట. ఈ లెక్కని ఆ మాట నిజమే నన్నమాట''అంటూ హేళన చేసేది.

ఆ అమ్మాయి పోరు పడలేక చెప్పులు అలవాటు చేసుకున్నాడు మధు. ఇప్పుడు జోడు లేకుండా, నడవాలీ అంటేనే, ఏదోలా ఉంటుంది మధుకి.

అదేసమయంలో, శేషమ్మగారు గ్లాసుతో కాఫీ తెచ్చి, కొడుక్కి యిచ్చింది. చాలాకాలానికి కొడుకు వచ్చిన ఆనందంలో, చిక్కటి పాలతో, స్ట్రాంగుగాచేసి, తీసుకొచ్చిందావిడ.

మధు కళ్లముందు, ఇంకా సుషమ ఎదురుగా నిలబడి, కబుర్లు చెబుతోన్నట్టే ఉంది.

అందంగా ఉన్న ట్రే. మధ్యలో కెటిల్, మిల్క్‌పాట్; అందమైన పింగాణీ కప్పులు జ్ఞాపకం వచ్చాయి. వీటిని తన ఎదురుగాఉన్న గ్లాసుతో పోల్చుకునే సరికి ఎంతకూ సరిపెట్టుకో లేకపోయాడు.

''బురద నీళ్లలా ఏం కాఫీ యిది? నెస్కేఫ్ లేదా?''అన్నాడు ముఖం చిట్లిస్తూ.

శేషమ్మగారు నొచ్చుకుంటూ, ''ఇదివరకు ఎంతో యిష్టంగా తాగేవాడివిగా. అదేదో ఆనక బజార్నుంచి తెప్పిస్తాలే. ఇప్పటికిది తాగు'' అంది.

''కుడితి గోళెంలా ఎంతని తాగమంటావు? నాకో కప్పు చాలు తీసేయి ఇదంతా'' అన్నాడు విసుగ్గానే.

ఆవిడ తెల్లబోయింది. అతనేమో, ఎక్కడ్నించో క్రొత్తగా ఊడిపడ్డవాడు కాదు. ఈ యింట్లో పాతికేళ్లు పెరిగి, మరీ పెద్ద


యూడు. ఏనాడైనా కప్పల్లో(తాగడం తమకి తెలుసా?

ఆమర్నాడూ అలాగే, కొడుకు నిద్రలేచి ముఖం కడుక్కొచ్చేసరికి, ఘుమ ఘుమలాడే పెసరట్లు అందించిందావిడ.

"ఏమిటమ్మా ! యీ పెసరట్లు? నాకల వాటు తప్పిపోయింది. ఇవి ఆరోగ్యానికి మంచివి కావు. బ్రెడ్డూ, బట్టరూ అయినా తెప్పించు; పోనీ ఆమ్లెట్ నిషిద్ధమైనా" అన్నాడు ప్రక్కకు గెంటేస్తూ.

లోపల తినాలనున్నా, అతనిలో ఉన్న ఏదో శక్తి, అతనికి తెలీకుండానే యింకోలా మాట్లాడించేస్తోంది.

భోజనాలదగ్గరా అంతే. పప్పపులుసుతో రెండుముద్దలుతిని, "అబ్బ. ఏమిటీ పులుపు.



చింతపండు లేకుండా, దాల్ చేయడం రాదేమిటి ?'' అంటూ చెయ్యి కడిగేసుకున్నాడు.

ఆవిడ కళ్లల్లో నీరు గిర్రున తిరిగింది.

ఆరాత్రి భర్తదగ్గర కళ్లనీళ్లు పెట్టుకుంది.

—''ఇంకొన్ని రోజులుపోతే, వీడు పూర్తిగా మనకు దూరమైపోతాడండీ. ఆ మూడు ముళ్ళూ వేసేదాకా కదలనివ్వొద్దు'' అని చెప్పి కళ్లు తుడుచుకుందావిడ.

ఆ మర్నాడు, హాల్లో కూర్చుని పేపరు చూస్తున్నాడు మధు. ''మామయ్య బజార్లో కనిపించాడ్రా మధూ. నువ్వొచ్చావని చెప్తే, అక్కడికోసారి పంపమన్నాడు. ఆనకోసారి వెళ్లిరా'' అని చెప్పాడు తండ్రి.

ఆ సాయంత్రం మధు వెళ్లేసరికి, సీత వాకిట్లో మల్లెపూలు కొంటోంది.

మధునిచూసి, ఒళ్లోఉన్న పూలు క్రిందకు వదిలేసి; చటుక్కున లేచి నిలబడింది.సిగ్గుతో ముఖం ఎర్రబడింది.

''ఇక్కడి ఆడపిల్లలు మగాళ్లను చూస్తే చాలు, అనవసరంగా సిగ్గు పడ్తారు. సీత బి.ఏ. చదివింది. ఎందుకూ ? తమిద్దరికీ పెళ్లయిపోయిందనుకుంటోందా? అప్పుడే భార్యాభర్తలం అయిపోయినట్టు సిగ్గుపడుతోందే'' అనుకున్నాడు మధు.

ఆ అమ్మాయి అనవసర గాభరా చూసేసరికి నవ్వొచ్చింది.

''పరీక్షలైపోయాయా ?'' అనడిగాడు.

తల వంచుకునే, అవునో, కాదో తెలీనట్టుగా, నెమ్మదిగా తలూపింది సీత.

''ఎలా రాశావ్ ? క్లాసు రావొచ్చా ?''

''రావొచ్చనే అనుకుంటున్నా. బాగానే రాశానండి'' — ఎవరైనా తమని గమనిస్తున్నారేమోనన్నట్టు, బెదురుగా నలువైపులా చూసి, అతి నెమ్మదిగా సమాధానం చెప్పి, తుర్రున లోపలి కెళ్లిపోయింది సీత.

రెండు పువ్వులు

''ఏమిటి ? — మొగుడూ పెళ్లాలు మాట్లాడేసు కుంటున్నారు ? — వచ్చి ఎంత సేపయిందేమిటీ ?'' అంటూ బోసినోటితో నవ్వుతూ వచ్చింది మధు వాళ్ల అమ్మమ్మ.

చాలా సేపటిదాకా, ఆకబుర్లూ, యీ కబుర్లూతో, అక్కడే ఉండిపోయాడు మధు. అతని మాటల్లో ఎంతసేపూ, ఢిల్లీ గురించి, సోషల్‌గా ఉండే, అచటి స్త్రీల గురించి, నిర్భయంగా మాట్లాడే ఆడపిల్లల గురించీ, వాళ్ల అందచందాలు, చదువు సంస్కారాల ప్రశంసలే ఎక్కువ వినిపించాయి.

సీత, మధుకి ఆ మొదట కనిపించటమే తప్ప, అతను అంతసేపు అక్కడున్నా, మళ్లీ కనిపించేలేదు.

మధే యింటికి వచ్చేసేముందు, ''ఏదీ ? సీతెక్కడ?'' అంటూ లోపలకెళ్లి, ''వెళ్లొస్తా సీతా !'' అని చెప్పి, వచ్చేశాడు.

సీత బాగా నల్లని, పొడుగూను. గాలి వీస్తే పడిపోయేంత సుకుమారంగా ఉంటుంది. తండ్రి బాగా డబ్బున్నవాడు కావడంవల్ల, పనిపాటలు అలవడక, సున్నితంగానే పెరిగి పెద్దయింది. మెరుపుతీగలా, అతి లావణ్యంగా కనిపించే ఆ అమ్మాయిని చూస్తూంటే, ఏ ఆధారం లేకుండా నిలబెట్టిన లత జ్ఞాపకం వస్తుంది.

చిగురుటాకులా కనిపించే యీ అమ్మాయికీ, అందంగా, హెల్దీగాఉండే సుషమకీ మధ్య వెయ్యి యోజనాల దూరముంది.

ఎన్ని పనులైనా, అలసటలేకుండా చేసేయగల చాకచక్యం సుషమకుంటే, ఎండలో నిలబడితే, వాడిపోయే సున్నితం సీత.

సుషమ నవ్వితే కళ్లలో మెరుపులు కురుస్తాయి. బుగ్గల్లో గులాబీలు పూస్తాయి. మనిషిలో ఉత్సాహం ఉరకలు వేస్తుంది.

సీత కూడా అందంగా నవ్వగలదు. నవ్వినప్పుడు సొట్టలుపడే బుగ్గలూ ఉన్నాయి.

అయినా సరే, సుషమలో ఉన్న బలవత్తరమైన ఆకర్షణ సీతలో కనిపించదు.

సీత స్టయిలుగానే ఉంటుంది. రకరకాలుగా అలంకరించుకుంటుంది. చీర రంగుకి మేచ్ అయేలా రకరకాల వస్తువులుధరిస్తుంది. కాని వాచీ తప్ప మరే ఆభరణాలూ లేకపోయినా, కట్బొవి నైలెక్సులూ, బెనారస్‌లూ కాకపోయినా సుషమ అలంకరణలో ఒక ప్రత్యేకత కనిపిస్తుంది. మనిషిని నిలబెట్టగల్గే సౌందర్యం, వెనక్కు తిరిగి మరోసారి చూడాలనిపించే ఆకర్షణ, ఎన్నిసార్లు చూసినా, చూసినప్పుడల్లా ఒకో క్రొత్త అందం ద్యోతకమవుతుంది.

ఇద్దరూ బి. ఏ. యే చదివారు. ఒకళ్లు అనర్గళంగా మాట్లాడుతూ, ఎక్కడకు వెళ్లినా నెగ్గుకు రాగలరు.

మరొకరు సరియైన ఆలంబన దొరికితేనే గాని, అల్లుకుపోయి స్థిరంగా నిలబడలేరు.

ఇద్దరికీ తారతమ్యం బేరీజు వేసుకుంటూ యింట్లో అడుగు పెట్టాడు మధు.


ఆ వేళ రాత్రి పడుకోబోయేముందు, కొడుకు దగ్గర, పెళ్లి విషయం ఎత్తారు దశరథరామయ్యగారు.

''వచ్చినవాడివి ఎలాగా వచ్చావు. ఆమూడు ముళ్ళూ వేసేసి, ఏకంగా పిల్లనుకూడా తీసుకెళ్లి పోవడంమంచిదని, మా అందరిఉద్దేశ్యం. ఏమంటావు?''అనడిగారు.

''నువ్వు మరీనురా అబ్బాయీ. కుర్రనాగన్నని పట్టుకుని, 'ఏమంటావూ ?' అనడిగితే, వాడేం జవాబు చెపుతాడూ ? 'నాకు తొందరగా ఉంది. పెళ్లి చేసేయండి' అని చెపుతాడా ఏమిటి ?

''అయినా యింకా వేరేఅడగడమెందుకూ? చిన్నప్పట్నుంచీ అనుకుంటోన్న మేనరికముంది గదా? మంచి రోజు చూసి ముహూర్తం పెట్టించేస్తేసరి, ఇంకా చిన్నపిల్లాడేంకాదు గదా?— సంపాదనా పరుడు కూడ అయ్యాడు. మళ్లీ బ్రహ్మచారి. ముదిరినా, బెండకాయ ముదిరినా పనికిరావు'' అంది ముసలమ్మగారు.

(ఇంకా వుంది)





అన్నీ నల్ల కాకులే

(10వ పేజీ తరువాయి)

‘సరే. స్టాకు మన హెచ్. సి. రమణయ్య గారికి అప్పజెప్పి, వెరిఫై చెయ్యమను. ఆయన్నొకసారి రమ్మను. ఆ...నువ్వివాళ రెస్ట్ తీసుకుంటే తీసుకో...’అని ఫైళ్లలో తల దూర్చారు ఆశీర్వాదంగారు.

వారం రోజులు గడిచాయి. భూపతికి కొన్ని ఫారాలు, కొంత స్టేషనరీ కావల్సివచ్చి, రమణయ్యగారిని అడిగాడు.

‘అదేవిటి...మీరు స్టాకు తెచ్చాక,నలుగురికీ అవి పంచి పెట్టామే. మీకు అందలేదా...’

‘అందలేదండి. అన్నిఫారాలు తెచ్చాను కదండీ ... అప్పుడే అయిపోయినాయా ...’ ఆశ్చర్యంగా అడిగాడు భూపతి.

‘ఎన్నిఫారాలండీ...మన కింద ఆఫీసులకు కూడా పంపేం. ఇంకెక్కడ వున్నాయి? సరే...నా దగ్గర డజను ఫారాలున్నట్టున్నాయి. ఇస్తాన్లెండి ...’ అంటూ రమణయ్యగారు తన పనిలో నిమగ్నమయ్యారు.

ఈ వారం రోజుల్లో, భూపతి, ఆశీర్వాదం గారికి, ఒక పది పదిహేను సార్లైనా కలిసివుంటాడు. గానీ ఏ ఒక్కసారీ, ఆయన జీడిపప్పు డబ్బు విషయం మాట్లాడ్లే!

ఇలా మరో పదిరోజులు గడిచాయి.

ఓ రోజు, ప్రింటింగ్ ప్రెస్ దగ్గర, పాత మిత్రుడు ప్రసాద్ కనబడి పలకరించాడు.

‘...నువ్వేమిటీ...ఇక్కడ...’

‘ఇదీ మా మాంగారి ప్రెస్‌రా. ఆయన తీర్థయాత్రలకి వెళ్ళారు. అంచేత ఓ పది రోజులుండి పోదామని వచ్చాను. ఇంతకీ తమరేం చేస్తున్నట్టు’ ప్రసాద్ అడిగాడు.

భూపతి చెప్పాడు.

‘వ్వాట్... ఆ ఆఫీసులోనా? మీ ఆఫీసర్ ఆశీర్వాదం కదూ?...’

‘ఔను...ఏవలా అడుగుతున్నావ్?’

‘అబ్బే...ఏంలేదులే. మొత్తం మీద మా గట్టి ఆఫీసరే...’

భూపతిలో ఏదో తెలుసుకోవాలనే ఆతృత కొట్టాడింది. ప్రసాద్‌ని గుచ్చిగుచ్చి అడిగాడు. అతను నవ్వుతూ—

‘ఇందులో ఇంతగా నువ్వు అడగడాని కేముంది? అతిరహస్యమూ, పరమ బట్ట బయలూ అయిన ఈ ‘మామూలు’ విషయం నీకు తెలుసుననే అనుకున్నాను.

కొంతమంది బాహాటంగా లంచాలు అడిగి తీసుకుంటారు. మరికొందరు పై కితేలకుండా స్వయంపాకం సంపాయించుకుంటారు. కొందరు తాముగా డైరెక్ట్ వ్యవహారంచేస్తే, మరికొందరు, తాము పరమనిష్టా గరిష్ఠుల మని, గుమాస్తాల ద్వారా పనులు చేయిస్తారు. ఇదిగో...ఈకోవకు చెందుతాడు మీఆశీర్వాదం. ఇలారా ఓ సారి లోపలికి...’ అంటూ భూపతికి ప్రెస్‌లోకి తీసుకెళ్లాడు.

అక్కడ తనకళ్లని తానే నమ్మలేని నిజాన్ని చూశాడు భూపతి.

తాను తెచ్చిన ఫారాలు, బౌండు పుస్తకాలు ఓ మూల వున్నాయి. ఆ ఫారాల తలలు ఉత్తరిస్తోంది కటింగ్‌మిషన్. ఆ ఫారం తలమీద ఓ నాలుగంగుళాల వెడల్పు పీలిక పోతే, ఇహ మిగిలిందంతా తెల్లకాగితమే. ‘ఈ పేపరంతా చౌకగా వెయ్యిరూపాయలకు తీసుకున్నాం. ఆ బౌండు పుస్తకాలు చూశావా? అవి ఎలుకలు కొరికి పాడుచేసినవి. వాటి అంచులుజాగ్రత్తగా కట్ చేసి, కుట్టు దగ్గర, కేలికో పీటీ అంటించేస్తే, అవి కొత్త పుస్తకాల్లా తయారౌతాయి. అవి రెండువందల రూపాయలకు తీసుకున్నాం. ఇంతకన్న ఘోరం ఇంకోటి వుంది. అదీ తెలీదా నీకు?’ అడిగాడు ప్రసాద్.

భూపతి తలలో రైళ్లు పరిగెడుతున్నాయి. ఆశీర్వాదం గారిమీద గౌరవం మంచులా, కరిగిపోయింది.

‘అదేవిటలా చూస్తున్నావ్? మీరున్న మామిడితోట... అదేరా సన్నాసీ... మీ ఆఫీసున్న మామిడితోట, ఈ ఏడు విరగ కాసింది. దాన్ని అంటే, ఈఏటి పంటని అమ్మేరు. మేమే కొన్నాం. ఎంతకో తెల్సా? మూడు వేల అయిదువందలకి. గానీ, ఒరేయ్... రశీదు ఎంతకో తెల్సా? ఆశ్చర్య పోకు... మూడువందల ఏభై మూడు. అమ్మిన రేటుకీ, రశీదుకీ ఎక్కడైనా పొంతన వుందా? బేరం చేసి అమ్మేం — అని నమ్మించడానికి ఇలా మూడువందల ఏభై మూడు అని, చివర్న మూడువేసి రశీదు సృష్టించేరు.

చూడొరే, ఏదో ఒక మార్గంలో ధన సంపాదనే ముఖ్యం ఈ రోజుల్లో’, అన్నాడు ప్రసాద్.

భూపతి నోటంట మాట పెగల్లేదు. ●

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



ప్రొద్దున్న ఉండే తాజాతనపు అనుభవము రోజంతా ఉంటుంది
చన్నీళ్ల స్నానమిచ్చే తాజాదనము గంటల కొలదీ-పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఆ అనుభవమును రోజంతా యిస్తుంది. దానిని మీ ఒళ్లంతా జల్లుకోండి. మీరు తాజాగా, శుభ్రముగా మరియు చల్లగా ఉంటారు. దాని తేలికైన సువాసన మిమ్మల్ని పట్టి ఉండే, అది చెమ్మను పీల్చి మిమ్మల్ని పొడిగా, సౌఖ్యముగా ఉంచుతుంది, ముఖ్యంగా మండు ఎండా కాలములో. చెమట వాసన, చర్మము జిగటపట్టుట ఉండవు. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఎంత మెత్తగా ఉంటుందంటే దానిని మీ ముఖము మీద కూడ రాసుకోవచ్చును.
పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్
Pond's
Dreamflower talc
Dreamflower talc


ASOKA
REGD
ALL PURPOSE
SANDAL WOOD
Powder
ASOKA
Sandalwood
TALCUM POWDER
ASOKA
SANDALWOOD
FACE POWDER